అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
www.navatelangana.com
శనివారం 10-2-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 40
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
16 పేజీలు వెల : 6.50



భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్లు

- జర్నలిస్ట్ నిఖిల్ వాగ్లేపై పోలీసుల ఎఫ్ఐఆర్
- అద్వానీకి భారతరత్నపై విమర్శల ఫలితం

వివరాలు 15లో..




రూ.570 కోట్లకు పైగా విలువైన ఎలక్టోరల్

బాండ్ల విక్రయం

- ఇదంతా గతనెలలోనే
- 60 శాతం రూ.1 కోటి డినామినేషన్
- ఆర్టీఐ సమాధానంలో వెల్లడి

వివరాలు 15లో..



భారత రత్నాలు

మాజీ ప్రధానులు పివి, చరణ్ సింగ్.. వ్యవసాయ శాస్త్రవేత్త

ఎంఎస్ స్వామినాథన్‌కు అత్యున్నత పౌర పురస్కారం

- తొలి తెలుగు భారత రత్న గ్రహీత పీవీ నరసింహారావు
- బతికున్నప్పుడు ఇచ్చి ఉంటే నాన్న సంతోషించేవారు : సౌమ్య స్వామినాథన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు సైతం కేంద్రం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. బీజేపీ సీనియర్ నేత ఎల్ కె అద్వానీ, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం ఇటీవలే భారతరత్న పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది రికార్డు స్థాయిలో మొత్తం ఐదుగురికి భారతరత్న అవార్డులు ప్రకటించినట్టయింది. సాధారణంగా ఏడాదికి మూడు భారతరత్న అవార్డులు ఇస్తారు. కానీ ఈ ఏడాది ప్రభుత్వం ఐదుగురికి ఈ పురస్కారాన్ని ప్రకటించడం గమనార్హం. చౌదరి చరణ్ సింగ్ 1979 జూలై 28 నుంచి 1980 జనవరి 14 మధ్యకాలంలో, పీవీ నరసింహారావు 1991 జూన్ 21 నుంచి 1996 మే 16 వరకు దేశ ప్రధానమంత్రులుగా సేవలందించారు. చౌదరి చరణ్ సింగ్ ఉప ప్రధాని (1979), కేంద్ర ఆర్థిక (1979), హోం (1977-78), ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి (1970) బాధ్యతలు కూడా నిర్వర్తించారు. పివి నరసింహారావు కేంద్ర హోం (1986), రక్షణ (1993-96), విదేశీ వ్యవహారాల (1992-94) మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ...15లో

పీవీకి భారతరత్న ఇవ్వటం పట్ల

రేవంత్, కేసీఆర్ సహా పలువురి హర్షం

15లో.

గ్రూప్ -1 వయోపరిమితి
46 ఏండ్లకు పెంపు

త్వరలో నోటిఫికేషన్ | పోలీస్‌శాఖలో 15వేల ఖాళీలు భర్తీ

పలుమార్లు వాయిదా పడిన గ్రూప్-1 పరీక్షలను త్వరలో పగడ్బందీగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వ పదేండ్ల నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పిస్తూ వయోపరిమితిని 46 ఏండ్లకు పెంచి నోటిఫికేషన్ ఇస్తామని స్పష్టం చేశారు. కచ్చితంగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. తాము జిరాక్స్ సెంటర్లలో ప్రశ్నాపత్రాలు విక్రయించి ఉద్యోగాలు భర్తీ చేసే వాళ్లం కాదనీ, ప్రభుత్వ శాఖల్లో బంధువులను పెట్టుకొని ఉద్యోగాలు అమ్ముకునే వాళ్లం అంతకంటే కాదని ప్రతిపక్షాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. పోలీసు శాఖలో 15వేల ఉద్యోగ నియామకాలు చేపడతామనీ, 15 రోజుల్లో ఆ నోటిఫికేషన్ వస్తుందని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో వైస్‌ఛాన్సలర్ల నియామకం మే నెలలో జరుగుతుందనీ, దానికి సన్నాహకంగా ఇప్పటికే సెర్చ్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. తమ నిర్ణయాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్దిష్ట విధానాన్ని రూపొందిస్తామని చెప్పారు. శుక్రవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన మాట్లాడారు.

- యూనివర్సిటీ వీసీల నియామకం కోసం సెర్చ్ కమిటీ
- మైనార్టీలకు అన్నింటా ప్రాధాన్యత
- మనింటి అమ్మలాగే తెలంగాణ తల్లి విగ్రహం
- 12న ప్రాజెక్టులపై చర్చ
- 13న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మేడిగడ్డ సందర్శన
- కేసీఆర్ సహా ప్రతిపక్షసభ్యులూ రావాలి : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"తెలంగాణ ఆడబిడ్డలు పౌరుషానికి ప్రతీకలు. మన ఇండ్లలో అమ్మలాగానే ప్రేమను పంచుతూ, చూపుల్లో కరుణ చూపుతూ, శత్రువులపై చురకత్తులు విసిరే రూపంతో చాకలి ఐలమ్మ లాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని భావించాం. కానీ రాచరిక పోకడలతో కిరీటాలు, వడ్డాణాలు పెట్టుకున్న వాళ్లని దొరల గడీల్లో మాత్రమే చూశాం" అని అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అందువల్లే తెలంగాణ తల్లి విగ్రహంలో సమూలు మార్పులు చేస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వ చిహ్నంలో రాచరిక పోకడలకు ప్రతీకలుగా ఉన్న కాకతీయ తోరణం, చార్మినార్ గుర్తులు ఉందొద్దని నిర్ణయం తీసుకున్నామనీ, ప్రజలందరి సూచనలు, సలహాలు స్వీకరించి దాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఉద్యమ సమయంలో అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతం ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిందనీ, అందువల్లే దాన్ని రాష్ట్రగీతంగా ప్రకటించామని చెప్పారు. మైనార్టీలకు ప్రభుత్వంలో, చట్టసభల్లో కీలక స్థానాల్లో నియమిస్తున్నామంటూ ముఖ్యమంత్రి కార్యాలయం సహా పలు శాఖల్లో నియమితులైన పలువురు ...6లో

420 హామీలను 420 ఫీట్ల లోతులో పాతిపెట్టారు



- గవర్నర్‌తో ముప్పై అబద్దాలు..అరవై మోసాలు చెప్పించారు
- ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి : పల్లా

8లో..

లోపలా.. బయటా.. హాట్ హాట్...

- రెండో రోజు హీటెక్కిన ఉభయ సభలు
- ఆరు గ్యారెంటీలపై సర్కారును ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ యత్నం
- సీఎం రేవంత్ సహా మంత్రుల ఎదురుదాడి
- అసెంబ్లీ, కౌన్సిల్ నేటికి వాయిదా

3లో..

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ప్రజావాణిలో అంగన్వాడీ యూనియన్ వినతినవతెలంగాణ

బ్యూరో -హైదరాబాద్

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ కోరింది. ఈ మేరకు శుక్రవారం ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బి.స్వప్న, జి. శారద, డి.సునీత, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.శోభా, బి.లలిత, బి. నారాయణమ్మ, రమా, వెంకటమ్మ, సమ్మక్క, మాసమ్మ, జ్యోతి, సులోచన, సుకన్య, అంగన్వాడీ హెల్పర్స్ కళ్యాణి, గంగమ్మ, కళాబాయి, సత్యవతి, రాధా, మాణిక్యమ్మ తదితరులు ప్రజావాణి నోడల్ అధికారి దివ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ ఉద్యోగులకు డిసెంబర్, జనవరి రెండు నెలల వేతనాలు చెల్లించాలనీ, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, సమ్మె సందర్భంగా ఇచ్చిన ఇతర హామీలు నెరవేర్చాలని వారు కోరారు.

ఉద్యోగాలివ్వండి

ప్రజావాణిలో స్టాఫ్ నర్సుల వినతి

గతంలో స్టాఫ్ నర్సుల నియామకాల సమయంలో ఎంపికైన తమను పక్కన పెట్టారనీ, తమకు న్యాయం చేయాలని పలువురు స్టాఫ్ నర్సులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ప్రజావాణిలో స్టాఫ్ నర్సు అభ్యర్థి పి.శోభా రాణి తదితరులు వినతిపత్రం సమర్పించారు. 2017లో 3,311 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. 2,418 మందిని ఎంపిక చేసి బడ్జెట్ లేదంటూ 893 పోస్టులకు అపాయింట్ మెంట్ లెటర్స్ ఇవ్వలేదని తెలిపారు. తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది తమ పోస్టులను తమకివ్వాలని కోరారు.

'గొల్ల,కు రుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గొల్ల, కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని యాదవ, కురుమ సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు చరణ్ కౌశిక్ యాదవ్, గౌరీ సతీష్ , లోకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పాక్ ఎన్నికల్లో ఇమ్రాన్ పార్టీ ముందంజ

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రిక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ అనూహ్యమైన విజయాలను సాధించింది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ జైలులో ఉండడం...ఎన్నికల్లో పోటీకి అయనను అనర్హుడిగా ప్రకటించడం,.. ఆ పార్టీ ఎన్నికల గుర్తును రద్దు చేయడం.. ప్రచారం కూడా సరిగా చేసుకోనివ్వకపోవడం.. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య ఆ పార్టీ ఇతర ప్రధాన పార్టీలను వెనక్కు నెట్టి అత్యధిక స్థానాలు గెలుచుకోవడం విశేషం. ప్రజాస్వామ్యం పట్ల పాక్ ప్రజల్లో పెరుగుతున్న ఆకాంక్షకు ఇదొక నిదర్శనం.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

ఎన్.ఐ.టి. నెం.డిబి/హెచ్‌డి/ఇఇ/ఎస్‌బిడి/2023-24/24/2022 తేది:08-02-2024

దిగువ పేర్కొన్న మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని నైట్ కాలేజీకి చెందిన ఐదు భవనాల కూల్చివేత, నేరెడుమెట్ మల్కాజ్‌గిరి హైదరాబాద్‌లో (14+2) కోర్టుల సముదాయంతో పాటుగా అనగా పోక్సో మరియు ఫ్యామిలీ కోర్టు భవనాల కాంప్లెక్స్ తదితర పనులను రూ.2,32,878/- అంచనా వ్యయంతో నిర్వహించాల్సి ఉంటుంది. డౌన్‌లోడ్ ప్రక్రియ 19-02-2024, మ.గం.3-00కు ముగిస్తుంది మరియు బిడ్ 19-02-2024,సా.గం.4-00 నుంచి ప్రారంభమవుతుంది. పూర్తి వివరాల కోసం దయచేసి తెలంగాణలో https://tender.eprocurement.gov.in వద్ద 08-02-2024 తేదీన సా.గం.5-00 నుంచి సంప్రదించగలరు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి)
సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్

DIPR R.O.No.2658-DP/CL/ADVT/1/2023-24, Dt: 09.02.2024

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్‌వారి కార్యాలయం, గాంధీ హాస్పిటల్ , సికింద్రాబాద్

ఆర్‌సి నెం. HDS/GHS/2023-24/282 తేది : 07-02-2024

స్వల్పకాలిక టెండర్ ప్రకటన

ఏఎంసీకి మరమ్మతులు నిర్వహించి టిహెచ్‌ఎస్ మార్చురీ పరిసరాల్లోని కెడావర్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్, ఏహెచ్‌యు యూనిట్, బిగ్ వక్ రూం నెం.1& వక్ రూం నెం.2కు అలాట్ చేయడానికి అధికారిక /డీలర్లు/ ఏజెన్సీలు/ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నాం మరియు ఆఫీస్ నుంచి యూనిట్ల వివరాలు లభిస్తాయి. టెండర్ పత్రాల అమ్మకం ప్రారంభం : 12-02-2024 నుంచి 19-02-2024 వరకు సీల్డ్ టెండర్ సమర్పణకు చివరి తేది:19-02-2024 బిడ్డర్లు/ఏజెన్సీల ప్రతినిధుల సమక్షంలో సీల్డ్ టెండర్లు జిహెచ్‌ఎస్‌లోని గ్రౌండ్ ఫ్లోర్, సెమినార్ హాల్‌లో 20-02-2024 సా.3.00 గంటలకు తెరువబడును. ఎలాంటి నోటీస్ లేకుండా ఏదేని లేదా అన్ని టెండర్లను ఆమోదించుట/తిరస్కరించుట/రద్దు చేయుటకు సూపరింటెండెంట్, గాంధీ హాస్పిటల్, సికింద్రాబాద్ వారికి అన్ని అధికారాలూ ఉన్నాయి.

సం./-
సూపరింటెండెంట్

DIPR R.O.No.2655-DP/CL/ADVT/1/2023-24, Dt: 09.02.2024

ఫారం నెం.ఐఎన్‌సి-26

(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30ను అనుసరించి)
ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు మార్పు కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన
రీజనల్ డైరెక్టర్, సౌత్-ఈస్ట్ రీజియన్, తెలంగాణవారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13యొక్క ఉప-సెక్షన్ (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 యొక్క సబ్-రూల్(5) క్లాజ్ (ఎ) విషయంలో
మరియు

కాస్పర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U24233TG2016PTC102713) దీని రిజిస్టర్డు ఆఫీసు: 202, ఏ-వింగ్, గెలాక్సీ టవర్స్, ప్లాట్ నెం.1, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, టిఎస్‌ఐఐసి, రాయిదుర్గ్, హైదరాబాద్-50008, తెలంగాణ, ఇండియా కలిగియున్న విషయంలో
(పిటిషనర్ కంపెనీ)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, **"తెలంగాణ రాష్ట్రం"** నుండి **"మహారాష్ట్ర రాష్ట్రానికి"** కంపెనీ దీని రిజిస్టర్డుఆఫీసును మార్పు ఉద్దేశ్యంతో 06 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13 క్రింద రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, తెలంగాణ వారికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలుచేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు చిరునామా:
202, ఏ-వింగ్, గెలాక్సీ టవర్స్, ప్లాట్ నెం.1, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, టిఎస్‌ఐఐసి, రాయిదుర్గ్, హైదరాబాద్-50008, తెలంగాణ, ఇండియా.

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
కాస్పర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్
సం/-
డా.సుధీర్ కుమార్ సింగ్
పూర్తికాలిక డైరెక్టర్
డిఐఎన్: 02607390

తేది: 09 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: హైదరాబాద్

MOLD-TEK PACKAGING LIMITED
CIN No: L21022TG1997PLC026542
Regd Office: 8-2-293/82/A/700, Road No. 36, Jubilee Hills, Hyderabad, T.S.- 500 033.

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

రూ.లక్షల్లో ఇపిఎస్ కొరకు మినహా

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
	31/12/2023	30/09/2023	31/12/2022	31/12/2023	31/12/2022	31/03/2023
	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
పూర్తి ఆదాయం	16551.24	17092.01	15525.68	52297.96	54593.97	73130.11
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	1895.80	2130.66	2057.72	6502.63	7580.63	10272.34
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)	1895.80	2130.66	2057.72	6502.63	7580.63	10272.34
పన్ను తరువాత ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం)	1419.55	1568.88	1631.11	4861.67	5743.57	8043.08
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	71.47	2429.50	2631.97	5450.45	6878.70	11080.68
ఈక్విటీ వాటా మూలధనం	1658.38	1658.38	1656.18	1658.38	1656.18	1658.38
వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ (ముఖ విలువ రూ.5/-) చొప్పున) (వార్షికం కానిది)	4.28	4.73	4.92	14.66	17.46	24.40
వాటా ఒక్కింటికి రాబడి-డైల్యూటెడ్ (ముఖ విలువ రూ.5/-) చొప్పున) (వార్షికం కానిది)	4.27	4.72	4.91	14.64	17.42	24.37

గమనికలు:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణ్మాతక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.moldtekpackaging.com) నందు అందుబాటులో ఉంటాయి.

సం/-
జె. లక్ష్మణ రావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00649702

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-02-2024

28న లాసెట్ నోటిఫికేషన్

- మార్చి 1 నుంచి దరఖాస్తుల స్వీకరణ :షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ వీసీ డి రవీందర్, లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 28న లాసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని విజయలక్ష్మి తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసేందుకు ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుంతో అదేనెల 25 వరకు సమర్పణకు అవకాశముందని తెలిపారు. జూన్ మూడో తేదీన లాసెట్ రాతపరీక్షలుంటాయని వివరించారు.

DOCUMENT LOST

General public are hereby informed that Lost Original Registered Sale Deed Document bearing No:3051/1987 IN FAVOUR OF Vs: VENKATESHWARA ELECTRODES PRIVATE LIMITED a company registered under companies Act 1956, and having its registered office at 5-5-97, Ranigunj, Secunderabad in the state of Andhra Pradesh (Telangana), represented by Sri G.Hanumantha Rao, Managing Director representing the company as per the resolution dated 16-7-84 of the Board of Directors of the company. Therefore the public in general are hereby informed that, in case anybody traced the above mentioned document, kindly inform to me and hand over the document if found please

Contact: 9885453946

B.N. RATHI SECURITIES LIMITED
Corporate Member: NSE, BSE & MCX
Corporate Office: # 6-3-652, IV Floor, "Kautilya", Amrutha Estates, Somajiguda, Hyderabad -82, Tel: 040 - 40527777, 40727777, Fax: 040 - 40526283.
e-mail: bnrsl@bnrsecurities.com www.bnrsecurities.com CIN: L65993TG1985PLC005838

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షల్లో)

కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు		ముగిసిన సంIIకి
	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1425.24	1456.14	1194.84	4123.42	3487.77	4679.83
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	287.42	315.86	215.40	823.92	597.31	757.93
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	287.42	315.86	215.40	823.92	597.31	757.93
సంవత్సరానికి పూర్తి సమగ్ర ఆదాయం నికర పన్ను	287.41	315.86	215.40	823.92	597.31	765.02
ఈక్విటీ వాటా మూలధనం	1025.00	840.00	840.00	840.00	840.00	840.00
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) బేసిక్ మరియు డైల్యూటెడ్	3.27	3.76	2.56	9.37	7.11	9.02

స్టాండ్అలోన్ ఆర్థిక సమాచారం

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు		ముగిసిన సంIIకి
	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1393.97	1404.28	1167.41	4013.59	3452.11	4646.06
పన్నుకు ముందు నికర లాభం	359.58	385.06	263.14	1019.71	766.24	1019.68
పన్ను తరువాత నికర లాభం	269.45	288.06	198.33	763.12	578.73	746.93

ముఖ్యాంశాలు :

1. కంపెనీచే స్థిరంగా అనుసరించిన అకౌంటింగ్ విధానాలను అనుసరించి పై పేర్కొన్న కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఉన్నాయి. ("ఐఎన్‌డి ఏఎస్") మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ")చే జారీచేయబడిన మార్గదర్శకాలతో క్రింద జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదవబడే కంపెనీల చట్టం, 2013 (ది చట్టం)లోని సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి ఈ ఫలితాలు కలవు.
2. పై ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 నియమాలను అనుసరించి 09 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు మరియు దానిపై మార్పులులేని ముగింపును వ్యక్తపరిచారు.
3. కంపెనీ ప్రాథమికంగా ఈక్విటీ బ్రోకింగ్ మరియు సంబంధిత సర్వీసులను నిర్వహిస్తున్నది. 'ఆపరేటింగ్ సెగ్మెంట్స్'పై ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ 108 యొక్క నియమాల ప్రకారం ఏలాంటి ఇతర రిపోర్టబుల్ సెగ్మెంట్లు లేవు.
4. గత త్రైమాసిక కాలంలో, కంపెనీ 25 అక్టోబర్, 2023న నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఐసిడిఆర్ రెగ్యులేషన్స్ మరియు వర్తించు చట్టంలోని రెగ్యులేషన్ 164(1)ను అనుసరించి సంబంధిత తేది నాటికి నిర్ణయించిన (వారెంట్ ఒక్కింటికి రూ.44 ప్రీమియంతోకలిపి) వారెంట్‌కు రూ.54/- ధర జారీ వద్ద రూ.10/- (రూపాయలుపది మాత్రమే) చొప్పున ముఖ విలువ కలిగియున్న కంపెనీకి చెందిన 18,50,000 (పద్దెనిమిది లక్షల యాభై వేల) వరకు కన్వర్టిబుల్ వారెంట్‌లను రూపొందించడానికి, ఆఫర్ చేయడానికి, జారీ చేయడానికి మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో కేటాయించాలని ప్రతిపాదించింది, నాన్-ప్రమోటర్లకు రూ.9,99,00,000/- (రూపాయలు తొమ్మిది కోట్ల మరియు తొంభై-తొమ్మిది లక్షలు మాత్రమే) మించకుండా, ప్రాధాన్యత కేటాయింపు ద్వారా మరియు అటువంటి పద్ధతిలో మరియు ఇతర నిబంధనలు మరియు షరతులపై, బోర్డు తనసంపూర్ణ విచక్షణతో సరిపోతుందని భావించవచ్చు.
5. వెయిటెడ్ యావరేజ్ క్యాపిటల్ ఆధారంగా కంపెనీ ఈపీఎస్‌ని లెక్కించింది. కంపెనీ నవంబర్ 03, 2023 నాటికి రూ.999.00 లక్షల మూలధనాన్ని సేకరించింది, తత్ఫలితంగా డిసెంబర్ 31, 2023తో ముగిసిన కాలానికి వెయిటెడ్ సగటు మూలధనం డిసెంబర్ 31, 2023 నాటికి చెల్లించిన మూలధనం రూ.1,025 లక్షలకు వ్యతిరేకంగా రూ.879.69 లక్షలు.
6. కంపెనీకి పూర్తి స్వంతమైన సబ్సిడరీలు-బి.ఎన్.రాతి కంట్రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ అనునది 31 డిసెంబర్, 2023తో ముగిసిన తొమ్మిది నెలల కాలపరిమితి కొరకు రూ.82,42,389ల పన్ను ముందు లాభాన్ని నమోదుచేసింది.
7. పరిమాన్ గ్లోబల్ లిమిటెడ్ యొక్క 25,000 ఈక్విటీ షేర్ల మార్కెట్ విలువ రూ.4,47,500 కంపెనీ హోల్డింగ్ స్టేట్‌మెంట్‌లో కనిపిస్తున్నాయి, అయితే ఈ షేర్‌ల అసలు హక్కుదారుని ఇంకా గుర్తించలేదు. అందువల్ల, ఈ షేర్ల విలువ పుస్తకాలలో గుర్తించబడలేదు.
8. గత కాలవ్యవధుల అంకెలు అనువది ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణను పోల్చుటకు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

for B N Rathi Securities Limited
సం/-
హరి నారాయణ్ రాతి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-02-2024

kaveri seed company limited
Regd. Office: 513-B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003, Telangana. Tel: +91-40-27842398, 27842405
Fax: +91 40-27811237 Email: cs@kaveriseeds.in
Web: www.kaveriseeds.in CIN: L01120TG1986PLC006728

పోస్టల్ బ్యాలెట్ ఫలితాల ప్రకటన

కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 మరియు 22 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు 110 నియమాలను అనుసరించి తేది.05 జనవరి, 2024నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న తీర్మానాలపై పోస్టల్ బ్యాలెట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ విధానం ద్వారా కంపెనీ యొక్క సభ్యుల ఆమోదాన్ని కోరడమైనది.

పోస్టల్ బ్యాలెట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్‌ను నిర్వహించుటకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే స్క్రూటినైజర్‌గా నియమించబడిన శ్రీ.ఎల్.ధనంజయ రెడ్డి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ మరియు 09 ఫిబ్రవరి, 2024న వారి రిపోర్టును సమర్పించారు.

తేది.09 ఫిబ్రవరి, 2024నాటి స్క్రూటినైజర్ రిపోర్టు ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు దిగువ విధంగా కలవు:

క్ర. సం.	తీర్మానం	తీర్మానం రకం	పోలైన ఓట్ల సంఖ్య	అనుకూలంగా వచ్చిన ఓట్ల సంఖ్య	వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల సంఖ్య	అనుకూలంగా వచ్చిన ఓట్ల %	వ్యతిరేకంగా వచ్చిన ఓట్ల %
1.	ఆఫర్ రూట్ ద్వారా కంపెనీ యొక్క పూర్తిగా చెల్లించిన ఈక్విటీ వాటాల బైబ్యాక్ ఆమోదించబడినది	ప్రత్యేక	4,51,58,669	4,51,57,633	1036	100	0

కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే నిబంధనలకు అనుగుణంగా స్క్రూటినైజర్ యొక్క నివేదిక ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న తీర్మానం 09 ఫిబ్రవరి 2024న సభ్యులచే సక్రమంగా ఆమోదించబడినది/ ఆమోదించబడినది.

స్క్రూటినైజర్స్ రిపోర్ట్‌తోపాటు పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: www.kaveriseeds.in నందు మరియు సిడిఎస్‌ఎల్ వెబ్‌సైట్: https://www.cdslindia.comలో పోస్ట్ చేయబడ్డాయి మరియు కంపెనీ షేర్లు జాబితా చేయబడిన బిఎస్‌ఇ లిమిటెడ్ (బిఎస్‌ఇ) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎస్‌ఇ)లకు కూడా తెలియజేయబడ్డాయి.

For KAVERI SEED COMPANY LIMITED
సం/-
జి.వి.భాస్కర్ రావు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00892232

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 09-02-2024

EVEREST ORGANICS LIMITED
{CIN L24230TG1993PLC015426}
Reg.Office: Aroor Village, Sadasivpet Mandal, Sanga Reddy (Medak) District, Telangana-502291, India
Website: www.everestorganicsltd.com Email ID: eolcs0405@gmail.com, e.cs@everestorganicsltd.com
Phone No.040-40040783, Fax No. 040-23115954

Unaudited Financial Results for the Quarter and Nine Months ended 31st Dec, 2023 Rs.in Lakhs

S.No.	Particulars	For the Quarter Ended			Nine Months Ended		Year Ended
		31st Dec,2023	30th Sep,2023	31st Dec,2022	31st Dec,2023	31st Dec,2022	31st March,2023
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1.	Total Income from Operations (net)	5,250.71	4,944.75	4,329.42	14,462.42	13,229.46	18,304.84
2.	Net Profit before Tax	15.14	13.81	124.69	44.86	(66.90)	8.99
3.	Net Profit / (Loss) from ordinary activities after tax	1.63	2.96	152.01	8.09	(29.57)	(18.22)
4.	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	1.63	2.96	152.01	8.09	(29.57)	(18.22)
5.	Total Comprehensive Income for the period attributable to owners of the Company [Comprising Profit for the priod (after tax) and other Comprehensive Income (after tax)]	1.63	2.96	152.01	8.09	(29.57)	(18.22)
6.	Equity Share Capital	800.00	800.00	800.00	800.00	800.00	800.00
7.	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	3,797.35	3,827.95	3,810.14	3,797.35	3,810.14	3,821.49
8.	Earnings per share (before extraordinary items) Basic and diluted						
	a) Basic	0.02	0.04	1.90	0.10	(0.37)	(0.23)
	b) Diluted	0.02	0.04	1.90	0.10	(0.37)	(0.23)

NOTE: 1. The above unaudited financial results for the quarter and nine months ended 31st Dec,2023 have been subject to a Limited Review Report by the Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 09-02-2024.
2. The above is an extract of the detailed financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the unaudited financial results for the quarter and nine months ended 31-12-2023 together with Limited Review Report are available on the websites of the Stock Exchange (s) and that of the company.

for EVEREST ORGANICS LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Dr.S.K.SIRISHA
Managing Director
DIN: 06921012

Place:Hyderabad
Date:09-02-2024

Pennar Industries Limited
PENNAR INDUSTRIES
Regd Off: Floor No. 3, DHFLVC Silicon Towers, Kondapur, Hyderabad 500084, Telangana, India.
CIN: L27109TG1975PLC001919; Tel: +91 40 40061621; Fax : +91 40 40061618
Email: corporatecommunications@pennarindia.com; Website: www.pennarindia.com

Extract of Unaudited Consolidated Financial Results for the Quarter and Nine Months Ended 31st December 2023

(Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended	Nine Months Ended	Quarter Ended
		31-Dec-23	31-Dec-23	31-Dec-22
1	Total income from operations	75,088	2,33,160	70,013
2	Net Profit / (Loss) after tax	2,539	6,973	2,133
3	Total Comprehensive Income (includes Net Profit and Other Comprehensive Income net of tax)	2,572	7,073	2,117
4	Paid up Equity Share Capital	6,747	6,747	6,747
5	Earnings Per Share (EPS) (of Rs. 5/- each) Basic and Diluted Earnings (Rs.) (not annualised)	1.88	5.17	1.56

a. The above Consolidated financial results are reviewed and recommended by the Audit Committee at their meeting held on February 07, 2024 and approved by the Board of Directors at their meeting held on February 09, 2024.
b. Key Standalone financial information is given below.

(Rs. in Lakhs)

Particulars	Quarter Ended	Nine Months Ended	Quarter Ended
	31-Dec-23	31-Dec-23	31-Dec-22
Income from operations	59,053	1,82,336	54,626
Profit before tax	2,076	5,571	1,532
Profit after tax	1,535	4,143	1,140

c. Previous period / year figures have been regrouped/reclassified wherever necessary, to confirm to the current period / year classification.
d. Profit after minority interest numbers are non comparable due to change in share holding pattern.
e. The above is an extract of the detailed format of quarterly financial results filed with stock exchange under regulation 33 of SEBI(Listing obligation and disclosure requirements) regulation 2015. The full format of the quarterly financial results is made available on the company's website viz www.pennarindia.com and website of BSE (www.bseindia.com) and NSE (www.nseindia.com).

By order of the Board
Aditya N Rao
Vice-Chairman & Managing Director

Place : Hyderabad
Date : 09.02.2024

బాలాక్షి ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నెం.409, ఇ.నెం.6-2-293, మ్యాక్స్ టవర్స్, 3వ అంతస్తు, ఫేజ్-3, రోడ్ నెం.81, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500096.
CIN: L25191TG1942PLC121598
Phone: +91 40 23555300 | Email: info@balaxi.in | Website: www.balaxipharma.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిదినెలల కాలానికి ఆడిట్‌చేయని స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, ఒకవేళ పేర్కొనకపోతే)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 31/12/2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31/12/2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31/12/2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31/12/2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31/12/2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31/12/2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,269.99	5,429.18	2,306.81	6,078.50	18,146.14	8,658.17
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల మరియు లేదా అసాధారణ ఐటంలకు ముందు)	76.65	584.67	481.15	1,263.19	2,990.45	1,052.57
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	76.65	584.67	481.15	1,427.30	(947.82)	1,052.57
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	48.82	422.49	353.14	1,359.36	(1,332.08)	822.88
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	48.82	422.49	353.14	953.79	(1,791.93)	846.91
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,023.02	1,023.02	1,002.45	1,023.02	1,023.02	1,002.45
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్ ప్రకారం రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున) (వార్షికంకానిది) 1. బేసిక్: (మొత్తం రూ.)	0.48	4.13	3.52	13.29	(13.03)	8.21
	2. డైల్యూటెడ్: (మొత్తం రూ.)	0.47	4.10	3.43	13.22	(12.92)	8.03

గమనికలు:
ఎ) పైన పేర్కొన్న సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & 9 నెలలకు సంబంధించి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.nseindia.com (ఎన్ఎస్ఇ) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.balaxipharma.in పై అందుబాటులో ఉంటాయి.
బి) పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 09 ఫిబ్రవరి, 2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. సదరు ఆర్థిక ఫలితాలు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద సిఫారసు చేయబడినట్లు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి సిద్ధం చేయబడినవి.
సి) ప్రస్తుత త్రైమాసిపు కాలంలో కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలకు సంబంధించి, గత త్రైమాసిక లాభం మరియు నష్టాల ఖాతాలో గుర్తించబడని అన్‌రియలైజ్డ్ నష్టం రూ.1.64 కోట్ల మేరకు రివర్స్ చేయబడింది. గతంలో పేర్కొన్నట్లుగా, పుస్తకాలలోని ఇన్వెంటరీలోగల విలువ కంటే గణనీయంగా ఎక్కువగా అమ్మబడుతూనే ఉంటుంది మరియు లాభాలు గుర్తించబడినప్పుడు మరియు గుర్తించబడటం కొనసాగుతుంది

బాలాక్షి ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్
అశీష్ మహేశ్వరి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01575984

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09 ఫిబ్రవరి, 2023

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com
homefirst We'll take you home

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయ నోటీసు ఇందుమూలంగా కాలమ్ (2)లో పొందుపర్చిన రుణగ్రహీత(లు)లకు, సహ రుణగ్రహీత(లు)కు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులు అనగా కాలమ్ (3)లో పొందుపర్చిన వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి హెచ్‌ఎఫ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారి వద్ద తాకట్టుపెట్టిన / ఛార్జ్‌చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను దీని యొక్క అధీకృత అధికారి బకాయిలు చెల్లించని కారణంగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీత బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత నుంచి అసలు మరియు వడ్డీతో పాటుగా పూర్తి బకాయిలను రాబట్టుకునే ఉద్దేశంతో సదరు సెక్యూర్డ్ ఆస్తులను " ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైనేతే అది అలాగే " ప్రాతిపదికన విక్రయించనున్నారు. కాలమ్(1)లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) నుంచి పొందిన రుణాల బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్ఎమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ "ఆన్‌లైన్" విధానంలో వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీస్ తేది	డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం	స్వాధీనంలోకి తీసుకున్న తేది	మార్కెట్ విలువ (రూ.లో)	ధరావత్తు (ఇఎండి) మొత్తం	వేలం తేదీ మరియు సమయం	ఇఎండి మరియు డాక్యుమెంట్ల సమర్పణ కొరకు తుది గడువు	అధీకృత అధికారి సెల్ నెంబర్
1.	శివకుమార్ సిరా, సిరా శైలజ	ఇంటి నెం.6-40/2, సర్వే నెం.124/ఏ, ప్రతాప్‌సింగారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్‌ఓ. వారపల్లి పరిధి, హైదరాబాద్, తెలంగాణ, పిన్:500088.	06-03-2023	10,78,118	02-02-2024	26,85,429	2,68,543	12-03-2024 (ఉ. గం.11-00 నుంచి మ. గం.2 వరకు)	10-03-2024 (సా. 5గంటల వరకు)	9100213474

ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం నిర్వహణ వెబ్‌సైట్/వివరాల కొరకు, షరతులు నిబంధనల కోసం సందర్శించాలి	అకౌంట్ నెంబర్ : ఇఎండి/ఇతర అకౌంట్ డిపాజిట్ కోసం	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	బెనిఫిషియరీ పేరు
మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ -ఆక్షన్ టైగర్, సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ తిలక్ మారత, ఎమ్‌ఓ., +91 9067799646 మరియు శ్రీ విజయ్ శెట్టి, ఎంఓ.: 91 9619120214, హెల్ప్ లైన్ నెంబర్: 079-40230. 823/ 813/814/815/816/817/818/819/820, ఇ-మెయిల్ : Tilak@auctiontiger.net/Vijay.Shetty@auctiontiger.net	http://www.homefirstindia.com http://homefirst.auctiontiger.net	912020036268117- హెచ్ఎమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్	UTIB0000395	అధీకృత అధికారి, హెచ్ఎమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపు మొత్తం- రూ.10,000/- దిగువ పేర్కొన్న అధీకృత అధికారి చేత http://homefirst.auctiontiger.com వెబ్‌పోర్టల్ ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. పోర్టల్ సైట్‌లో ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్, ఆన్‌లైన్ ఇ -వేలం బిడ్ ఫామ్, డిక్లరేషన్, సాధారణ షరతులు & నిబంధనలను ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా పొందవచ్చును. అధీకృత అధికారి వద్ద ఉన్న సమాచారం మరియు అవగాహన ప్రకారం వేలం నిర్వహించు ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఏదేమైనప్పటికీ బిడ్డర్లు వేలంలో పాల్గొనేవారు తాకట్టుకు సంబంధించి సమగ్ర స్వతంత్ర విచారణ చేసుకోవాలి మరియు టైటిల్ గురించి తెలుసుకోవాలి మరియు హక్కులు/వివాదాలు/బకాయిలు/క్లెయిమ్‌ల గురించి వేలం కంటే ముందుగా విచారించుకోవాల్సి ఉంటుంది. హెచ్ఎమ్ ఫస్ట్‌కు దరఖాస్తు చేసుకున్న మాత్రమే వారికి వేలంలో కమిట్‌మెంట్ ఇస్తున్నట్లుగా భావించరాదని కోరడమైనది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లెయిమ్‌లకు/హక్కులకు/బకాయిలకు బాధ్యత వహించరని తెలుసుకోవాలి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని షరతులు మరియు నియమాలకు లోబడి ఆస్తుల విక్రయం నిర్వహించనున్నారు.

సర్ఫేసి యాక్ట్,2002లోని చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం 30రోజుల సేల్ నోటీసు

రుణగ్రహీత/హామీదారులకు తెలియజేయునది ఏమనగా డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి ఉన్న అసలు మరియు వడ్డీ, ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు కలుపుకొని మొత్తాన్ని ఇ-వేలం తేదీ లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని యెడల పైన పేర్కొన్న ఆస్తిని వేలం ద్వారా బకాయిలను రాబట్టుకునేందుకు విక్రయించబడును మరియు వడ్డీ, కాస్ట్స్‌తో పాటుగా రికవర్ చేయబడును.

తేది:10-02-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
హెచ్ఎమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

లోపలా.. బయటా.. హాట్ హాట్...

రెండో రోజు హీటెక్కిన ఉభయ సభలు

- ఆరు గ్యారెంటీలపై సర్కారును ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ యత్నం
- సీఎం రేవంత్ సహా మంత్రుల ఎదురుదాడి
- మండలిలో కార్యకలాపాలను అడ్డుకున్న ప్రతిపక్షం
- అసెంబ్లీ, కౌన్సిల్ నేటికి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫిబ్రవరిలోనే రాష్ట్రంలో వాతావరణం హీటెక్కుతోంటే.. అంతకుమించి తెలంగాణ శాసనసభ, మండలిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అసెంబ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల రెండో రోజైన శుక్రవారం ఉభయ సభల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్... అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించింది. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు, అందులోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ఆటోవాలాలు పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెడుతూ ఆ పార్టీ సభ్యుడు పల్లా రాజేశ్వరరెడ్డి సుదీర్ఘంగా ప్రసంగించారు.



కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఆయన '420' హామీలుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్‌బాబు... పల్లా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యుడు కేపీ వివేకానంద స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లటం వివాదాస్పదమైంది. మరోవైపు గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన అంశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానమిస్తూ... బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు.

ఆ పార్టీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఆయన పలుమార్లు సెటైర్లు విసిరారు. కాంగ్రెస్ సభ్యుడు వేముల వీరేశం.. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభలో ప్రతిపాదించగా... అధికార పక్ష సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి, బీర్ల ఐలయ్య ఆ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు. ప్రధాన ప్రతిపక్ష సభ్యులపై వారు ఈ సందర్భంగా వ్యంగాస్త్రాలు సంధించారు.

మండలిలోనూ...

మరోవైపు శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు చేపట్టిన నిరసనతో సభ రోజంతా హీటెక్కింది. మండలి సభ్యులనుద్దేశించి సీఎం రేవంత్ గతంలో చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారిని శాంతింపజేసేందుకు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బండ ప్రకాశ్, మంత్రులు జూపల్లి, తుమ్మల, శ్రీధర్‌బాబు చేసిన ప్రయత్నాలు ఫలించకపోవటంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ ప్రకటించారు. అటు రాత్రి ఏడు గంటలు దాటిన తర్వాత కూడా కొనసాగిన శాసనసభ కూడా శనివారానికి వాయిదా పడింది. ఈ రకంగా ఉభయ సభలు శుక్రవారం హాట్ హాట్‌గా కొనసాగాయి. వీటికితోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద... అసెంబ్లీకి వస్తూ ప్రధాన ద్వారం వద్ద పోలీసులతో వాగ్వాదానికి దిగటం చర్చనీయాంశమైంది.



ఆటోల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- ఆటో డ్రైవర్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్
- డ్రైవర్లకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన
- ఎమ్మెల్యేలకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం

నవతెలంగాణ- హిమాయత్‌నగర్

రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న 6 లక్షల మంది ఆటో డ్రైవర్లకు అసెంబ్లీ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శుక్రవారం హైదర్‌గూడ న్యూఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి గన్‌పార్క్ వరకు ఆటోలలో ప్రయాణించారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య కొంతసేపు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మాగంటి గోపీనాథ్, మల్లారెడ్డి, కె.పి.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 21 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన



మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఆ పథకం ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారికి వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, నెలకు ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులను వెంటనే ఆదుకుని, వారి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ డ్రామాలేంటి?

లోపల సీసీ కెమెరా బిగించిన ఆటోలో కేటీఆర్ ప్రయాణం

ఆటో రాముడూ...

మహిళలకు ఉచిత ప్రయాణం వద్దా?

- బతుకే భారమైన ఆటోవాలాలు... ఆటోలను తగులబెట్టుకుంటారా?
- వారిని రెచ్చగొట్టి రాజకీయ లబ్దిపొందాలనే జూ.ఆర్టిస్టు వేషాలు
- గవర్నర్‌కు ధన్యావాదాలు తెలిపే తీర్మానంలో కేటీఆర్‌పై రేవంత్ ఆగ్రహం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడాన్ని స్వాగతించని బీఆర్ఎస్ నేతలు...దాంతో ఆటో డ్రైవర్లకు నష్టం జరుగుతోందంటూ డ్రామాలాతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కృష్ణానగర్ జూనియర్ ఆర్టిస్టులా ఆటో రాముడు ఆటోలో తిరుగుతూ నాటకాలడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను తెలుసుకునేందుకు ఆటోలో తిరిగితే పర్వాలేదు...కానీ ఆటో లోపల సీసీ కెమెరా బిగించి, మరి ప్రయాణించారని మాజీ మంత్రి కేటీఆర్‌నుద్దేశించి ఎద్దేవా చేశారు. మరో నటుడు గతంలో వంద రూపాయలు పెట్టి పెట్రోలు తెచ్చుకున్నారు, కానీ రూపాయి పెట్టి అగ్గిపెట్టే కొనుక్కోలేక పోయారని విమర్శించారు. ఎందుకీ డ్రామాలని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ సర్కారు మహిళలకు మంత్రి పదవులు ఇవ్వకపోగా, మహిళలకు ఇస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని తప్పుపట్టడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన తర్వాత 15.21 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. ఇప్పటివరకు ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 500.52 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. శుక్రవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు లెవనెత్తిన వివిధ అంశాలకు సీఎం సమాధానమిస్తూ...తొమ్మిదేండ్లుగా అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్‌నేతలు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండునెలలు కాముందే ఎన్నో విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ఈ రెండు నెలల్లో తాము అనేక గొప్ప నిర్ణయాలు తీసుకున్నామన్నారు. కానీ 'బీఆర్ఎస్ నేతలు నేతలు మాత్రం కాంగ్రెస్ సర్కారు దివాళాతీసింది. ఖజానాలో చిల్లిగవ్వలేదు. గ్యారంటీలు అమలు కావు. కాంగ్రెస్ పనైపోయింది' అంటూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పరిపాలన తీరులో ఏమైనా లోపాలు ఉంటే చెబుతారనుకుంటే, తమ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని గతంలో సంక్షోభంలోకి నెట్టిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా ఉండాలని టీఆర్ఎస్ కోరుకుంటున్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం ఆ రకంగా చేయబోదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో రైతు బంధు పథకాన్ని ప్రారంభించిందనీ, అప్పటి నుంచి 4, 5, 9 నెలలపాటు రైతుల ఖాతాల్లో ఆలస్యంగా డబ్బు జమ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొద్దిగా ఆలస్యం కాగానే ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు.

భూకబ్జాదారులపై కేసులు

స్మార్ట్‌సిటీ తిమింగలాలపైనా చర్యలు
అసెంబ్లీ లాబీలో మంత్రి పొన్నం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కరీంనగర్ జిల్లాలో భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఇప్పటికే ముగ్గురు కార్పొరేటర్లను అరెస్ట్ చేశామనీ, మరో 15 మందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అధికారం ఉందని బీఆర్ఎస్, ఇతర నేతలు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని వ్యాఖ్యానించారు. శుక్రవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. అవినీతి, అక్రమాలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రయివేటు వ్యక్తుల భూములను భూకబ్జా చేసిన వారిని వదిలిపెట్టమని అన్నారు. మర్యాదగా భూములు సంబంధిత వ్యక్తులకు భూములు తిరిగి అప్పగించాలని అల్టీమేటమ్ ఇచ్చారు. వందలాది ఫిర్యాదులు వస్తున్నాయనీ, భూకబ్జాదారులపై కేసులు పెట్టేందుకు వెనుకాడమని స్పష్టం చేశారు. ఇదిలావుండగా కరీంనగర్ స్మార్ట్‌సిటీ పనుల్లో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిని సైతం వదలబోమని ప్రకటించారు. రూ. 600 కోట్ల పనుల్లో నాణ్యతాలోపాలు ఉన్నాయనీ, బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని అభిప్రాయపడ్డారు.



పీవీవి ప్రగతిశీల భావాలు

- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- భారతరత్న రావడంపై మండలి హర్షం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు భూసంస్కరణలు అమలు చేసిన గొప్ప ప్రగతిశీల భావాలు కలిగిన వ్యక్తి అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కొనియాడారు. పీవీకి భారతరత్న రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయన శాసనమండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. "తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణ ముద్దు బిడ్డ, మాజీ ప్రధానమంత్రి, భారత ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో గొప్ప సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఆర్థిక మేధావి, బహుభాషా కోవిదుడు పాములపర్తి వెంకట నర్సింహారావుకు భారతరత్న దక్కడం గర్వించదగ్గ విషయం. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఇది ఆనందం. ఉప్పొంగే క్షణం. అదే విధంగా మాజీ ప్రధాని చరణ్ సింగ్, రాజకీయ కురువృద్ధుడు ఎల్.కె.అద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌లకు భారతరత్న రావడం సతోషకరం... " అని భట్టి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు చప్పట్లతో స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



అసెంబ్లీ, మండలిలో

పీవీకి పుష్పాంజలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత మాజీ ప్రధాని పి.వి నర్సింహ రావుకు భారత రత్న రావడం పట్ల పలువురు ఎమ్మెల్సీలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని శాసనమండలి అవరణలో ఆయన కుమార్తె ఎమ్మెల్సీ వాణి దేవిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలోని పీవీ చిత్రపటానికి పలువుర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై

మండలి గరంగరం

ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాల్సిందే

- బీఆర్ఎస్ సభ్యుల డిమాండ్
- చైర్మెన్ పోడియం ముందు నిరసన
- రోజంతా వాయిదాలే
- సభా గౌరవాన్ని మంటగలిపారు : భానుప్రసాదరావు

బీఆర్ఎస్‌కు నైతిక హక్కు లేదు : మంత్రి జూపల్లి

- పెద్దల సభను మీరే అగౌరవపరుస్తున్నారు : జీవన్‌రెడ్డి



పెద్దల సభ అంటే ఇదేనా? : జీవన్‌రెడ్డి

ఇదేనా పెద్దల సభ అంటే అని కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి అన్నట్టుగానే బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారనీ, సభను అగౌరవపరుస్తు న్నారని విమర్శించారు. ఈ సభలో నిరసన తెలపడం సరైంది కాదన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాలంటూ కోరారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఓ ప్రయివేటు చానెల్‌లో చేసిన వ్యాఖ్యలపై శాసనమండలిలో శుక్రవారం తీవ్ర దుమారం చెలరేగింది. సీఎం క్షమాపణ చెప్పాల్సిందేనని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. ఇదే అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ వారు నల్ల కండువాలతో సభకు హాజరయ్యారు. దీంతో సభ ప్రారంభమైనప్పటి నుంచే గందరగోళం ఏర్పడింది. కొద్దిసేపటి తర్వాత చైర్మెన్ పోడియం ముందు వారు నిరసన వ్యక్తం చేశారు. 'సీఎం రావాలి, క్షమాపణ చెప్పాలి, వియ్ వాంట్ జస్టిస్, జై తెలంగాణ'అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనతో రోజంతా సభ వాయిదాలతోనే సాగింది. మొదటిసారి ఉదయం 10.10 గంటలకు, రెండోసారి 10.40 గంటలకు, మూడోసారి 11.33 గంటలకు, నాలుగోసారి 2.30 గంటలకు, ఐదోసారి 5.05 గంటలకు వాయిదా వేయాల్సి వచ్చింది. చివరి సారి సాయంత్రం 6.50 గంటలకు సభను చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మండలిని శనివారానికి వాయిదా వేశారు. చైర్మెన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు ఎంత చెప్పినా బీఆర్ఎస్ సభ్యుల తీరులో మార్పు రాలేదు. దీంతో సభను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ ప్రకటించారు.

అవమానించిన సీఎం : భానుప్రసాదరావు

తాను 14 ఏండ్లుగా సభలో ఉంటున్నానని బీఆర్ఎస్ సభ్యుడు భానుప్రసాదరావు అన్నారు. చాలా మంది ముఖ్యమంత్రులను చూశానని అన్నారు. ఎవరూ ఇలా సభా గౌరవాన్ని మంటగలిపేలా, అవమానపరిచేలా వ్యాఖ్యానించలేదన్నారు. శాసనమండలినుద్దేశించి ఇరానీకేఫ్ అనీ, రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు అడ్డాగా మారిందనడం సిగ్గుచేటని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలనీ, బేషరతుగా ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభా గౌరవాన్ని కాపాడాలని కోరారు. మండలిని అవమానించిన తర్వాత ఈ సభలో సభ్యులుగా ఎందుకుండాలని ప్రశ్నించారు. సీఎం క్షమాపణ చెప్పేంత వరకూ సభను సాగనివ్వబోమని స్పష్టం చేశారు.

ప్రివిలేజ్ కమిటీకి ఇచ్చాం : చైర్మెన్

సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. దాన్ని ప్రివిలేజ్ కమిటీకి అప్పగించామన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాల్సిన అవసరముందని సూచించారు. నిరసన రికార్డుల్లోకి ఎక్కిందని వివరించారు. గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడి నిరసన వ్యక్తం చేయాలని సూచించారు. సభ్యులు తమతమ స్థానాల్లో కూర్చోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సభ్యుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు కల్పించుకుని మండలిలో ప్రివిలేజ్ కమిటీ లేదనీ, ఎలా పంపించారని ప్రశ్నించారు. మధుసూదనాచారి మాట్లాడుతూ మండలిని కించపరిచేలా సీఎం మాట్లాడి సభా గౌరవాన్ని బజారుకీడ్చారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కాదన్నారు.



నిరసన తెలిపే హక్కు బీఆర్ఎస్‌కు లేదు : జూపల్లి

నిరసన తెలిపే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాజ్యసభ సీట్లు ఎవరికిచ్చారో (పత్రికలో రాయలేని భాష వాడారు) తెలుసునని చెప్పారు. చట్టప్రకారమే సభ్యులుగా ఎన్నికయ్యారనీ, దాని ప్రకారమే ప్రివిలేజ్ కమిటీ ఉంటుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సభా గౌరవాన్ని దిగజార్చే విధంగా వ్యవహరించొద్దని కోరారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించాలని సూచించారు. ఇలా వాయిదా వేయడం సరైంది కాదన్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని కోరారు. బీఆర్ఎస్ సభ్యులు సభా గౌరవాన్ని తగ్గిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రులు సమా ధానం చెప్పడం కాదనీ, ముఖ్యమంత్రి వచ్చి క్షమా పణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. చైర్మెన్, మంత్రులు పలుమార్లు విజ్ఞప్తి చేసినా వారు వినలేదు. సభను నడవనీయ కుండా చివరిదాకా నినాదాలు చేస్తూనే ఉన్నారు. దీంతో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు.

అంతా మీరే చేశారు

ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్, హరీశ్‌రావు వాగ్వివాదం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాదానికి దిగారు. తప్పు మీదంటే...కాదు మీదే అంటూ పరస్పరం విమర్శలు చేసుకున్నారు. బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు అప్పగిస్తామని కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి వచ్చిందని ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర జలశక్తి శాఖ సమావేశ మినిట్స్‌ను ప్రస్తావించారు. దీనికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014-15 నుంచి 2023-24 వరకు ఆంధ్రప్రదేశ్‌కు 550 క్యూసెక్కులు, తెలంగాణకు 290 క్యూసెక్కుల నీళ్లు సరిపోతాయని బీఆర్ఎస్ ప్రభుత్వమే కేంద్రంతో ఒప్పందాలు చేసుకుందని చెప్పారు. ఈ సందర్భంగా పరస్పరం వాగ్వివాదం జరిగింది. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని, 2023-24 బడ్జెట్ పుస్తకంలో కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీలకు చెరో రూ.200 కోట్లు.. మొత్తంగా రూ.400 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్లోనే పేర్కొన్నారని ఆ కాపీ చూపారు. అది ప్రతిపాదన మాత్రమేననీ, తాము విధించిన షరతులు అంగీకరిస్తేనే నిధులు విడుదల చేస్తామని ఆయా బోర్డులకు చెప్పామని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. సాగునీటి పారుదల ప్రాజెక్టులపై ఈనెల 12న పూర్తిస్థాయి చర్చ ఉన్నదనీ, ఆ రోజు ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వచ్చి వాస్తవాలు చెప్పాలంటూ... 'ఆయన సభకు రారు...వీళ్లకు నిజాలు తెలియవు' అని అన్నారు. ఈ సందర్భంగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు కూడా పలుమార్లు వాగ్వివాదానికి దిగారు.

బీఆర్ఎస్ తప్పులన్నీ తెలుసు..

బయటపెడతా

కాంగ్రెస్ సభ్యులు వేముల వీరేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అవమానానికి గురై బయటకొచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన తనకు బీఆర్ఎస్ తప్పులన్నీ తెలుసుననీ, వాటిని బయట పెడతానని అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు వేముల వీరేశం చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీన్ని కాంగ్రెస్ సభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బలపరిచారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ్యతిరేక విధానాలను అవలంబించిందని విమర్శించారు. 2018 ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. మిషన్‌భగీరథ పథకంలో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. నా నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో ఆ నీళ్ల రావడం లేదని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని ఏ ప్రాజెక్టునూ పూర్తిచేయలేదనీ, దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై వివక్ష చూపారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని బొందపెట్టారని విమర్శించారు. విద్యావైద్య రంగాలను ధ్వంసం చేశారని ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన గద్దర్‌ను కేసీఆర్ మూడు గంటల పాటు బయట కూర్చోబెట్టి అవమానించారన్నారు. ఉద్యమకారుల కుటుంబాలను కూడా కేసీఆర్ ప్రభుత్వం అవమానించిందన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదున్నరేండ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనీ, చేసిన మోసాలన్నీ మదిలో ఉన్నాయి కాబట్టే పదేపదే 420 అని గుర్తుకొస్తున్నట్టుందని చెప్పారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ గీతంగా తమ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దొంగ జీవోల పేరుతో కొందరు బీఆర్ఎస్ నేతలు, అధికారులు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోతే పరిపాలనా దక్షత లేనట్టా? పదేండ్ల కాలంలో ఇంగ్లీషు బాగా వచ్చిన ఆయన ఏం ఎలగబెట్టాడో తాము చూశామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తీరువల్ల గ్రామీణ ప్రాంతాల్లోని 150 ఇంజినీరింగ్ కాలేజీలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇప్పటికీ గట్టిగా ఉన్నాయనీ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని విమర్శించారు.

గెలవకపోవడం ఓటమి కాదు,
మళ్లీ ప్రయత్నించకపోవడమే నిజమైన ఓటమి - శ్రీశ్రీ


సంపాదకీయం

దేశం తరపున కేరళ..

ఢిల్లీలో ధర్నాచౌక్ జంతర్‌మంతర్. కార్మికులో రైతులో కాదు, రాష్ట్ర ప్రభుత్వాలే ధర్నాలకు దిగాల్సిరావడం నేటి పరిస్థితి. రాష్ట్రాల ఆర్థిక హక్కుల్ని, రాజకీయ హక్కుల్ని, యావత్ సమాఖ్య నిర్మాణాన్ని కూల్చివేస్తున్న కేంద్ర సర్కార్‌పై కేరళ చేస్తోన్న పోరు దేశంలోని అన్ని రాష్ట్రాల తరుపునా అనేది స్పష్టం. కేరళ, దీనికి ఒక రోజు ముందు కర్నాటక ప్రభుత్వం సైతం ఇదే వేదిక నుంచి కేంద్రంపై తన నిరసన గళం వినిపించింది. స్వయంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులే ఈ ఆందోళనలకు నేతృత్వం వహించగా ఆ రాష్ట్రాల ప్రజాప్రతినిధులంతా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్రాల హక్కులను, సమాఖ్య వ్యవస్థను కాపాడుకోవడమే తమ పోరాట లక్ష్యంగా పినరై విజయన్, సిద్ధరామయ్యలు స్పష్టం చేయడం గమనార్హం. అందువల్ల ఇదేదో కేరళ, కర్నాటకలకు సంబంధించిన విషయం మాత్రమే అనుకుంటే పొరపాటు. దేశ సమైక్యతకూ రాష్ట్రాల మనుగడకు సంబంధించిన పోరాటంగా భావించాలి.

> **దీనినే కేరళ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. సమాధానం చెప్పలేని కేంద్రం దీనిని ఉత్తర దక్షిణ సమస్యగా చిత్రించ జూస్తోంది. ఇదే నిజమైతే బెంగాల్‌లో తృణమూల్ ప్రభుత్వం కూడా కేంద్రంపై ఎందుకు నిరసన చేపట్టింది? తమిళనాడు సహా కేరళకు సంఘీభావం పలికిన ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు కేంద్రాన్ని దక్షిణాది నుంచే నిరసిస్తున్నాయా? నిజానికి రాష్ట్రాలపై కేంద్రం సాగిస్తున్న ఈ దాడికి బీజేపీ పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ మినహాయింపు కాదు. అన్ని రాష్ట్రాలదీ అదే కథ ఒకే వ్యథ.**

భారత రాజ్యాంగం ఈ దేశాన్ని "యూనియన్ ఆఫ్ స్టేట్స్"గా అభివర్ణించింది. రాష్ట్రాల సమాఖ్యగా నిర్దేశించింది. కానీ మోడీ సర్కారు గత దశాబ్ద కాలంగా ఈ సమాఖ్య భావననే నిర్వీర్యం చేస్తోంది. "యూనియన్ ఆఫ్ స్టేట్స్"ను కాస్తా "యూనియన్ ఓవర్ స్టేట్స్" (స్టేట్స్‌పై యూనియన్)గా మార్చేస్తోంది. భౌగోళికంగా సాంస్కృతికంగా భిన్న ప్రాంతాల, జాతుల సమాహారం ఈ దేశం. ఆమేరకు స్వరూప స్వభావాల్లోనే కాదు, ప్రజల అవసరాలూ ఆదాయాల్లోనూ తేడాలుంటాయి. తదనుగుణంగా స్థానిక ప్రజలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే సరైన నిర్ణయాలు తీసుకోగలవు. ఈ కారణం చేతనే దేశాన్ని రాష్ట్రాల సమాహారంగా పేర్కొనడమే గాక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్పష్టమైన అధికార విభజన చేసింది మన రాజ్యాంగం. దీనికి పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తోంది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రాల హక్కులనూ అధికారాలను ఒక్కొక్కటిగా అపహరిస్తూ సమాఖ్య విధానానికే తూట్లు పొడుస్తోంది. శాంతిభద్రతలతో సహా కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోనివే కాదు, రాష్ట్రాల జాబితాలోని అధికారాలను కూడా స్వాహా చేస్తోంది.




ఇందుకోసం అప్రజాస్వామికంగా చట్టాలు చేస్తోంది.

అడుగడుగునా రాష్ట్రాల నిర్ణయాలపై ఆంక్షలు విధిస్తూ, గవర్నర్ల ద్వారా వాటి అభివృద్ధికి అడ్డుపడుతోంది. అంతేనా... వాటి ఆదాయ వనరులకు సైతం గండి కొడుతోంది. జీఎస్టీ ద్వారా ప్రధాన ఆదాయ వనరైన పన్నులపై రాష్ట్రాల నియంత్రణను తొలగించి తన ఆధీనంలోకి బదలాయించుకుంది. అందులో రాష్ట్రాల వాటాను క్రమేణా కుదిస్తోంది. జీఎస్టీ పన్ను లైతే రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకోవాల్సి వస్తుందని సెస్‌లు, సర్‌ఛార్జీల రూపంలో దొడ్డిదారిన కొల్లగొడుతోంది. ఉచితాల పేరుతో, అవి ప్రభుత్వాలకు భారమనే సాకుతో సంక్షేమ పథకాలపై దాడి చేస్తోంది. స్థానిక ప్రభుత్వ పథకాలు కాకుండా కేంద్రం రూపొందించిన పథ కాలను మాత్రమే అమలు పరుచాలంటోంది. వాటికి యాభై శాతం నిధులు రాష్ట్రాలే భరించాలంటోంది. అంటే "సొమ్ము రాష్ట్రాలదీ సోకు కేంద్రానిది" అన్నమాట. కేంద్రం ఇవ్వాల్సిన మిగిలిన యాభై శాతం నిధులను కూడా వారి షరతులకు లోబడితేనే ఇస్తానంటోంది. మోటార్లకు మీటర్లు బిగించాలనడం ఇందుకో ఉదాహరణ మాత్రమే. ఇలా చెప్పుకుంటూపోతే కేంద్ర పాలకుల లీలా విన్యాసాలు అనేకం...

దీనినే కేరళ ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. సమాధానం చెప్పలేని కేంద్రం దీనిని ఉత్తర దక్షిణ సమస్యగా చిత్రించ జూస్తోంది. ఇదే నిజమైతే బెంగాల్‌లో తృణమూల్ ప్రభుత్వం కూడా కేంద్రంపై ఎందుకు నిరసన చేపట్టింది? తమిళనాడు సహా కేరళకు సంఘీభావం పలికిన ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు కేంద్రాన్ని దక్షిణాది నుంచే నిరసిస్తున్నాయా? నిజానికి రాష్ట్రాలపై కేంద్రం సాగిస్తున్న ఈ దాడికి బీజేపీ పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ మినహాయింపు కాదు. అన్ని రాష్ట్రాలదీ అదే కథ ఒకే వ్యథ. అయితే విపక్ష పార్టీల ప్రభుత్వాలున్న చోట విపక్ష, కక్షసాధింపులు అదనం. ఇందుకు కేరళ ఓ ఉదాహరణ మాత్రమే. కేరళ ప్రభుత్వం మోడీ సర్కారుకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో ముందుకు సాగుతోంది. ఇది సహించలేని కేంద్రం గ్రాంట్ల విడుదల మొదలు రుణ పరిమితులు విధించడం వరకూ రకరకాల ఆంక్షలు విధిస్తోంది. అయిన ప్పటికీ దాదాపు అన్ని అభివృద్ధి సూచీల్లో అగ్రగామిగా దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ఇప్పుడు కేంద్రం బారినుంచి హక్కుల రక్షణకు రాష్ట్రాలకూ మార్గం చూపుతోంది. ఇది మింగుడుపడని మోడీ పరివారం ఉత్తర దక్షిణ వాదాన్ని ముందుకు తెస్తోంది. ఇది ముమ్మాటికీ అబద్ధం, అసం బద్ధం. ఇంకా చెప్పాలంటే దేశాన్ని ఉత్తర దక్షిణ విభజన దృష్టితో చూస్తున్నది కేంద్రమే. ఇందుకు ఉదా హరణలు కోకొల్లలు. కానీ కేరళ ఇందుకు భిన్నం. వారిది దేశ ఐక్యతకు, సమాఖ్య నిర్మాణాన్ని కాపాడుకునేందుకు సాగుతున్న ప్రజాస్వామ్య పోరాటం.

అయోధ్య వివాదం దేనికోసం?



హర్ష్‌మందర్

12వ శతాబ్దపు కవి, తత్వవేత్త బసవ ఇలా అన్నాడు :
ధనవంతులు శివుని కోసం ఒక ఆలయాన్ని నిర్మిస్తారు.
పేదవాడినైన నేను, ఏమి చేయాలి?
నా కాళ్ళు స్తంభాలు,శరీరం ఓ ఆరాధనా మందిరం,
శిరస్సు ఓ బంగారు గోపుర శిఖరం...

శతాబ్దాల తరువాత నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ మరొక దేవాలయం గురించి రాస్తాడు. ఒక రాజు నిర్మించిన ఆ ఆలయం "ఆకాశాన్ని ఛేదిస్తుంది", ఇది "బంగారు సింహాసనం" పై "ముత్యాలు పొదిగిన విగ్రహాన్ని" కలిగిఉంది. అయితే విస్తృత స్థాయిలో గౌరవాన్ని పొందే ముని మాత్రం ఆలయాన్ని తిరస్కరిస్తూ, దానికి బదులుగా రోడ్డు వెంట ఉన్న ఒక చెట్టు కింద దేవునిపై పాటలు పాడతాడు. జనమంతా ఆయన చుట్టూ గుమిగూడారు. ఆలయం ఖాళీగా పడిఉంది. రాజు ఆగ్రహిస్తాడు. అప్పుడు ముని, 20వేల మంది ప్రజల్ని నిరాశ్రయులుగా, దిక్కులేని వారిగా మార్చిన మంటల అలజడి గురించి రాజుకు గుర్తుచేస్తాడు. సహాయం కోరుతూ వారంతా వచ్చి అతని తలుపు వద్ద నిలబడ్డారు. అయితే ఇళ్ళులేని తన ప్రజలకు ఆయన ఇళ్ళు ఇవ్వడానికి బదులుగా, ఒక దేవత కోసం బంగారంతో ఒక ఇంటిని నిర్మిస్తే సరిపోతుందని అనుకున్నాడు.

"ఆ ఆలయంలో దేవుడు లేడు... ప్రపంచ దేవుడ్ని కాక, నిన్ను నీవు ప్రతిష్టించుకున్నావని" ముని, రాజుతో అంటాడు.

దేవుడిలా ప్రకటిస్తాడు :
నా శాశ్వత గృహం లెక్కలేనన్ని దీపాలతో
అనంత ఆకాశంలో నీలిరంగులో
వెలిగిపోతున్నాయి
దీని శాశ్వత పునాదులు
సత్యం, శాంతి,కరుణ, ప్రేమ..

జనవరి 22 వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధినేత మోహన్ భగవత్ సమక్షంలో 51 అంగులాల నల్లరాతితో బాలరాముని విగ్రహాన్ని,అయోధ్యలో ప్రతిష్టించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన కొన్ని సంవత్సరాలకే సౌరాష్ట్ర ప్రభుత్వం సోమనాథ దేవాలయ పునర్నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించినప్పుడు, భారత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మాటలు నాకు గుర్తుకొస్తున్నాయి. "ఏ ప్రభుత్వమైనా ఇలా చెయ్యడం పూర్తిగా సరైంది కాదని నాకనిపిస్తుంది.ఆ ప్రకారమే, నేను ఆ ప్రభుత్వానికి లేఖ రాస్తానన్న : "ఏ సమయంలోనైనా ఇది ఆమోదయోగ్యం కాదు, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో, దేశం ఆకలితో అలమటిస్తున్న సమయంలో జాతీయ ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక సంక్షోభం గురించి మనం మాట్లాడుకునే సమయాన ప్రభుత్వం ఈ ఖర్చుకు పూనుకోవడం అందునా ఒక రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల కోసం పెద్ద మొత్తంలో డబ్బును ఎలా ఖర్చుచేయగలుగుతుంది" అన్నారు నెహ్రూ.

> **ఆందోళనకరమైన విషయమేమంటే, కేవలం బీజేపీ-ఆర్ఎస్ఎస్ వారు మాత్రమే కాక విస్తృతస్థాయిలో రాజకీయ భావాలున్న పెద్ద వర్గాల వారు కూడా నూతన రామ మందిరం ప్రకారమే నైతిక, ఆధ్యాత్మిక, చట్టపరమైన చట్టబద్ధతను కలిగి ఉన్నారు.మూడు నేర పూరితచర్యల ఫలితంగా మసీదు ఒక ఆలయంగా మారింది.1949లో మసీదులోకి రాముని విగ్రహాన్ని రహస్యంగా, చట్ట విరుద్ధంగా ప్రవేశపెట్టడమనేది మసీదులో ప్రార్థనలకు అంతరాయం కల్గించిన మొదటి నేరపూరిత చర్య. రెండవది,1992 లో అలజడి సృష్టించే అల్లరిమూకచే మసీదు కూల్చివేత, ఈ చర్యను అద్వానీ లాంటి నాయకులు కేరింతలతో ప్రోత్సహించారు. గాంధీ హత్యానంతరం,దేశానికిది విచారకరమైన రోజని ఉపరాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ అన్నారు.**

సోమనాథ దేవాలయం సౌరాష్ట్ర తీర ప్రాం తంలో ఉన్న ప్రభాస్ పఠాన్ వద్ద ఉంది. 1026 లో దురాక్రమణదారుడైన మహ్మద్ ఘజనీ దానిని కొల్లగొట్టి, నాశనం చేశాడు.ఆ తరువాత దశాబ్దాల్లో కూడా అలా అనేకసార్లు జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఈ ఆలయాన్ని పునర్నిర్మించాలని ఆదేశించాడు.1950లో ఆయన మరణం తరువాత,నాటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ దీవెనలతో కాంగ్రెస్ నాయకుడైన కే.ఎం.మున్షీ ఈ కార్యాన్ని ముందుకు తీసుకెళ్ళాడు. అయితే, ఒక మతపరమైన కార్యక్రమంలో లౌకికరాజ్యం ప్రమేయాన్ని,ఒక మతపరమైన మందిర పునర్నిర్మాణానికి ప్రభుత్వ నిధుల కేటాయింపును, 1951లో ఆలయ ప్రారంభోత్సవం సమయంలో రాష్ట్రపతితో సహా సీనియర్ అధికారులు హాజరు కావడాన్ని నెహ్రూ వ్యతిరేకించాడు. రాజ్యాంగ నిబంధనలకు భిన్నంగా ఒక్క మతానికే ప్రాధాన్యతనిచ్చే ఎలాంటి చర్యనూ ఆయన సమర్థించలేదు.

సోమనాథ దేవాలయం పునర్నిర్మాణాన్ని చేపట్టిన మున్షీకి, దీన్నే "హిందూ పునరుద్ధరణవాద" ప్రయత్న మని నెహ్రూ అభివర్ణించాడు.ఆయన తన అసమ్మతిని కూడా మర్యాదగా రాజేంద్రప్రసాద్‌కు తెలియజేశారు: అయితే ఒక లౌకికరాజ్యం, ఆలయ నిర్మాణం లాంటి కార్యాలకు దూరంగా ఉండాలన్న నెహ్రూ డిమాండ్ పట్ల, దశాబ్దాల తర్వాత మోడీ చాలా కఠినంగా ఇలా మాట్లాడాడు. "సోమనాథ దేవాలయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని సాహసవంతులైన ప్రజలకు చెందిన ఈ నేల క్షమించదని" ప్రకటించాడు.

భారతదేశంలో ముస్లింలు మెజారిటీగా ఉన్న ఏకైక రాష్ట్రమైన జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 కింద ఉన్న ప్రత్యేక రక్షణలను రద్దు చేయడం, యూనిఫాం సివిల్ కోడ్ ఏర్పాటుతో పాటు, 460ఏళ్ళుగా అయోధ్యలో ఒక మసీదు ఉన్న స్థలంలో రామునికి గొప్ప ఆలయాన్ని నిర్మించాలనే ముఖ్యమైన ఎజెండాను ఆర్ఎస్ఎస్, బీజేపీలు ముందుకు తెచ్చాయి.ఈ కారణంగానే బాబ్రీ మసీదు స్థలంలో రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కాషాయ దళానికి ఒక విజయోత్సవ సమయమైంది. అయితే నేను ఇంతకు ముందు రాసినట్లు,ఇది ఉత్తరప్రదేశ్‌లో ధూళిమయంగా ఉన్న ఒక చిన్న పట్టణంలో రెండు ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో ఉండే చిన్నపాటి భూమికి సంబంధించిన వివాదం కాదు. ఇది మధ్య యుగాల నాటి మసీదు(ఇప్పుడు నేలమట్టం చేయబడిన)కు, ఆలయానికి మధ్య పోటీ కూడా కాదు. ఇది ఏ రకమైన దేశం, భవిష్యత్తులో ఎలాంటి దేశంగా ఉంటుంది, ఈ దేశానికి చెందిన వారెవరు, ఎలాంటి షరతులపైన ఆధారపడి భిన్న అస్తిత్వాలు, భిన్న విశ్వాసాలు గల ప్రజలు ఈ విశాలమైన భూమిపై కలిసి జీవించాలనే విషయం గురించే ఈ వివాదం.

భారతదేశం గురించి ఒక భావన ఉంది.ఆ భారతదేశ భావన కోసమే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఇష్టపూర్వకంగా తన జీవితాన్ని త్యాగం చేశాడు,ఆ భావననే బీ.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచాడు. ప్రతీ అస్తిత్వం, ప్రతీ విశ్వాసానికి చెందిన ప్రజలందరినీ అన్ని విషయాల్లో సమానంగా చూసే భారతదేశం ఇది. భారతదేశ హిందువులు,సిక్కులు,జైనులు, బౌద్ధులు, వాస్తవానికి పార్శీలు, క్రైస్తవుల వలెనే,భారతీయ ముస్లింలు కూడా విశ్వాసంతో, చట్టబద్ధంగా వారి జన్మభూమి, వారి ఎంపిక పట్ల సమానమైన హక్కును కోరడమే ఆ భావన. శక్తివంతులైన, మెజారిటీ విశ్వాసాలు గల ప్రజల వాదనలకు లోబడి ఇతర మతాల ప్రజలు తమ వాదనలను వదులుకోకుండా,విశ్వాసాలలో ఎలాంటి క్రమానుగత ఆదేశాలు ఉండవనే హామీ ఉంటుంది.

ఈ భారతదేశ భావనకు వ్యతిరేకంగా, భారతదేశానికి సంబంధించి బీజేపీ, ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభలకు మరొక ఊహ ఉంది. అదేమంటే, ఈ దేశం హిందూ (అగ్రవర్ణాలకు) ప్రజలకు చెందినది. దీనిలో సిక్కులు,జైనులు,బౌద్ధులు ఉంటారు ఎందుకంటే, వారి మతాలు కూడా భారతదేశ మట్టిలో నుండే పెరిగాయి. అయితే ఇస్లాం, క్రైస్తవులు విదేశీ విశ్వాసాలను పాటిస్తారు కాబట్టి వారిని "విదేశీయులు"గా గుర్తిస్తారు.ఈప్రత్యామ్నాయ భారతదేశ ఊహలో వారి అనుచరుల్ని భారతదేశంలో నివసించడానికి మెజార్టీ హిందువులు(అగ్రవర్ణాలు)అనుమతిస్తారు, అయితే మెజారిటీ మతం, సంస్కృతికి చెందిన మనోభావాలు,విశ్వాసాలకు లోబడి ఉండాలనే షరతుపై మాత్రమే అనుమతిస్తారు.బాబ్రీ మసీదు స్థలంలో రామ మందిర నిర్మాణం కోసం జరిగే ప్రచారం మొత్తం కూడా హిందువుల కోసమేనన్నట్లు సాగింది.కానీ విశ్వహిందూ పరిషత్ అనే ప్రధాన తగాదాల మారి హిందూత్వ మిలిటెంట్ సంస్థ,ఆర్ఎస్ఎస్,హిందూ మహాసభలు అనేకమంది హిందువుల మనోభావాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి కానీ హిందువులంతా ఆ సంస్థల్ని ఏ రకంగానూ సమర్థించడం లేదు.

16వ శతాబ్దంలో మసీదును నిర్మించడానికి వాస్తవంగా రాముని హిందూ దేవాలయాలయాన్ని కూల్చివేశారనే రుజువు



లేదనే విషయాన్ని,హిందూ వ్యాజ్యగాళ్ళకు భూమిని కేటాయిస్తూ ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ధ్రువీకరిస్తుంది.కానీ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత నేనడిగినట్లు,వాస్తవానికి మసీదు నిర్మించిన స్థలంలో హిందూ ఆలయం ఉందని నిరూపించే రుజువులు ఉన్నాయా? మసీదు ఉన్న స్థలంలో రామమందిరం నిర్మించాలని బీజేపీ నాయకుడు ఎల్.కే.అద్వానీ నాయకత్వంలోని మొత్తం ఉద్యమం కోరుకుంది కాబట్టి 21వ శతాబ్దంలో చరిత్రలో జరిగిన తప్పిదాల్ని సరిచేసుకునే ప్రయత్నం చేయడానికి చట్టపరమైన,రాజ్యాంగ ఆధారాలు ఏమైనా ఉన్నాయా?ఇది ఎప్పటికి అంతమవుతుందో ఎవరు నిర్ణయిస్తారు? ఈ "దిద్దుబాట్లు" ఇతర వివాదాస్పద స్థలాలకు వర్తిస్తుందా? ఇలా చరిత్రలో మనం ఎంతవరకు వెళ్లాలి? 500 సంవత్సరాల చరిత్ర వద్దే ఎందుకు ఆగాలి?1000, లేక 1500, లేక 2000 సంవత్సరాలు, లేక ఇంకా దూరంగా ఎందుకు వెళ్ళకూడదు? 9వ శతాబ్దం వరకు భారతదేశంలో అనేక ప్రాంతాల్లో బౌద్ధం ఉండేది, బ్రాహ్మణవాద హిందూ మతం అత్యంత క్రూరంగా బౌద్ధ మతాన్ని అణచివేసి, భారతదేశంలో దాదాపు తుడిచిపెట్టింది.బౌద్ధ స్తూపాలను కూల్చి వేయడం ద్వారా అనేక దేవాలయాలను నిర్మించారనే రుజువులు చరిత్రలో ఉన్నాయి.

కాబట్టి హిందూ దేవాలయాలున్న ప్రాంతాల్లో బౌద్ధ ప్రార్థనా స్థలాన్ని పునఃస్థాపన చేయాలని మనం ఇప్పుడు వాదనలు చెయ్యాలా? వాస్తవానికి, భారతదేశంలోని అనేక గిరిజన ప్రజల ప్రార్థనా స్థలాల్ని వేల సంవత్సరాలుగా హిందూ ప్రార్థనా స్థలాలకు ఇచ్చేట్లు వారిని ఒత్తిడి చేశారు. చరిత్రలో మనం ఎంత వెనక్కి వెళ్ళాలనే విషయాన్ని ఎవరు నిర్ణయిస్తారు? మనం కొన్ని చరిత్రల్నే ఎందుకు ఎంచుకోవాలి, ఇతరులను సరిదిద్దడానికి ఎందుకు ఎంచుకోకూడదు? మరీ ముఖ్యంగా మన రాజ్యాంగంలో, చట్టంలో ఏది ఈ ఎంపికల్ని సమర్థిస్తుంది? రాముడు అయోధ్యలో జన్మించాడని చాలా మంది హిందువులు నమ్ముతారు అయితే ఆయన పుట్టిన అయోధ్య వాస్తవానికి నేడున్న అయోధ్య ఒకటేనా అనే దానిపై భిన్నమైన విశ్వాసాలున్నాయి. ప్రస్తుత అయోధ్యలో కూడా రాముడు పుట్టిన ప్రదేశంగా అక్కడి నివాసితులు చెప్పుకునే ప్రదేశాలు చాలానే ఉన్నాయి. రాముడు మరెక్కడో జన్మించాడనే అసంఖ్యాక హిందువుల విశ్వాసం, నమ్మకం కంటే కూడా, రాముడు మసీదు గోపురం కింద జన్మించాడనే ఒకే విశ్వాసం, నమ్మకానికే సుప్రీంకోర్టు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి గల కారణాలు ఏమిటి?

ఆందోళనకరమైన విషయమేమంటే, కేవలం బీజేపీ-ఆర్ఎస్ఎస్ వారు మాత్రమే కాక విస్తృతస్థాయిలో రాజకీయ భావాలున్న పెద్ద వర్గాల వారు కూడా నూతన రామ మందిరం ప్రకారమే నైతిక, ఆధ్యాత్మిక, చట్టపరమైన చట్టబద్ధతను కలిగి ఉన్నారు. మూడు నేరపూరితచర్యల ఫలితంగా మసీదు ఒక ఆలయంగా మారింది. 1949లో మసీదులోకి రాముని విగ్రహాన్ని రహస్యంగా, చట్టవిరుద్ధంగా ప్రవేశపెట్టడమనేది మసీదులో ప్రార్థనలకు అంతరాయం కల్గించిన మొదటి నేరపూరిత చర్య. రెండవది, 1992లో అలజడి సృష్టించే అల్లరిమూకచే మసీదు కూల్చివేత, ఈ చర్యను అద్వానీ లాంటి నాయకులు కేరింతలతో ప్రోత్సహించారు. గాంధీ హత్యానంతరం, దేశానికిది విచారకరమైన రోజని ఉపరాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ అన్నారు. ఈ ఉద్యమం, కూల్చివేత 1989 నుండి 1993 ప్రారంభం వరకు దేశవ్యాప్తంగా భయంకరమైన అల్లర్లను సృష్టించిందీ. వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు, దాని మానని గాయాలు దశాబ్దాల తర్వాత కూడా దేశాన్ని ముక్కలు చేయడం కొనసాగుతూనే ఉంది.

(స్క్రోల్.ఇన్ సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

(ఇంకా వుంది..)



సృష్టిలో ఏ జీవరాశికి లేని వరం మనిషికి ఉంది. అదే ఇతరులకు అర్థమయ్యే భాష. మాట్లాడే వరం. ఈ మాటలు ఎదుటి వారిని నొప్పించకుండా మాట్లాడాలి. ఎదుటి వారు అర్థం చేసుకోకుండా అదే పనిగా మాట్లాడుతూ, మొండివాదనకు దిగుతూ ఉంటే, వారి పట్ల మౌనం వహించటం మంచిది. మౌనం కూడా భాషేగా! మౌనం అనేది ఎదుటి మనిషి పై నిరసన తెలిపే పదునైన ఆయుధం. కొన్నిసార్లు అనేక మాటలలో వ్యక్తం చేయలేని భావోద్రేకాలను సైతం మౌనవ్రతంతో, కనుచూపుతో వ్యక్తం చేయవచ్చు. పరుషంగా చెప్పవలసిన కఠినమైన సత్యాన్ని కూడా ప్రియంగా చెప్పాలని పెద్దలంటారు. "అల్పుడెప్పుడు పలుకు ఆడంబరము గాను...సజ్జనుండు పలుకు చల్లగాను" అనే చిన్న పద్యం మనం చిన్నప్పుడు చదువుకున్నదే. అది చిన్న పద్యమే కావచ్చు. కానీ, దాని భావాన్ని మనం జీవిత కాలమంతా... నానా యాతన పడుతూ కూడా సాధన చేయవలసిన గొప్ప విద్య. మాటలు చెప్పినంత తేలికకాదు ఆచరించటం. మనిషి సమాజంలో బతుకు తున్నప్పుడు అనునిత్యం ఎదురయ్యే సంఘర్షణాయుత సందర్భాలలో సైతం భావోద్రేకాలను అదుపులో ఉంచుకుని శాంతంగా ప్రవర్తించటం. ప్రియంగా సంభాషించటం నిజంగా "కత్తి మీద సామే" ఇక్కడ ఈ ప్రస్తావన ఎందుకంటే... ఇటీవల మాజీ భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పద్మపురస్కార గ్రహీతలకు చేసిన పౌర సన్మాన సభలో కొన్ని మంచి విషయాలు చెప్పారు. ఈ

'వాక్ స్వాతంత్ర్యం' అంటే తిట్ల దండకమా?

మాటల విలువల గురించి సభలో వివరించారు. శాసనసభల్లోనూ, బయటా ప్రజా జీవితంలో ఉండే నాయకులు ఆచితూచి మాట్లాడాలనీ చెప్పారు. ఇప్పుడు ప్రతి చోటా అధికార, ప్రతిపక్షాల వారు మాట్లాడాల్సిన విషయాన్ని వదిలేసి, అనవసరపు మాటలు మాట్లాడుతూ రాయలేని విధంగా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని చెప్పారు. ఇది నిజంగా శోచనీయం. మన వెనుకటితరం ప్రజా ప్రతినిధులు శాసనసభల్లో మాట్లేడేటప్పుడు విషయ ప్రధానంగా మాట్లాడేవారు. గణాంక వివరాలతో, బలంగా తమవాదన వినిపించే వారు. మాట్లాడవలసిన విషయంపై 'హోంవర్క్' చేసి సభకు వచ్చే వారు. చెప్పవలసిన విషయాన్ని సూటిగా, స్పష్టంగా ఆసక్తిదాయకంగా చెప్పేవారు. వారి మాటల్లో పొదుపు,అదుపు ఉండేది. విషయం ఏదైనా వినసొంపుగా 'నస' లేకుండా ప్రసంగించటం ఒక కళ. వారు ఉపన్యాస కళలో మంచి 'తర్ఫీతు' పొందారు. జనరం జకంగా ప్రసంగిచేవారు. చట్ట సభల్లో వారు మాట్లాడేటప్పుడు అధికార ప్రతిపక్షం పరస్పరం చలోక్తులతో, సరస సంభాషణలతో, సున్నిత వ్యంగ్యంతో తమ వాదనలను వినిపించేవారు. ముఖ్యంగా పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరావు, వావిలాల గోపాల కృష్ణయ్య, వెంకయ్యనాయుడు, గౌతు లచ్చన్న మొదలైన పెద్దలు ఈ విషయంలో మంచి మార్గ దర్శనం చూపించారు. కేంద్రంలో కూడా పార్లమెంట్‌లో అనేకమంది వక్తలు ఉండేవారు. వారు పార్టీలకతీతంగా, స్నేహ భావంతో, పరస్పర గౌరవంతో, సభామర్యాదను, నియమాలను, సంప్రదాయాలను పాటిస్తూ... అద్భుతంగా ప్రసంగించేవారు. ఇప్పుడు శాసనసభలలోనూ, బయటా, బహిరంగ సభల్లోనూ నాయకులు తిట్ల పురాణంతోనే సంభాషణ మొదలౌతుంది.ఎక్కడ చూసినా వ్యక్తిగత దూషణలే వినిపిస్తాయి. చట్టసభల్లో కూడా "నువ్వెంత? అంటే, నువ్వెంత?" అనేవరకు పోయింది. సభలో లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను తవ్వి తీస్తూ దూషణపర్వం మొదలైంది. చెప్పులు చూపిస్తూ ముఖ్యమంత్రిని నిందించే స్థాయికి యువనాయకులు తయారయ్యారు. సభా గౌరవం, విలువలు దారుణంగా పడి పోయాయి.అలాగే ముఖ్యమంత్రి కూడా తన స్థాయి మరచి మాజీ ముఖ్య మంత్రిపై మాటలు తూలటం ఎవరికీ మంచిది కాదు.ఆ సీటు గౌరవం కాపాడాలి. ఒకరిని చూసి మరొకరు రెచ్చిపోవడం మంచిది కాదు. నేడు మనమున్నది డిజిటల్ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో అని మరచిపోరాదు.ప్రతి మాట, కదలిక రికార్డు అవుతుంది. సోషల్ మీడియా ద్వారా ఆ విషయం చిలువలు పలువలు చేరి చిన్న విషయం కూడా 'రచ్చ రచ్చ' అవుతుంది. సీనియర్ శాసనసభ్యులు, మంత్రులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు తమ మంచి నడవడిక ద్వారా విలువలు, శిక్షణ, నడవడికనివ్వాలి. తిరిగి పూర్వవైభవంతో మన శాసనసభలు, పార్టీ అంతర్గత సభలు, బహిరంగ సభలు వెలుగొందాలి. గౌరవప్రదంగా మంచి ఉపన్యాసాలతో, సంయమనంతో, మంచి భాషతో లోతైన అవగాహనతో, పార్టీ సిద్ధాంతాల పూనికతో, అర్థవంత మైన విమర్శలతో పరిధి దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది వారికే కాదు, భవిష్యత్తు తరానికి ఆదర్శదాయకం.



- డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

డార్విన్ సిద్ధాంతమంటే ఎందుకింత వ్యతిరేకత?

కట్టా సత్యప్రసాద్

డార్విన్ జీవపరిణామ సిద్ధాంతమంటే ఎందుకింత వ్యతిరేకత? ఉండదా మరి? అనాదిగా నిర్మించుకున్న సౌధాలు కుప్పకూలుతుంటే! యుగాలుగా చలాయిస్తున్న ఆధిపత్యానికి బీటలు వారుతుంటే! ఉండదా మరి అక్కసు! అదేమిటి? డార్విన్ సిద్ధాంతం వెలుగుచూసి చూడక ముందే ఎందుకంత ఉలికిపాటు? ఎప్పుడో పందొమ్మిదో శతాబ్దపు 30వ దశకంలో బీగిల్ నౌకపై ప్రకృతి పరిశీలకుడుగా సేకరించిన ఆధారాలతో 1859 లో 'జాతుల పుట్టుక' (The Origin of Species) పుస్తకం రాశాడు. అందులోనే జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విడుదలైన తొలిరోజే 1250 కాపీలు అమ్ముడయ్యాయి. ఒక వైపు ఊహించని స్పందన, మరోవైపు ఊహకందని దాడి. ఏడాది తిరగకుండానే వేడి వేడి చర్చలు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నాచురల్ హిస్టరీ మ్యూజియం హాలులో 1860లో జరిగిన చర్చ ఇందుకు మచ్చుతునక. ఇదే చరిత్రలో ప్రసిద్ధి కెక్కిన హక్సలే - విల్బర్‌ఫోర్స్‌ల సంవాదం. ఒక విధంగా చెప్పాలంటే డార్విన్ సిద్ధాంతానికదే తొలి పబ్లిక్ ప్రతిస్పందన. వెయ్యిమంది సభ్యులతో హాలు కిటకిట లాడింది. ఆక్స్‌ఫర్డ్ బిషప్ విల్బర్‌ఫోర్స్ తీవ్ర స్థాయిల్ డార్విన్‌పై విరుచుకుపడ్డాడు. ఆ సభలకు డార్విన్ హాజరు కావలసి ఉండే. అనారోగ్యంతో రాలేకపోయాడు. ఆ సభలోనే ఉన్న థామస్ హెన్రీ హక్సలే ఆ లోటును భర్తీ చేశాడు. చర్చవేడెక్కి వ్యక్తిగత విమర్శల స్థాయికి చేరుకుంది. హక్సలేను ఎగతాళి చేస్తూ 'నీవు కోతివా? నీ తాతలు కోతులా? అమ్మ తరఫునుండా? అయ్య తరఫునుండా?' అని బిషప్ రెచ్చగొట్టాడు. హక్సలేను వెక్కిరిస్తూ సభలో నవ్వులు, అరుపులు. ఆ గందరగోళం మధ్య నుండి హక్సలే నిబ్బరంగా లేచాడు జవాబిచ్చేందుకు. ఆయన మాటలు వినడానికి నిశ్శబ్దం చెవులిచ్చింది. తన శక్తియుక్తులనూ, మేదస్సునూ, వైజ్ఞానిక చర్చలో ఎదుటివారిని అవమానించడానికి, ఎగతాళి చేయడానికి వినియోగించే మనిషికంటే నా తాతలు, నేను కోతులకు వారసుడిగా ఉండటానికే ఇష్టపడతాము' అని ధీటైన జవాబునిచ్చాడు. నాటి కోతి ప్రహసనం నుండి నిన్న మొన్నటి మన మంత్రుల కోటి ముచ్చట్ల వరకూ పరిణామ సిదాధంతంపై అలుపెరగని దాడి. ఆ సిద్ధాంతం వెలుగు చూసి 165 ఏండ్లయినా ఇంకా జనం నోళ్లలో నానుతుందంటే దానిశక్తి, ప్రాసంగికత ఎంతటిదో అర్థమవుతుంది.

ఇంత వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఆ సిద్ధాంతం అసలు ఏం చెప్పింది? సైన్సులో ఏ ఒక్క సిద్ధాంతమూ చవిచూడని శతృత్వం దీనిపైనే ఎందుకు? దగ్గర సంబంధం ఉండే జాతుల నుండి కొత్త జాతులు ఆవిర్భవిస్తాయని చెప్పింది. జీవించే క్రమంలో నెలకొన్న పరిస్థితులతో సరిపెట్టుకుంటూ జీవులు మార్పు చెందుతాయనీ, ఆ మార్పులు దీర్ఘ కాలంలో కొత్త జాతి ఏర్పడటానికి దోహదం చేస్తాయనీ చెప్పాడు. ఇందులో ప్రకృతి ఎంపిక (Natural Selection) కీలకంగా పనిజేస్తుందని సూత్రీకరించాడు. దీనిలో ఏ అతీత శక్తుల ప్రమేయం అవసరం ఉండదనీ, ఇది కేవలం భౌతిక ప్రక్రియ మాత్రమేననీ, ఆధారాలతో తేల్చి చెప్పాడు.

ఇదే సృష్టివాదులకు కంటగింపు అయింది. ప్రతి జాతి అవసరమైన ప్రత్యేక లక్షణాలతో సృష్టించబడిందనీ. అది మార్పు చెందదనేది వారి ప్రచారం, నమ్మకం. డార్విన్ సిద్ధాంత వెలుగులో



ఈ నమ్మకం దూదిపింజలా తేలిపోతుంటే చూస్తూ ఊరుకుంటాదా మతం. అప్పటికి అందుమాటులో ఉన్న వైజ్ఞానిక ఆధారాలతో తన దార్శనికతను జోడించి అనంత జీవవైవిధ్యానికి కారణం జీవులు పరిణామం చెందడ మేనని సిద్ధాంతీకరించాడు. పరిణామమే నిజమైతే మార్పు చెందే క్రమంలో ఉన్న మధ్యంతర జీవులేవి? కొత్త జాతులనేవి ప్రకృతిలో సహజంగా ఏర్పడటం సాధ్యమా? ఇలాంటి అనేక ప్రశ్నలకు డార్విన్ కాలంలో రుజువులు చూపటం సాధ్యం కాలేదు. పరిణామానికి రుజువు దొరకలేదంటే సృష్టి జరిగిందనే వాదన కూడ సరైంది కాదు.

డార్విన్ తదనంతర కాలంలో జీవ పరిణామ సిద్ధాంతాన్ని రుజువుచేసే ఎన్నో ఆధారాలు లభ్యమయ్యాయి. డార్విన్ సైతం ఊహించనంతటి కచ్చితమైన శిలాజ నిదర్శనాలు దొరికాయి. నీటిలో నివసించే చేపలు నేలపై జీవనానికి అనుకూలమైన మార్పులతో ఉన్న మధ్యంతర శిలాజాలు ఇటీవలి కాలంలో వెలుగు చూశాయి. 2004లో నీల్ షుబిన్ కనిపెట్టిన తిక్తాలిక్ అనే చేప శిలాజం చేపరెక్కలు కాళ్లుగా మారే క్రమాన్ని వెల్లడించింది. శిలాజ నిదర్శనాలతో పాటు ఆధునిక జన్యుశాస్త్ర అధ్యయనాలు జీవపరిణామాన్ని ఎంతగానో బలపరుస్తున్నాయి. సూక్ష్మజీవి నుండి తిమింగలం, మనిషి వరకు అన్ని జీవుల్లోనూ దండలో దారంలా DNA కీలకంగా ఉండటమనేదే అతి పెద్ద రుజువు. జీవుల మనుగడకు అవసరమైన ప్రోటీన్లుగాని, వాటి తయారీ యాంత్రికం గాని జీవులన్నింటిలోనూ ఒకే విధంగా ఉండటం దేనిని సూచిస్తున్నది? అన్ని ప్రోటీన్లలోనూ అవే 20 అమైనో ఆమ్లాలు ఉండటం హైస్కూలు విద్యార్థు లకు సైతం తెలిసిన సత్యమే కేంద్రక ఆమ్లాలు, మైటీకాండ్రియా, సైటోక్రోమ్‌సి, కంటి కటకాల ఆల్ఫా క్రిస్టలిన్, ఇలా ఏ జీవాణువైనా క్రమానుగత సారూప్యతను చూపటం. ఒకే మూలం నుండి శాఖలుగా విడిపోయిన పరిణామ వృక్షాన్ని తలపిస్తాము. జీనోమ్ విజ్ఞానం మరింత కచ్చితంగా వివిధ జీవుల మధ్య సంబంధాన్ని ఆవిష్కరిస్తున్నది. జీవుల సమిష్టి వారసత్వం పిండాభివృద్ధికి కారణమైన జన్యువుల్లో సైతం కనబడుతుంది. ఉదాహరణకు పిండంలో కళ్లు ఏర్పడటాన్ని ప్రేరేపించే జన్యువు Pax6, నత్తల నుండి వెన్నుముక జంతువులన్నింటిలోనూ ఒకే పాత్ర పోషించడం జీవపరిణామానికి తిరుగులేని సాక్ష్యం.

జీవపరిణామ సిద్ధాంతం, ఊహాజనితం కాదు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని, నిగ్గుదేలిన సిద్ధాంతం, జరిగిన, జరుగుతున్న ఒక వాస్తవానికిది సిద్ధాంత రూపం. సైన్సు ఇచ్చిన జవాబు డార్విన్ పుట్టినరోజు ఫిబ్రవరి 12న ప్రపంచ 'డార్విన్ దినోత్సవం'గా జరుపుకొంటున్నది. సత్యాన్వేషులు, సైన్సు, సైనికులూ ఇందులో పాల్గొని నేటి సమాజానికి ఈ సిద్ధాంత ప్రాసంగికతను తెలియజేస్తారు.

(ఫిబ్రవరి 12 ప్రపంచ డార్విన్ సిద్ధాంత దినోత్సవం)

> **'నీవు కోతివా? నీ తాతలు కోతులా? అమ్మ తరఫునుండా? అయ్య తరఫునుండా?' అని బిషప్ రెచ్చగొట్టాడు. హక్సలేను వెక్కిరిస్తూ సభలో నవ్వులు, అరుపులు. ఆ గందరగోళం మధ్య నుండి హక్సలే నిబ్బ రంగా లేచాడు జవాబిచ్చేందుకు. ఆయన మాటలు వినడానికి నిశ్శబ్దం చెవులిచ్చింది. తన శక్తియుక్తులనూ, మేదస్సునూ, వైజ్ఞానిక చర్చలో ఎదుటివారిని అవమానించడానికి, ఎగతాళి చేయడానికి వినియోగించే మనిషికంటే నా తాతలు, నేను కోతులకు వారసుడిగా ఉండటానికే ఇష్టపడతాము' అని ధీటైన జవాబునిచ్చాడు.**

మార్చి 1 నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదోతరగతి ప్రీఫైనల్ పరీక్షలు వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. అదేనెల 11వ తేదీ వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ఈనెల 28 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అందుకే పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 1.45 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు నిర్వహిస్తామని వివరించారు. తొలిసారిగా ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు వేర్వేరుగా పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వచ్చేనెల ఒకటిన ఫస్ట్ లాంగ్వేజ్, రెండున సెకండల్ లాంగ్వేజ్, నాలుగున థర్డ్ లాంగ్వేజ్, ఐదున మ్యాథమెటిక్స్, ఆరున ఫిజికల్ సైన్స్, ఏడున బయలాజికల్ సైన్స్, 11న సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మీటర్ రీడర్ల సమ్మె విరమణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కరెంటు మీటర్ రీడర్లు సమ్మె విరమించారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం తమ సమస్యల్ని పరిష్కరిస్తామని విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో సమ్మెను విరమిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీ సునీల్‌కుమార్, గుమ్మడి వెంకటేశ్వర్లు తెలిపారు. 327 యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ నేతృత్వంలో టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో జేఎమ్‌డీతో చర్చలు జరిగాయని, వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. మీటర్ రీడర్లకు 30 రోజులు పని కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి, నిర్ణయం అమలు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. అందువల్ల సమ్మెను విరమిస్తున్నామని ప్రకటించారు.

కరుణించని ఆర్థిక శాఖ

- ఉపాధికి నిధుల కోత 22 శాతం తక్కువ కేటాయింపులు
- పార్లమెంటరీ కమిటీ నివేదికలో వెల్లడి
- వేతన సమీక్షకు ప్యానెల్ పిలుపు



న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను ప్రతి బడ్జెట్‌లోనూ చిన్న చూపు చూస్తున్నది. ఈ సారి బడ్జెట్‌లోనూ ఇదే నిర్లక్ష్యపు తీరును ప్రదర్శించింది. ఎంజీఎన్ఆర్ఈజీఏపై ఆర్థిక శాఖ కనికరం చూపలేదు. ఈ పథకం కోసం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కోరిన దానికంటే చాలా తక్కువ నిధులను ఆర్థిక మంత్రిత్వ శాఖ కేటాయించింది. ఇటీవల లోక్‌సభలో సమర్పించిన పార్లమెంటరీ కమిటీ నివేదికలో ఇది వెల్లడైంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ ద్వారా గ్రామీణ ఉపాధి, వేతన రేట్లు, దానికి సంబంధించిన ఇతర విషయాలపై అంతర్దృష్టి పేరుతో గ్రామీణాభివృద్ధి శాఖ (డీఓఆర్డీ) ప్రారంభంలో రివైజ్డ్ ఎస్టిమేట్ (ఆర్ఈ) దశలో రూ. 1.1 లక్షల కోట్లు కోరినట్టు సమాచారం. అయితే, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కోరిన మొత్తాన్ని కాకుండా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ కేటాయింపులను కేవలం రూ.86,000 కోట్లకు సవరించింది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2023-24) ఎంజీఎన్ఆర్ఈజీఏ కేటాయింపులు రూ. 86,000 కోట్లకు సవరించబడ్డాయి. డీఎంకే సభ్యులు కనిమొళి అధ్యక్షత వహించిన కమిటీ.. ఎంజీఎన్ఆర్ఈజీఏ కింద హామీ ఇవ్వబడిన పనిదినాల సంఖ్యను 100 నుంచి 150కి పెంచాలనే డిమాండ్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే, వేతన సవరణకూ పార్లమెంటరీ ప్యానెల్ పిలుపునిచ్చింది.

VELJAN DENISON LIMITED

CIN: L29119TG1973PLC001670

Regd. Office: Plot No. 44, 4th Floor, HCL Towers, Begumpet, Hyderabad – 500 016

Phone: +91-40-2776 4546 Fax: +91-40-2776 5253

Web: www.veljan.in E-mail: info@veljan.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
	(ఆడిట్‌చేయనివి)					(ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3501.67	3389.40	3047.50	10094.78	9008.82	12057.74
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్ను, (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	760.27	632.99	539.65	2191.30	1825.93	2160.63
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	760.27	632.99	539.65	2191.30	1825.93	2160.63
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	563.32	469.34	387.72	1625.72	1360.86	1602.38
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	563.32	458.99	387.72	1615.37	1360.86	1602.38
ఈక్విటీ వాటా మూలధనం	225.00	225.00	225.00	225.00	225.00	225.00
గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి) రిజర్వులు	-	-	-	-	-	18518.38
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.ల్లో)						
1. బేసిక్ :	25.04	20.40	17.23	71.79	60.48	71.22
2. డైల్యూటెడ్ :	25.04	20.40	17.23	71.79	60.48	71.22

కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు: (రూ॥ లక్షలలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
	(ఆడిట్‌చేయనివి)					(ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3151.36	3104.51	2680.26	9082.48	8389.16	11064.40
పన్నుకు ముందు లాభం	716.58	584.25	437.95	1999.80	1642.42	1976.49
పన్ను తరువాత లాభం	531.23	432.23	322.73	1481.49	1214.06	1458.17

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2023తో త్రైమాసికం మరియు తొమ్మిది నెలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.veljan.in పై కూడాను అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
సం/- యు. శ్రీ క్రిష్ణ
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సిఇఓ
DIN: 008880274

ప్రదేశం: హైదరాబాద్
తేది: 08-02-2024

Union Bank of India (यूनियन बैंक ऑफ इंडिया)

అసెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ.
Mail id: ubin0556009@unionbankofindia.bank

సవరణ

నవ తెలంగాణ మరియు సౌత్ ఇండియా టైమ్స్‌లో 20.1.2024న ప్రచురించబడిన ప్రకటన, రుణగ్రహీత పేరు: శ్రీ చంద భాంద్రయ్య ఈ యాదుల్ ఆస్తి వివరాలు- ఐటెం నం:2: 209.75చ.గ.లు లేదా 175.37చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ ప్లాటు యొక్క మొత్తం భాగంకు బదులుగా 390చ.గ.లు లేదా 326.07చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ ప్లాటు యొక్క మొత్తం భాగంగా తప్పుగా ఆస్తి వివరాలను పేర్కొనుట జరిగింది.

దానిని దయచేసి పై పేర్కొన్నట్లుగా సరిచేసిన విషయాన్ని చదువుకోగలరు. మిగతా అంశాలలో మార్పులేదు.

తేది: 08.02.2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి.

ENGINEERING STAFF COLLEGE OF INDIA, HYDERABAD

Gachi Bowli, Hyderabad – 500 032

ESCI IEI

TENDER NOTICE

Sealed tenders are invited from registered Civil Contractor for Supply & Laying of 300mm dia SWG pipeline in ESCI premises. The ECV is Rs.25.47 Lakhs. Last Date to submit tenders is **16.02.2024 @ 03.00 PM.** For more details visit our website: **www.escihyd.org**

Place: Hyderabad
Date: 10/02/2024

Sd/-
Director, ESCI

SIGACHI LABORATORIES LIMITED

CIN : L24230TG1994PLC018786

REGD.OFFICE : S.No : 530 & 534, Bonthapally - 502 313. Gummadidala Mandal, Sangareddy District, Telangana.

Tel No. : 040 - 23204230 / 23204273, Website:www.sillab.com

Email : sigachilaboratories@yahoo.co.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిదినెలలకు		ముగిసిన సం
		31.12.2023 ఆడిట్‌చేయనివి	30.09.2023 ఆడిట్‌చేయనివి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.12.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	123.23	109.80	75.39	343.61	197.81	244.96
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల ఐటెంలకు ముందు)	105.33	15.67	58.71	212.83	147.03	173.24
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	105.33	15.67	58.71	212.83	147.03	173.24
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం)(మినహాయింపుగల ఐటెంల తరువాత)	88.50	2.18	36.91	166.09	110.56	131.00
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	191.81	81.26	101.81	475.55	122.97	99.17
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/-చొప్పున)	675.31	675.31	675.31	675.31	675.31	675.31
7	ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	2,342.90
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.)	1.31	0.03	0.55	2.46	1.64	1.94

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన 31.12.2023తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పైపేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం& తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.mesi.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.sillab.com నందు కూడా లభించును.

2) పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 09 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి & రికార్డుపై తీసుకోబడినవి.

By Order of the Board
for Sigachi Laboratories Limited
Sd/- T.R.Sekhar
Executive Director
DIN:02943146

Place : Hyderabad
Date : 09-02-2024

USHAKIRAN FINANCE LIMITED

CIN:L65923TG1986PLC006294

Regd.Office: 405, Raghava Ratna Towers, Chirag Ali Lane, Hyderabad - 500001. Tel No.: 040 - 23201073

Website:www.uflfinance.com, Email:ushakiranfinance@yahoo.co.in

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెల		ముగిసిన సంవత్సరం
		31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	12.82	12.89	12.02	40.01	35.47	40.26
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల ఐటెంలకు ముందు)	7.32	7.13	5.70	19.80	11.90	7.03
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	7.32	7.13	5.70	19.80	11.90	7.03
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	6.37	6.62	4.08	8.84	7.91	13.53
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం(కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	241.96	142.64	28.13	573.05	27.68	(69.23)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	254.45	254.45	254.45	254.45	254.45	254.45
7	ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	889.84
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.)	0.25	0.26	0.16	0.35	0.31	0.53

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన 31.12.2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిదినెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం & తొమ్మిదినెలలకు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.uflfinance.com) పై లభించును.

2. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 09 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి & రికార్డుపై తీసుకోబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For USHAKIRAN FINANCE LIMITED
సం/-
(టి.ఆర్.శేఖర్)
డైరెక్టర్
DIN:02943146

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-02-2024

MOLD-TEK TECHNOLOGIES LIMITED

Registered Office: Plot No. 700, Door No. 8-2-293/82/A/700, Road No. 36, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana.

CIN: L25200TG1985PLC005631. Ph No: 40300300, Fax No: 40300328. Email: ir@moldtekindia.com Website: www.moldtekgroup.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో (ఇపిఎస్ కొరకు మినహా))

వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
	31.12.2023 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2023 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.03.2023 (Audited)	31.12.2023 (Unaudited)	30.09.2023 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2023 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.03.2023 (Audited)
పూర్తి ఆదాయం	3784.75	3622.34	3687.56	10889.18	9556.93	13518.56	4206.83	4049.46	4111.62	12030.66	10553.05	14880.30
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	931.45	1089.73	1219.35	2860.46	2541.67	3861.43	937.96	1096.26	1226.30	2879.56	2557.20	3882.04
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	931.45	1089.73	1219.35	2860.46	2541.67	3861.43	937.96	1096.26	1226.30	2879.56	2557.20	3882.04
పన్ను తరువాత ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	694.74	806.58	914.01	2123.88	1901.28	2907.55	701.25	813.11	920.96	2142.83	1915.60	2926.75
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	690.31	640.64	1019.74	2125.16	2235.95	3163.33	697.37	649.25	1030.23	2145.73	2271.59	3201.62
ఈక్విటీ వాటా మూలధనం	567.82	567.82	564.85	567.82	564.85	564.85	567.82	567.82	564.85	567.82	564.85	564.85
వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ (రూ.5/- చొప్పున)												
ఎ) బేసిక్	2.45	2.84	3.24	7.48	6.73	10.29	2.47	2.87	3.26	7.55	6.78	10.36
బి) డైల్యూటెడ్	2.41	2.80	3.17	7.37	6.59	10.08	2.43	2.82	3.19	7.43	6.64	10.15

గమనికలు:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్& కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్& కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు ఇన్వెస్టర్ల కొరకు www.moldtekgroup.com, www.bseindia.com మరియు www.nseindia.com నందు అందుబాటులో ఉన్నాయి.

For Mold-Tek Technologies Limited
సం/- జె. లక్ష్మణరావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00649702

ప్రదేశం: హైదరాబాద్
తేది: 09-02-2024

Union Bank of India (यूनियन बैंक ऑफ इंडिया)

అసెట్ రికవరీ బ్రాంచి, 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ.
Mail id: ubin0556009@unionbankofindia.bank

(రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నం.54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది 15.11.2023 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత: (1) మెసర్స్ జీఎంఎల్ ఏరోస్పేస్ ప్రతినిధియైన దీని యజమానురాలు/ హామీదారు శ్రీమతి గుజ్జునూరి సరిత ను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు అనగా., రూ.1,05,75,774.28పై.లు (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల డెబ్బై నాలు మరియు ఇరువై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ& ఖర్చులతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.

రుణగ్రహీతలు మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలంచెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని 08.02.2024న స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యూనియన్ బ్యాంక్ ఇండియాకు 31.12.2023 నాటికి బకాయిగా రూ.1,06,49,336.83పై.లు (రూపాయలు ఒక కోటి ఆరు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఆరు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ& ఖర్చులతో చెల్లించుటకులోబడి ఉంటుంది.

సెక్యూర్డు అసెట్స్ విడిపించుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలకు రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ : మెసర్స్ జీఎంఎల్ ఏరోస్పేస్ ప్రతినిధియైన దీని యజమానురాలు శ్రీమతి గుజ్జునూరి సరితకు చెందిన 738.00చ.మీ.ల విస్తీర్ణంతో రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, నాదెర్‌గుల్ గ్రామం, ఐపి నాదర్‌గుల్ వద్దగల సర్వే నం.519, ప్లాట్ నం.7/4 వద్ద ఫ్యాక్టరీ ల్యాండ్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్రస్తుతమున్న 12.20ఎండబ్ల్యు రోడ్ ఎంఆర్3, దక్షిణం: ప్లాట్ నం.7/5, తూర్పు: ప్రస్తుతమున్న 12.20ఎండబ్ల్యురోడ్డు సిఆర్3, పడమర: ప్లాట్ నం.7/1.

చరాస్తి వివరణ: విడివిడిగా జతపరచబడిన మిషనరీలు కలిగియున్న షీట్.

క్ర.సం.	వివరణ	సరఫరాదారు	యూనిట్ రేటు	పరిమాణం
1	ఎల్ఎంఎల్ ప్రెసిషన్ స్లాంట్ బెడ్ సిఎన్‌సి లేత్ టిఐ 20	లోకేశ్ మిషన్స్	18.88	2
2	200మి.మీ.ల వ్యాసం హైడ్రాలిక్ 3 జావ్ హోలో చంక్	లోకేశ్ మిషన్స్	0.73	2
3	సాఫ్ట్ జావ్స్	లోకేశ్ మిషన్స్	0.018	2
4	చిప్ కన్వేయర్	లోకేశ్ మిషన్స్	1.003	2
5	మౌంటింగ్ బార్స్ కొరకు టూల్ బ్లాక్	లోకేశ్ మిషన్స్	0.354	2
6	చుంట్ సెంటర్ కొరకు రివాల్వింగ్ సెంటర్ ఎంటి4	లోకేశ్ మిషన్స్	0.0826	2
7	ఏసి యూనిట్	లోకేశ్ మిషన్స్	0.3776	2
8	సింగిల్ కలర్ (గ్రాఫిక్స్)	లోకేశ్ మిషన్స్	0.1416	2
9	మాన్యువల్ పల్స్ జెనరేటర్	లోకేశ్ మిషన్స్	0.2124	2
10	20కెవిఎ సర్వోల్టేజ్ స్టెబిలైజర్	లోకేశ్ మిషన్స్	0.59	2
11	ఎ2-6స్పిండిల్	లోకేశ్ మిషన్స్	0.531	2
12	7.5/11కెడబ్ల్యు స్పిండిల్ మోటర్	లోకేశ్ మిషన్స్	0.649	2
13	50మి.మీ.ల బార్ కెపాసిటీ కొరకు పిహెచ్‌సిఎస్ 1552 సిలిండర్5	లోకేశ్ మిషన్స్	0.649	2
14	6అ.ల 80మి.మీ.ల స్పిండిల్ బోర్ హెవీ డ్యూటీ లేత్ మిషన్	మార్ జ్యోతి మిషనరీ కార్పొరేషన్	0.9322	1
15	12" డాగ్ చక్	మార్ జ్యోతి మిషనరీ	0.0767	1
16	2హెచ్‌పి3పిహెచ్ 1440ఆర్‌పిఎం ఎలక్ట్రికల్ మోటర్	మార్ జ్యోతి మిషనరీ	0.0531	1
17	2" క్రింపింగ్ మిషన్	మార్ జ్యోతి మిషనరీ	1.947	1
18	7" బ్యాండ్ సా మిషన్	మార్ జ్యోతి మిషనరీ	0.531	1
19	25మి.మీ. డ్రిల్ మిషన్	మార్ జ్యోతి మిషనరీ	0.3363	1
20	1 హెచ్‌పి 1పిహెచ్ 1140ఆర్‌పిఎం ఎలక్ట్రిక్ మోటర్	కార్పొరేషన్	0.0413	1
21	1 హెచ్‌పి ఎయిర్ కంప్రెస్సర్	మార్ జ్యోతి మిషనరీ	0.1003	1
22	1 హెచ్‌పి 1పిహెచ్ 1140ఆర్‌పిఎం ఎలక్ట్రిక్ మోటర్	కార్పొరేషన్	0.04484	1
23	200ఆంప్స్ ఎఆర్‌సి వెల్డింగ్	మార్ జ్యోతి మిషనరీ	0.1711	1
24	8" బెంచ్ గ్రైండింగ్ మిషన్	మార్ జ్యోతి మిషనరీ	0.0413	1
25	4" బెంచ్ వైస్	మార్ జ్యోతి మిషనరీ	0.01888	1

తేది: 08.02.2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అసెట్ రికవరీ బ్రాంచి

GOLDEN CARPETS LTD

(CIN No. L17220TG1993PLC016672)

Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 9 నెలలకు	ముగిసిన 9 నెలలకు	ముగిసిన సంవత్సరం
	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	20.43	20.01	26.38	58.37	54.68	70.13
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు గల మరియు/ లేదా అసాధారణ ఐటంల కు ముందు)	(3.86)	(4.30)	0.59	(14.24)	(10.55)	(20.16)
పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(3.86)	(4.30)	0.59	(14.24)	(10.55)	(20.16)
పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(3.86)	(4.30)	0.59	(14.24)	(10.55)	(20.16)
కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(3.86)	(4.30)	0.59	(14.24)	(10.55)	(20.16)
ఈక్విటీ వాటా మూలధనం	649.02	649.02	649.02	649.02	649.02	649.02
గత సం॥లో ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						
వాటా ఒక్కింటికి రాబడులు (రూ.-/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
1. బేసిక్	(0.06)	(0.07)	0.01	(0.22)	(0.16)	(0.31)
2. డైల్యూటెడ్	(0.06)	(0.07)	0.01	(0.22)	(0.16)	(0.31)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం & అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం & అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: (https://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928)లో అందుబాటులో ఉంటాయి.

మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలు అనునవి ఐఎన్‌డి-ఏఎస్ రూల్స్/ఏఎస్ రూల్స్‌ను అనుసరించి లాభనష్టాల ఖాతాలో వర్తించునట్లుగా సర్దుబాటు చేయబడినది.

for Golden Carpets Ltd.
సం/-
శ్రీ క్రిష్ణ నాయక్
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 10 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: హైదరాబాద్

GSS Infotech Limited

Integrating People, Process and Technology

CIN: L72200TG2003PLC041860

Grd Floor, Wing-B, N heights, Plot No. 12, TSIIC Software Units Layout, Madhapur, Serilingampally, Hyderabad, Rangareddi, Telangana - 500 081, India. Phone:+040 44556600

Website: www.gssinfotech.com, E-mail : company.secretary@gssinfotech.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో షేర్ డేటా మినహా)

వివరాలు	కన్సాలిడేటెడ్					
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥నికి
	31.12.2023 Unaudited	30.09.2023 Unaudited	31.12.2022 Unaudited	31.12.2023 Unaudited	31.12.2022 Unaudited	31.03.2023 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1,918.76	2,072.26	2,572.02	6,057.73	8,989.59	11,438.60
మినహాయింపుగల ఐటెంలు మరియు పన్నుకు ముందు నికర లాభం/(నష్టం)	24.33	39.32	474.57	158.81	1,495.10	1,436.53
మినహాయింపుగల ఐటెంలు	-	-	(4.78)	-	(151.25)	(152.41)
మినహాయింపుగల ఐటెంలు మరియు పన్ను తరువాత నికర లాభం/(నష్టం)	6.29	2.23	438.04	45.52	1,545.13	1,485.29
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం)	(21.76)	262.75	712.83	206.27	2,872.80	2,814.57
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం						
గత సంవత్సరపు యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూషన్ రిజర్వు మినహాయించి)						
వాటా ఒక్కింటికి రాబడి/(నష్టం) (మినహాయింపుగల ఐటంలకు ముందు) (ముఖ విలువ వాటా ఒక్కొంటికి రూ.10/-)						
-బేసిక్	0.04	0.01	2.56	0.27	8.23	7.87
-డైల్యూటెడ్	0.03	0.01	2.20	0.23	7.06	6.75
వాటా ఒక్కింటికి రాబడి/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) (ముఖ విలువ వాటా ఒక్కొంటికి రూ.10/-)						
-బేసిక్	0.04	0.01	2.59	0.27	9.12	8.77
-డైల్యూటెడ్	0.03	0.01	2.22	0.23	7.83	7.53

కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఫలితాల ముఖ్యమైన సంఖ్యలు దిగువ విధంగా ఉన్నవి:

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥నికి
	31.12.2023 Unaudited	30.09.2023 Unaudited	31.12.2022 Unaudited	31.12.2023 Unaudited	31.12.2022 Unaudited	31.03.2023 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	256.45	279.55	405.30	859.39	1,370.26	1,835.60
పన్నుకు ముందు లాభం	24.61	42.17	141.23	132.26	461.52	621.69
పన్ను తరువాత లాభం	5.74	4.63	100.71	25.31	379.36	537.26
పూర్తి సమగ్ర ఆదాయం	5.74	4.63	100.71	25.31	379.36	540.70

గమనిక:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.gssinfotech.com) పై అందుబాటులో ఉంటాయి.

2) గత సంవత్సరం కొరకు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

for GSS Infotech Limited
Sd/-
A. Prabhakara Rao
The Chairman of Audit Committee
Director
DIN: 02263908

Place : Hyderabad
Date : February 09, 2024

గ్రూప్-1 వయోపరిమితి
46 ఏండ్లకు పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు వివరాలను వెల్లడించారు. ప్రజావాణిలో ధరణి, హౌసింగ్ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయనీ, ఐఏఎస్ అధికారులు అక్కడ దరఖాస్తులు స్వీకరిస్తున్నారనీ, మంత్రులు కూడా ప్రజల్ని కలిసి సమస్యలు తెలుసుకుంటున్నారని వివరించారు. తెలంగాణ అనేది ప్రజల భావోద్వేగమనీ, రాష్ట్రం సిద్ధించిన తొమ్మిదిన్నరేండ్ల తర్వాత విధ్వంసమైన స్వరాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సి వస్తున్నదని అన్నారు.

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష నేత రాకపోవడం విచారకరమనీ, 80 వేల పుస్తకాలు చదివిన మాజీ సీఎం కేసీఆర్ సభకు వచ్చి తన జ్ఞానాన్ని సలహాలు, సూచనల రూపంలో ఇస్తారని ఆశించామన్నారు. ఆయన రాకపోవడం శాసనసభను అవమానించడమేననీ, గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలను సరిచేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక వాహనాలకు 'టీజీ' అనే ఆంగ్ల అక్షరాలు ఉండాలని కేంద్ర ప్రభుత్వం చెబితే, తమపార్టీ అక్షరాలు కనిపించేలా 'టీఎస్' అని పెట్టి నిబంధనలు ఉల్లంఘించారని తెలిపారు. ప్రగతిభవన్, వాస్తుకోసం నూతన సచివాలయంను ఆగమేఘాల మీద నిర్మించుకున్నారనీ, తొమ్మిదిన్నరేండ్ల పాలనలో వరంగల్ కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని మాత్రం ఎందుకు పూర్తిచేయలేకపోయారని ప్రశ్నించారు. ప్రజాగాయకుడు గద్దర్‌ను ప్రగతి భవన్ గేటు బయట రోజంతా ఎండలో నిలబెట్టారని మండిపడ్డారు. ఆయన మరణిస్తే చివరిచూపు చూసేందుకు రాజసౌధం నుంచి కేసీఆర్ బయటకు రాలేదని నిష్ఠూరమాడారు. ప్రజల ఆస్తితో కట్టిన ప్రగతి భవన్‌లోకి ప్రజలను రానివ్వలేదనీ, ఉద్యమకారుల్ని చిన్నచూపు చూశారనీ, ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను కనీసం రెవెన్యూ గ్రామంగా కూడా చేయలేదనీ, తాము అధికారంలోకి వచ్చిన రోజు ఆ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా మారుస్తూ జీవోలు ఇచ్చామని వివరించారు. మరో ప్రజాకవి గూడ అంజయ్య చివరికోరికగా అప్పటి సీఎం కేసీఆర్‌ను చూడాలని కోరుకుంటే, ఆయన చనిపోయాక నివాళులు అర్పించేందుకు కూడా మనసురాలేదని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిగా తనను కలిసేందుకు వస్తే, వారిని అనుమానించి అవమానిస్తున్నారనీ, ప్రెస్ మీట్లు పెట్టి వారు వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. తన వద్దకు వచ్చే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యుల్ని బీఆర్ఎస్ అధిష్టానం అనుమానించాల్సిన అవసరం లేదనీ, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎవరు వచ్చినా తాము ఆహ్వానిస్తామని చెప్పారు. రూ.97,500 కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో 90వేల ఎకరాలకు కూడా నీళ్లు అందలేదన్నది వాస్తవమనీ, కృష్ణా ప్రాజెక్టులను తాము కేంద్రానికి అప్పగించలేదనీ, దీనిపై ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పట్లో కేంద్రమంత్రిగా ఉన్న కేసీఆర్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో అభ్యంతరం చెప్పకుండా, ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ హక్కులను కాపాడేందుకు తాము కొట్లాడుతుంటే కాళ్ల మధ్య కట్టెలు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ధర్నాలు చేయాల్సింది నల్లగొండలో కాదనీ, ప్రాజెక్టులు గుంజుకుంటానన్న ప్రధాని నరేంద్రమోడీ ఉండే ఢిల్లీ జంతర్‌మంతర్‌లో చేయాలని సూచించారు. ఈ విషయంలో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ అక్కడ ఆమరణ దీక్షలు చేస్తే, పోలీసులు దౌర్జన్యంగా వారిని తరలించకుండా తాము కాపలా ఉంటామనీ, ప్రాణాలు పోవుడో, ప్రాజెక్టులు వచ్చుడో అక్కడే తేల్చుకుందామని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై ఈనెల 12న అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చ ఉంటుందనీ, అది పూర్తయ్యాక 13వ తేదీ 119 మంది ఎమ్మెల్యేలు, 40 మంది ఎమ్మెల్సీలను ప్రభుత్వ ఖర్చుతో మేడిగడ్డకు తీసుకెళ్తామని చెప్పారు. చర్చకు, పర్యటనకు ప్రతిపక్షనేత కేసీఆర్ తప్పకుండా రావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కేసీఆర్ ఇంటికి పిలిచి పులుసు తినిపిస్తే, దాన్ని అలుసుగా తీసుకొని సరిగ్గా పోలింగ్ రోజు ఆయన నాగార్జునసాగర్‌ను ఏకే 47 తుపాకులతో ఆక్రమించుకుంటుంటే అప్పటి సీఎం కేసీఆర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరెత్తినప్పుడల్లా కృష్ణా జలాలు ముందుకు తెస్తున్నారనీ, ఈ డ్రామాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. ఏపీ సీఎంతో రాసుకు పూసుకు తిరిగి, పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఎందుకు చోద్యం చూశారని అడిగారు. ఇంద్రవెల్లి పోరాట యోధులకు నివాళిగా స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామనీ, అమరుల కుటుంబాలను వెతికి వారికి సొంతిండ్లు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షం ప్రజల కోసం పనిచేయాలనీ, కుయుక్తులు పన్నితే ఈ సారి అక్కడ కూడా ఉండకుండా నాంపల్లి దర్గా దగ్గర కూర్చోవాల్సి వస్తుందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధమనీ, కేటీఆర్‌ను సీఎం చేయాలని తనని కేసీఆర్ అడిగారని తెలంగాణ పర్యటనలో ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పారనీ, మీ పార్టీ అంతర్గత విషయాలకు కూడా మోడీని అనుమతి అడిగారంటే అర్థం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వరరెడ్డి, తన్నీరు హరీశ్‌రావు పలుమార్లు అడ్డుతగిలారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది.

అక్షరానికి మరణం లేదు

పుస్తక పఠనం జీవితాన్ని మారుస్తుంది చదువుతో ప్రశ్నించే గుణం అలవడుతుంది

- నిర్వీర్యమైన గ్రంథాలయాలను పునరుద్ధరించాలి
- 36 జాతీయ పుస్తక ప్రదర్శనలో వక్తలు


జాతీయ పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య

"అక్షరానికి మరణం లేదు. పుస్తక పఠనం వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందిస్తుంది. పుస్తకం ప్రశ్నించే గుణాన్ని నేర్పుతుంది. టాల్‌స్టాయ్ రాసిన చిన్న పుస్తకం గాంధీని మహాత్మాగాంధీగా తీర్చిదిద్దింది. 90పేజీల కమ్యూనిస్టు మ్యానిఫెస్టో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నది. ఈ రకంగా సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసే పుస్తకాన్ని బతికించాలి" అని పలువురు వక్తలు సూచించారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ కళాభారతి(ఎన్‌టీఆర్ స్టేడియం)లో కొలువుదీరిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శనను పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం మనిషిని పరిపూర్ణంగా మార్చే గొప్ప సాధనమని అన్నారు. ప్రతి ఒక్కరూ పఠనాన్ని తమ నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపు నిచ్చారు. అక్షరాలను, పాటలను జీవితంగా మలుచుకుని చివరి వరకు పాటుపడిన రవ్వా శ్రీహరి, గద్దర్ పేర్లను ఈ పుస్తక ప్రదర్శనలో పెట్టి సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకం అందరికి అందుబాటులో ఉన్నప్పుడే చదువు, జ్ఞానం విస్తరిస్తుందని అన్నారు. అయితే కేవలం వ్యక్తులు, సంస్థలతోనే ఇది సాధ్యం కాదని, ప్రభుత్వాలు కూడా సహాయ, సహకారాలు అందించాలని కోరారు. గత పదేండ్లుగా తెలంగాణలో గ్రంథాలయాలు నిర్వీర్యమయ్యాయనీ, వాటిని పునరుద్ధరించే బాధ్యతను కొత్త ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. సరైన నిధులు కేటాయించి, నియామకాలు చేపట్టడం ద్వారా వాటికి పూర్వ వైభవం తీసుకు రావాలని అన్నారు. ప్రజాపక్షం సంపాదకులు కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పుస్తకాలను కొనుగోలు చేసి అన్ని గ్రంథాలయాలకు అందించాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టు జహీరుద్దీన్ అలీఖాన్ లాంటి వారి పేర్లను ఈ ప్రదర్శనలోని వేదికలకు పెట్టడం హర్షణీయమన్నారు. నవతెలంగాణ ఎడిటర్ ఆర్. సుధా భాస్కర్ మాట్లాడుతూ చదువుతో జ్ఞానం పెరుగుతుందనీ, తద్వారా ప్రశ్నించే గుణం అందరికి అలవడుతుందని అన్నారు.

ప్రశ్నను జీర్ణించుకోలేని ప్రభుత్వాలు నిర్బంధాలను పెంచుతాయనీ, ఈ వేదిక మీదున్న ఒకరు బాధితులని మిగిలిన వారిపై కూడా రావచ్చని చెప్పారు. వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పెరిగి, అరచేతిలో ప్రపంచం కనిపిస్తున్నా ప్రజల్లో పుస్తక పఠనం తగ్గక పోవడం గొప్ప పరిణామమన్నారు. ఇటీవల కోల్‌కత్తాలో 14 రోజుల పాటు జరిగిన పుస్తక ప్రదర్శనను 29 లక్షల మంది సందర్శించడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. సభాధ్యక్షులు జూలూరు గౌరి శంకర్ మాట్లాడుతూ గత 35 ఏండ్లుగా కాలాతీతంగా వస్తున్న మార్పులను తట్టుకుంటూ ఎంతో మంది కొత్త రచయితలను, రచనలను, పాఠకులకు ఈ పుస్తక ప్రదర్శన పరిచయం చేసిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, హైదరాబాద్ బుక్ ఫెయిర్ వ్యవస్థాపకులు రాజేశ్వర్ రావు, కార్యదర్శి ఆర్.వాసు, గద్దర్ కూతురు వెన్నెల, బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను సందర్శించిన మంత్రి జూపల్లి

తెలంగాణ కళాభారతిలో కొలువు దీరిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శనను సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి సకల రుగ్మతలకు విరుగుడు పుస్తకమేనని అన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నాడనీ, వాటినుంచి పుస్తక పఠనం స్వాంతన చేకూరుస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరు పుస్తకాలను తమ నేస్తాలుగా మలుచుకోవాలని ఆయన సూచించారు.

పోరాడి విజయం సాధించిన ఆశా వర్కర్లు.

- నిర్దిష్టమైన హామీలు ఇచ్చిన ఆరోగ్యశాఖ కమిషనర్ కర్నన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నాలు నిర్వహించాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా హైదరాబాద్ సెంట్రల్, సౌత్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠి ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రతినిధులు వైద్యారోగ్యశాఖ కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేసి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కర్నన్ ఆశాలకు పలు హామీలిచ్చినట్టు యూనియన్ నాయకులు తెలిపారు. డిసెంబర్ ,జనవరి రెండు నెలల పారితోషికాలు వారం రోజుల్లో ఆశాల అకౌంట్లో వేస్తామని తెలియజేశారు. యాక్సిడెంట్ అయినా లేదా సాధారణంగా మరణించినా, ఏ విధంగా మరణించినా రూ.50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని చెప్పారు. దహన సంస్కారాలు మట్టి ఖర్చుల కోసం రూ.50 వేలు ఇస్తామని చెప్పారు. అభయహస్తం, మహాలక్ష్మి, గ్యాస్ సిలిండర్ తదితర సర్వేలు చేయాల్సిన అవసరం లేదనీ, చేయొద్దని చెప్పారు. అవసరమైన రిజిస్టర్స్ ప్రింట్ చేసి సరఫరా చేస్తామని తెలిపారు. రిటైర్మెంట్ వయసు, వయస్సుతో పాటు బెనిఫిట్స్ కూడా ఫైనల్ చేస్తామని హామీ ఇచ్చారు. ఫిక్స్ వేతనం, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో వెయిటేజ్ మార్కులు, జాబ్ చార్ట్ తదితర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయనున్నట్టు కర్ణన్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కవిత, ఏ.హేమలత, రాష్ట్ర నాయకులు హైదరాబాద్ సౌత్ ఎం.మీనా, కల్పన. రంగారెడ్డి జిల్లా సునీత, లలిత, హైదరాబాద్ సెంట్రల్ యాదమ్మ అనిత మేడ్చల్ ఎం.రేవతి, సీఐటీయూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 ఫలితాలు విడుదల

- జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించిన టీఎస్‌పీఎస్సీ
- 7,26,837 మంది ఎంపిక
- త్వరలో మెరిట్ జాబితా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 రాతపరీక్షలకు సంబంధించిన ఫలితాలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించామని తెలిపారు. గతేడాది జూలై ఒకటిన గ్రూప్-4 పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. పేపర్-1కు 7,62,872 (80 శాతం) మంది, పేపర్-2కు 7,61,198 (80 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. 7,26,837 మందిని జనరల్ ర్యాంకింగ్ జాబితాలో ఎంపిక చేశామని వివరించారు. త్వరలో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని తెలిపారు. త్వరలోనే మెరిట్ జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు.అభ్యర్థులు ఫలితాల కోసంhttp://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచిం చారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022, డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

పీవీకీ భారతరత్న రావడంలోకేసీఆర్ కృషి గొప్పది

- మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కుర్మాచలం

నవతెలంగాణ-హైదరాబాద్

మాజీ దేశ ప్రధాని, దివంగత పీవీ నరసింహరావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ అనిల్ కుర్మాచలం హర్షం వ్యక్తం చేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషాకోవిదుడు, ఆర్థిక సంస్కరణల సృష్టికర్త అన్నింటికి మించి తెలంగాణ బిడ్డ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు చెప్పారు. పీవీకి భారతరత్న రావడంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి గొప్పదని అభినందించారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల ద్వారా పీవీకి కేసీఆర్ సర్కారు ఘననివాళిని అర్పించిందని గుర్తు చేశారు. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పెన్షన్ వర్తింపజేయాలి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి



నవతెలంగాణ- అంబర్‌పేట

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పెన్షన్‌దారులందరికీ పింఛన్ వర్తింపజేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బర్కత్‌పురాలోని ఈపీఎఫ్ కార్యాలయం ముందు టీఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు బర్కత్‌పురా ఈపీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎగ్జెంప్టెడ్, అన్ ఎగ్జెంప్టెడ్ అనే భేదం లేకుండా పెన్షన్‌దారులందరికీ పెన్షన్లు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు. కోర్టులపై నమ్మకం కూడా లేకుండా చేస్తున్నారని.. సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌ను అధిగమించిన గ్లోబల్ వార్మింగ్

- ప్రప్రథమంగా ఏడాది పొడవునా ఇదే పరిస్థితి

బ్రస్సెల్స్ : మొట్టమొదటిసారిగా, గ్లోబల్ వార్మింగ్ ఏడాది పొడవునా 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటిపోయిందని వాతావరణ నిపుణులు శుక్రవారం తెలిపారు. వాతావరణ మార్పులకు సంబంధించి అధ్వాన్న ప్రభావాలను నివారించాలంటే ఉష్ణోగ్రతను 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు పరిమితం చేయాల్సిన అవసరం వుందంటూ శాస్త్రవేత్తలు ఎన్నాళ్లనుండో చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్ 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌ను దాటి 2 డిగ్రీలకు చేరుకుంటే మరింత ఉధృతంగా వడగాలులు, సముద్ర మట్టాలు పెరగడం, వన్యప్రాణి నష్టం వంటి ముప్పులు అధికమవుతాయని 2018లో విడుదలైన ఐక్యరాజ్య సమితి నివేదిక హెచ్చరించింది. యురోపియన్ యూనియన్‌కి చెందిన కొపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్ తాజాగా కొత్త డేటా వెలువరించింది. గ్లోబల్ వార్మింగ్‌ను కట్టడి చేయాలన్న లక్ష్యానికి కట్టుబడి వుంటామంటూ ప్రపంచ నేతలు హామీ ఇచ్చిన 2015 నాటి పారిస్ ఒప్పంద ఉల్లంఘన గురించి ఆ డేటా మాట్లాడలేదు. కానీ సుదీర్ఘకాలంలో ఇది ప్రపంచాన్ని మరింత సన్నిహితం చేస్తుందని వ్యాఖ్యానించింది. భూగోళం మరింత వేడెక్కకుండా నివారించాలంటే కాలుష్యకారక వాయువులను సత్వరం తగ్గించడమొక్కటే ఏకైక మార్గమని కొపర్నికస్ డిప్యూటీ డైరెక్టర్ సమంతా బర్గెస్ తెలిపారు. వార్షిక సగటు 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ అధిగమించడం ఇక్కడ ప్రధానమైన అంశమని రాయల్ మెటీరియోలాజికల్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొఫెసర్ లిజ్ బెంట్లీ పేర్కొన్నారు. 'తప్పుడు దిశగా ఇది మరొక అడుగు. మనమేం చేయాలనేది మనం తెలుసుకుని వుండాలి." అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అభిప్రాయంతో ప్రపంచ మెటీరియోలాజికల్ ఆర్గనైజేషన్ చీఫ్ సాలో కూడా ఏకీభవించారు. ఈ ప్రభావంతో ఉత్తర అమెరికా, యూరప్‌ల్లో మరింతగా శీతల తుపానుల ముప్పు పెరుగుతుందన్నారు. 'ఏదైతే మన కళ్ళ ముందు కనిపిస్తోందో ఆ ధోరణి చాలా స్పష్టంగా వుంది. ఆందోళనకరంగా వుంది" అని ఆమె అన్నారు.

ఆర్టీసీకి మహాలక్ష్మి

ఉచితంతో గణనీయంగా పెరిగిన ప్రయాణీకులు

- జీరో టిక్కెట్‌తో ఆర్టీసీ ఆదాయంలోనూ పెరుగుదల
- ఖమ్మం రీజియన్‌కు గతం కంటే రెట్టింపు ఆదాయం
- మిగతా చోట్లా అదే ఆదరణ



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఉచిత బస్సు ప్రయాణం మహిళలతోపాటు టీఎస్ ఆర్టీసీకి సైతం వరంలా మారింది. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభానికి ముందు తరువాత చూస్తే ఆర్టీసీకి రెట్టింపు స్థాయిలో ఆక్యుపెన్సీ రేషియో పెరిగింది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన అధికారంలోకి వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకంలో ఒక్కటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఉచిత ప్రయాణంతో ఆర్టీసీకి కూడా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం మహిళలకు సున్నా టిక్కెట్ ఇస్తోంది. దీని ప్రకారం ఎంతమంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారో దానికి అనుగుణంగా ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీకి ఆ మొత్తాన్ని చెల్లించేలా ఈ పథకాన్ని రూపొందించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకానికి విశేష స్పందన లభిస్తోందని పలువురు తెలిపారు. తొలుత ఈ పథకంపై విమర్శలు వచ్చినా.. పురుష ప్రయాణికులు కొంతమేర ఇబ్బంది పడినా.. ముఖ్యంగా ఆటో డ్రైవర్ల రోజువారీ ఆదాయానికి గండిపడినా.. సోషల్ మీడియాలో రకరకాల విమర్శనాత్మక వీడియోలు వెలువడినా.. ప్రభుత్వం మాత్రం ఈ పథకం విషయంలో వెనక్కి తగ్గలేదు. ఆటో కార్మికులు, యూనియన్‌లు ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారికి సైతం రూ.12వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొగ్గు చూపింది. ఈ పథకంతో ఆర్టీసీ ప్రయాణికుల సంఖ్య పెరిగిన దృష్ట్యా సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలనే డిమాండ్లు సైతం ముందుకొచ్చాయి. అంతేకాక బస్సుల వైపు నుంచి కూడా అవరోధాలు ఏర్పడ్డాయి. వీటన్నింటినీ అధిగమిస్తూ మహిళల ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోంది. అయితే, ఈ స్కీం ఉద్దేశాన్ని తెలుసుకొని స్వతహాగా చాలామంది ఆర్థికంగా ఉన్న మహిళలు ఉచిత ప్రయాణానికి దూరంగా ఉంటున్నారు.

పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తున్నారు. గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుని ప్రయాణించేలా నిబంధనల్లో మార్పు తెచ్చారు. ఎవరైనా జీరో టికెట్ తీసుకోకుండా బస్సులో ప్రయాణిస్తే రూ. 500 వరకు జరిమానా విధించేలా రూల్స్‌లో మార్పు తెచ్చారు. మహిళా సాధికారత పెంపుదలకు ఈ పథకం ఎంతగానో ఉపకరిస్తుందని మహిళా సంఘాలు అంటున్నాయి. నిరుపేదలు, మధ్యతరగతి మహిళలు అత్యధికంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్టు ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి.

ఉచితంతో పెరిగిన ప్రయాణం..

రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో దాదాపు అన్ని రీజియన్లలోనూ ఆదాయం భారీగా పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఫిబ్రవరి ఆరు వరకు దాదాపు 15 కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఖమ్మం, మధిర, సత్తుపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు మొత్తం ఏడు ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. సుమారు వెయ్యి బస్సుల వరకు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. ఉచిత ప్రయాణానికి ముందు అక్టోబర్, నవంబర్ నెలల్లో సగటున ఒక్కో నెల 35 లక్షల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగించారు. ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చాక డిసెంబర్ 9 నుంచి జనవరి 26వ తేదీ వరకు దాదాపు 48 రోజుల్లో మొత్తం రీజియన్ పరిధిలో 88 లక్షల మందికి పైగా ప్రయాణీకులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం గమనార్హం. గతంలో 61 రోజుల్లో 71.62 లక్షల మంది ప్రయాణిస్తే.. ఉచిత పథకంతో కేవలం 48 రోజుల్లోనే 88.21 లక్షల మంది ప్రయాణించారు. గడిచిన 48 రోజుల్లో 46.24 లక్షల మంది మహిళా ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణం చేస్తే.. 41.97 లక్షల మంది పురుషులు రాకపోకలు సాగించారు. పురుషుల కంటే మహిళలు దాదాపు 5 లక్షల వరకు ప్రయాణం సాగించారు.

ఆక్యుపెన్సీతో పాటు ఆదాయం..

ఉచితంతో మహిళా ఆక్యుపెన్సీ రేషియో పెరగడంతో ఆర్టీసీకి ప్రభుత్వం వైపు నుంచి ఆదాయం కూడా భారీగా పెరిగింది. కొందరు మహిళలు దాదాపు రెండు నెలలుగా రాష్ట్రంలోని అన్ని పుణ్యక్షేత్రాలు, సందర్శనీయ స్థలాలకు వెళ్తున్నారు. లగ్జరీ, సూపర్ లగ్జరీ, రాజధాని వంటి బస్సుల్లో ప్రయాణించే వారు సైతం ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణిస్తుండటంతో ఈ బస్సులకు వచ్చే ఆదాయం భారీగా పెరుగుతోందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ఏడు ఆర్టీసీ డిపోల్లో కేవలం మధిర భద్రాచలం తప్ప మిగిలిన ఐదు డిపోల పరిధిలోనూ పురుషుల కన్నా మహిళలే అధికంగా ప్రయాణించారు. గతంలో 61 రోజుల్లో మొత్తం ప్రయాణికుల నుంచి రూ.60 కోట్ల ఆదాయం వస్తే.. ఇప్పుడు 48 రోజుల్లో కేవలం పురుష ప్రయాణికుల నుంచి రూ.62 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. ప్రభుత్వం వైపు నుంచి ఉచిత ప్రయాణికుల ద్వారా వచ్చే ఆదాయం అదనం.

తీర్థ యాత్రలు చేస్తున్నా..



మేము గతంలో ఎప్పుడూ తిరగని పుణ్యక్షేత్రాలను ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇప్పుడు దర్శించుకోగలుగుతున్నాం. ఇంతకుముందు ఎటైనా వెళ్లాలంటే నేను, ముగ్గురు పిల్లలు, నా భర్తకు.. మొత్తం ఐదుగురికి చార్జీలు భరించాల్సి వచ్చేది. ఇప్పుడు ముగ్గురం ఉచితంగా ప్రయాణిస్తున్నాం. ఎక్కడికి వెళ్లాలన్నా బస్సుల్లోనే ప్రయాణిస్తున్నాం. బస్సుల్లో ప్రయాణం వల్ల మహిళలకు సేఫ్టీ కూడా ఉంటుంది. మాతోపాటు మా బాబు, భర్త కూడా బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఎప్పటికీ ఈ పథకాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహిళలందరి తరపున కోరుతున్నాను.

- కళ్యాణి, భువనగిరి



అన్నదాత కన్నెర్ర

- వ్యవసాయ విధానాలపై స్పెయిన్‌లో భగ్గుమన్న రైతాంగం
- నాల్గవ రోజు ట్రాక్టర్లతో రోడ్ల దిగ్బంధనం

మాడ్రిడ్: యూరోపియన్ యూనియన్ అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా, తీవ్ర కరువు బారిన పడిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరుతూ స్పెయిన్‌లో రైతులు ఉద్యమించారు. వీరి ఆందోళన శుక్రవారం నాలుగో రోజుకు చేరుకుంది. వేలాది మంది రైతులు ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించారు. ఇంకొందరు కాలి నడకన ప్రధాన నగర కేంద్రాలకు చేరుకుని తమ నిరసన తెలియజేస్తున్నారు. బార్సిలోనా, జరాగోజా, కెటాలినా తదితర ప్రాంతాల్లో వేలాది ట్రాక్టర్లతో రైతులు జాతీయ రహదారులపై అడ్డంగా నిలిపి వాహనాల రాకపోకలను స్తంభింపజేశారు. విపరీతంగా పెరిగిపోయిన వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను తగ్గించాలని, పర్యావరణ అనుకూల విధానాల పేరుతో పురుగు మందులు, ఇతర రసాయనిక ఎరువుల వాడకంపై పెట్టిన ఆంక్షలు సడలించాలని, తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతాంగానికి పరిహారం చెల్లించాలని వారు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టడంతో రైతు సంఘాలు ఈ నిరసనలకు పిలుపునిచ్చాయి. వచ్చే వారం కూడా ఈ నిరసనలు కొనసాగనున్నాయి. ఈ నెల21న దేశ రాజధాని మాడ్రిడ్‌లో మహా ర్యాలీ నిర్వహణకు రైతులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఆందోళనల నేపథ్యంలో స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంఛెజ్ గురువారం పార్లమెంటులో మాట్లాడుతూ, రైతులను ఆదుకుంటామని, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను యూరోపియన్ యూనియన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. లక్షా 40వేల మంది రైతులకు కరువు పరిహారంగా 27 కోట్ల యూరోలను విడుదలజేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి ప్రకటించారు. ఇదే తరహా ఆందోళనలు గ్రీస్, ఫ్రాన్స్, పోలండ్ వంటి ఇతర యూరపు దేశాల్లో ఇటీవల తలెత్తిన సంగతి తెలిసిందే.

యుద్ధాన్ని విస్తరించే ఆలోచనే లేదు

- స్పష్టం చేసిన పుతిన్



మాస్కో : రష్యా తన ప్రయోజనాల కోసమే పోరాడుతుంది తప్ప, ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధాన్ని పోలెండ్, లాత్వియా వంటి ఇతర దేశాలకు విస్తరించాలన్న ఆసక్తి, ఆలోచన రెండూ లేవని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ఆరంభమైన తర్వాత మొదటగా అమెరికన్ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. రష్యాకు వ్యూహాత్మక ఓటమిని కలిగించడం సాధ్యం కాదన్న విషయాన్ని పశ్చిమ దేశాల నేతలు గ్రహించాలని అన్నారు. నాటో సభ్య దేశమైన పోలెండ్‌కు రష్యా బలగాలను పంపిస్తారా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, పోలెండ్, రష్యాపై దాడి చేసినప్పుడు మాత్రమే అది జరుగుతుందని స్పష్టం చేశారు. సాధారణ పరిస్థితుల్లో అయితే పోలెండ్, లాత్వియా లేదా మరో చోటకైనా రష్యా బలగాలను పంపించాలనుకోవడం లేదు. అయినా ఎందుకు పంపించాలి? అలాంటి ఆసక్తి కూడా తమకు లేదని చెప్పారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి తాము వ్యతిరేకం కాదని చెప్పారు.

ప్రపంచ గమనం

ఉక్రెయిన్ సైన్యాధ్యక్షుడికి ఉద్వాసన : నూతన సైన్యాధ్యక్షుడి నియామకం





కీవ్ : ఇప్పటి దాకా రష్యాతో యుద్ధాన్ని నడిపిన ఉక్రెయిన్ సైనిక దళాల అధినేత జనరల్ వలేరి జాలుజ్నీకి గురువారం ఉద్వాసన జరిగింది. గత కొన్ని రోజులుగా ఈ విషయంపైన ఉక్రెయిన్‌లోను, ఉక్రెయిన్‌కు మద్దతునిస్తున్న అమెరికాలోను చాలా చర్చ జరిగింది. ఈ ఉద్వాసన గురించి ఉక్రెయిన్ రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ ఫేస్‌బుక్‌లో ప్రకటించాడు. అయన రష్యాతో వీరోచితంగా పోరాటాన్ని నడిపినప్పటికీ కాలక్రమంలో యుద్ధ స్వభావం ఒకేలా ఉండదని, 2022, 2023, 2024లలో యుద్ధానికి కావలసిన అవసరాలు వేరువేరుగా ఉన్నాయని ఉక్రెయిన్ రక్షణ మంత్రి అన్నాడు. అటువంటి అవసరాలను తీర్చగలిగేందుకే సైనిక దళాల అధిపతిని మార్చాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని ఆయన చెప్పారు.

జాలుజ్నీని పదవి నుంచి తొలగిస్తారని జనవరి నుంచి సైనిక, రాజకీయ వర్గాలలో పుకార్లు ఉన్నాయి. ఈ విషయం గురించి అమెరికా అధ్యక్ష భవనానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలియజేశాడని, అందుకు అమెరికా అధ్యక్షుడు అంగీకరించాడని గత శుక్రవారం వాషింగ్టన్ పోస్టు రాసింది. జాలుజ్నీని వదిలివేసి, తొలగించదలుచుకుంటే తన క్యాబినెట్ మంత్రులను తొలగించుకోవాలని మాజీ అధ్యక్షుడు ప్యోటర్ పొరొషెంకో బుధవారం ఉక్రెయిన్ పార్లమెంట్‌లో చేసిన ప్రసంగంలో చెప్పాడు. 2023వేసవిలో పెద్ద ఎత్తున రష్యాపైన చేసిన యుద్ధంలో ఉక్రెయిన్ తన లక్ష్యాలను సాధించలేకపోగా, ఒక లక్ష మంది సైన్యాన్ని, పశ్చిమ దేశాలు సరఫరా చేసిన ఆయుధాలను, వేలాది సాయుధ శకటాలను కోల్పోయింది. అప్పటి నుంచి ఉక్రెయిన్ భవిత ఓటమి అంచున వేళాడుతోంది.

ఉక్రెయిన్ సైన్యాధ్యక్షుడిగా జాలుజ్నీకి ఉద్వాసన పలికిన తరువాత అలెగ్జాండర్ సిరస్కీని గురువారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ నియమించాడు. సిరస్కీ అత్యంత అనుభవజ్ఞుడైన సైన్యాధికారి అనీ, 2022లో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ని రక్షించటంలోను, ఖర్ కోవ్ యుద్ధంలోను ఆయన తన ప్రతిభను చాటాడని జెలెన్ స్కీ కొనియాడాడు. ఉక్రెయిన్ సైన్యాధ్యక్షుడిగా సిరస్కీని ఎంచుకోవటం ఆశ్చర్యకరంగా ఉంది. పదాతి దళ కమాండర్‌గా బాక్‌ముత్‌ను రక్షించటంలోను, ఆ తరువాత 2023లో ఆ పట్టణాన్ని తిరిగి కైవశం చేసుకోవటంలోను సిర్ స్కీ ఘోరంగా విఫలమయ్యాడు. అలాగే అంతకు ముందు డోనెస్క్, లుగాన్ స్కల మధ్యలో ఉన్న వ్యూహాత్మక పట్టణమైన దెబాల్ట్‌సెవో నుంచి ఉపసంహరించుకోవటంలో ఆయనది ప్రధాన పాత్ర.

జాలుజ్నీ రాజకీయంగా తనకు ప్రత్యర్థిగా మారే అవకాశం ఉన్నదనే కారణంచేతనే జెలెన్ స్కీ ఆయనకి ఉద్వాసన పలికాడని చాలామంది భావిస్తున్నారు. ఉక్రెయిన్ ప్రజలు జాలుజ్నీని చాలా గౌరవిస్తారు. ఈ విషయాన్ని పశ్చిమ దేశాల మీడియా ప్రముఖంగా రాసింది. పశ్చిమ ఉక్రెయిన్ లో జన్మించిన జాలుజ్నీ లాగా కాకుండా సిరస్కీ వ్లాడీమీర్ ప్రాంతంలో పుట్టిన రష్యన్. సిరస్కీ సోవియట్ పదాతి దళంలో సైనికాధికారిగా పనిచేసి 1991లో సోవియట్ యూనియన్ నుంచి వేరుపడిన ఉక్రెయిన్ లో స్థిరపడ్డాడు.

ఆఫ్రికా పట్ల పశ్చిమ దేశాల, రష్యా వైఖరులు

'మౌలికంగా వేరువేరు' : రష్యా

మాస్కో: ఆఫ్రికా దేశాలతో సంబంధాల విషయంలో రష్యాకు, పశ్చిమ దేశాలకు మౌలికంగా తేడా ఉందని, రష్యా సదరు దేశాలను విడదీసి చూడదని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జకరోవా అన్నది. ఆఫ్రికా దేశాలతో ఆర్థిక, వాణిజ్య, పెట్టుబడుల సహకారంవంటి వివిధ రంగాలలో రష్యా క్రియాశీలంగా పనిచేస్తున్నదని గురువారం ఆమె ఒక పత్రికా సమావేశంలో వెల్లడించింది.

శాసనసభలో భట్టి.. మండలిలో దుద్దిళ్ల..

నేడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్...

- ముహూర్తం మధ్యాహ్నం 12 గంటలు
- మొత్తం రూ.2.72 కోట్లతో పద్దు...?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ఉభయ సభల్లో పద్దును ప్రవేశపెట్టనున్నారు. శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మండలిలో శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పద్దును ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌కు ఆమోదముద్ర వేసేందుకు వీలుగా శనివారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం అసెంబ్లీలో సమావేశం కానుంది.

రేవంత్ సర్కార్ కొలువుదీరిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన సంగతి విదితమే. ఆ సందర్భంగా తమ ప్రభుత్వం గొప్పలకు పోదనీ, తద్వారా తిప్పలు తెచ్చుకోదని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారు. అందువల్ల గతంలో మాదిరిగా కాకుండా తాము రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు, వాస్తవ రాబడుల ఆధారంగానే బడ్జెట్‌ను రూపొందిస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సైతం చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేసీఆర్ సర్కార్... గతేడాది చివరిసారిగా రూ.2.90 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ కంటే తక్కువగా ఈసారి పద్దు ఉంటుందని అందరూ భావిస్తున్నారు. అందువల్ల ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రూ.2.72 లక్షల కోట్లుగా ఉండొచ్చని ఆర్థికశాఖకు చెందిన ఓ అధికారి అంచనా వేశారు. పద్దు అంతకంటే ఎక్కువగా ఉంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ సర్కారుకు పెద్దగా తేడా ఉండబోదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో పదేండ్ల తర్వాత తాము ప్రవేశపెడుతున్న బడ్జెట్ కాబట్టి... కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు, కొలువుల భర్తీ, రైతు బంధు తదితర హామీల అమలే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించారు.

ఎస్‌సీఈఆర్టీలో ఉపాధ్యాయుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నేడు నోటిఫికేషన్ విడుదల

- దరఖాస్తుల సమర్పణకు తుది గడువు 17
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ)లో డిప్యూటేషన్, ఓడీ విధానంపై పనిచేసేందుకు అర్హులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల నుంచి పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. శనివారం నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు డిప్యూటేషన్, ఓడీ పద్ధతిలో పనిచేసేందుకు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 17 వరకు ఉందని తెలిపారు. పదేండ్ల అనుభవం ఉన్న వారే దరఖాస్తు చేసేందుకు అర్హులని స్పష్టం చేశారు. వారి డిప్యూటేషన్ రెండేండ్లు ఉంటుందని వివరించారు. దరఖాస్తుదారులు ఏదైనా సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేట్ చదవడంతోపాటు ఎంఈడీ పూర్తి చేసి ఉండాలని కోరారు. వచ్చేనెల ఒకటో తేదీ నాటికి 58 ఏండ్లు నిండి ఉండొద్దని తెలిపారు. అభ్యర్థులు 1966, మార్చి ఒకటి తర్వాత జన్మించి ఉండాలని సూచించారు. https://schooledu.telangana.gov.in/ISMS వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయాలని కోరారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన విద్యార్హతల వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామనీ, వాటిని పరిశీలించేందుకు డీఈవోలకు లాగిన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. నేరుగా దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఎస్‌సీఈఆర్టీలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు, ఓడీలను ఇటీవల విద్యాశాఖ రద్దు చేసిన విషయం తెలిసిందే.

ఉపాధ్యాయ సమస్యల కోసం సంఘాన్ని పటిష్టం చేయాలి

పీఆర్టీయూటీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యారంగ సమస్యల కోసం నిరంతరం ఉద్యమాలు చేపడుతున్నామనీ, ఎన్నో సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. శుక్రవారం పీఆర్టీయూటీఎస్ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘానికి విశిష్ట సేవలందించిన గానూతుల వెంకట్‌రెడ్డి, జాలి మహేందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఎలాంటి సౌకర్యాల్లేని రోజుల్లో సామల యాదగిరి ఈ సంఘాన్ని స్థాపించారని గుర్తు చేశారు. పెన్షన్ మొదలుకుని మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులతోపాటు అదనంగా ఐదు క్యాజువల్ సెలవులు, 010 పద్దు కింద వేతనాలు, ఏకీకృత సర్వీసు నిబంధనలు, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ల పోస్టులను మంజూరు చేయించామని చెప్పారు. 40 జీవో ద్వారా ప్రధానోపాధ్యాయులకు అధికారాలు వంటి ఎన్నో జీవోలను సాధించామని వివరించారు. పీఆర్సీల సాధనలో కీలకభూమిక పోషించామన్నారు. గత పీఆర్సీలో 30 శాతం ఫిట్‌మెంట్, ఉద్యోగ విరమణ వయస్సును 61 ఏండ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో కృషి చేశామని చెప్పారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

24 నుంచి టీసీసీ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 24 నుంచి 27 వరకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు డ్రాయింగ్ (లోయర్ గ్రేడ్) విద్యార్థులకు పరీక్షలుంటాయని వివరించారు. ఈనెల 24 నుంచి 27 వరకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు డ్రాయింగ్ (హయ్యర్ గ్రేడ్) విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (లోయర్‌గ్రేడ్) విద్యార్థులకు ఈనెల 25న పరీక్షలుంటాయని పేర్కొన్నారు. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (హయ్యర్ గ్రేడ్) విద్యార్థులకు 26,27 తేదీల్లో పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు షషష.ఎంవ్‌వశ్రీఖఅస్త్రుఖఱ.శీతీస్త్ర వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలకు కాంట్రాక్టు లెక్చరర్ల ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ ఇంటర్మీడియెట్ నాట్ రెగ్యులరైజ్డ్ కాంట్రాక్టు ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం నాయకులు అనిల్, ఎ రవిశంకర్, ఆర్ ప్రవీణ్‌కుమార్, ఉమామహేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం చేసిన మోసం వల్లే కాంట్రాక్టు ఉద్యోగులుగా మిగిలిపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు వేతనాలు ఆగలేదని తెలిపారు. వేతనాల కోసం ఎవరినీ ఆశ్రయించలేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తమకు సక్రమంగానే వేతనాలు వస్తున్నాయని వివరించారు. హరీశ్‌రావు కావాలనే ప్రభుత్వానికి తమపై వ్యతిరేక భావం ఏర్పడేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.

మోడీ ప్రభుత్వం.. కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలి

16న గ్రామీణ బంద్‌కు టీజీఎస్ మద్దతు

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ ప్రభుత్వం..కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరగనున్న గ్రామీణ బంద్‌కు గిరిజన సంఘం మద్దతు తెలుపుతున్నదని ప్రకటించారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం మోడీ సర్కారు కాలరాస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వారికి దామాషా ప్రకారం కేటాయించిన నిధులను గిరిజనుల అభివృద్ధికి ఖర్చు చేయకుండా ఇతర పథకాలకు దారి మళ్ళిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

అడవులపై ఆధారపడి తరతరాలుగా అటవీ భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కులు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా అమలుకు నోచుకోలేదని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ఐదు, ఆరు షెడ్యూల్‌లో గిరిజనులకు కల్పించిన 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్లకు అడవులు, దాని సంపదను దారాదత్తం చేసేందుకు కొత్తగా 2023 అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. దీంతో అటవీ భూములపై ఆధారపడ్డ 10 లక్షల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న గిరిజన యూనివర్సిటీలో 80శాతం రిజర్వేషన్ కల్పించాల్సిఉండగా కేవలం 7శాతం మాత్రమే కల్పిస్తూ వారికి అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలివ్వాలి

- ఇతర ఖర్చులు, అలవెన్స్‌లు విడుదల చేయండి : సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి
- కలెక్టరేట్ వద్ద ధర్నా, ఏఓకు వినతిపత్రం



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలకు వివిధ కార్యక్రమాలకు ఇవ్వాల్సిన ఖర్చులను, అలవెన్స్, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జె.కుమారస్వామి మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే అనేక కార్యక్రమాలను విజయవంతంగా చేస్తున్నారని, టార్గెట్లను పూర్తి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో వారికి అయ్యే ఖర్చులు, అలవెన్స్ మాత్రం అందడం లేదన్నారు. వారికి వేతనాలు రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కొన్ని యూపీఎస్సీలలో కొన్ని రకాల ఖర్చులు అలవెన్స్‌లను కొద్ది మొత్తంలో ఇచ్చినప్పటికీ ఎక్కువ సెంటర్లలో ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్సీడీ పని భారం తగ్గించాలని, ఎన్సీడీ ఎంట్రీస్‌కు ప్రత్యేక ఏజెన్సీని నియమించాలని కోరారు. మిషన్ ఇంద్రధనస్సు, కంటి వెలుగు, ఎన్.డి.డి, ఏ.వి.డిల ఖర్చులు, అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎ.కవిత, నగర ఉపాధ్యక్షులు పి.లక్ష్మీబాయి, నగర ప్రధాన కార్యదర్శి బి.కిరణ్మయి పాల్గొన్నారు.

ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరిస్తా

ఫెడరేషన్‌కు మంత్రి పొంగులేటీ హామీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బీవీఎన్ పద్మరాజు, సీనియర్ జర్నలిస్టు రాకేష్‌రెడ్డి మంత్రిని కలిశారు. ఈసం దర్భంగా సమస్యను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలనూ మంత్రితో చర్చించారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

బీసీలకు బడ్జెట్‌లో రూ. 20 వేలకోట్లు కేటాయించాలి

బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2024 బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులను రూ.20 వేల కోట్లకు పెంచాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి వేదికగా రాబోయే ఐదేండ్లలో బీసీలకు రూ.లక్ష కోట్లను కేటాయిస్తామంటూ సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నియోజకవర్గంలో సమీకృత బీసీ, గిరిజన, మైనారిటీ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలకు భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఇరిగేషన్ ఈఎన్సీ(జనరల్) పోస్టుకు గట్టిపోటీ

పలువురి పైరవీ

- మంత్రుల ప్రసన్నానికి అసెంబ్లీలో మకాం
- నియామకాలు నేటికి వాయిదా



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర సాగునీటి పారుదల, ఆయకట్టు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్(జనరల్) పోస్టుకు గట్టిపోటీ కనిపిస్తున్నది. ఆ పోస్టును దక్కించుకునేందుకు పలువురు ఈఎన్సీలు ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వారంతా అక్కడే తిష్ట వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు నేపథ్యంలో సంబంధిత ఇన్‌ఛార్జీ ఈఎన్సీ ఎన్.వెంకటేశ్వర్లును సర్వీసు నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. అలాగే ఈఎన్సీ జనరల్‌గా ఉన్న సి మురళీధర్‌రావును రాజీనామా చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆయన గురువారం రాత్రి సాగునీటి శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జాకు లేఖ పంపారు. దీంతో ఇప్పుడు ఆ రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. కాగా ఈఎన్సీ జనరల్ పోస్టు కోసం ఈఎన్సీ(అడ్మిన్)గా ఉన్న అనిల్‌కుమార్‌తోపాటు నాగేందర్, హరిరామ్, శంకర్ పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే కామారెడ్డి సీఈ సుధాకర్‌రెడ్డి సైతం తనవంతు ప్రయత్నం చేస్తున్నట్టు తెలిసింది.

ఆ పోస్టు సుధాకర్‌రెడ్డికి దక్కాలంటే ఆయన పోస్టును అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంటుందని సమాచారం. అలాగే డిజైన్ విభాగంలో ఉన్న సీఈ అనంద్‌కుమార్ సైతం ఆశిస్తున్నట్టు తెలిసింది. వీరిలో ముగ్గురు ఈఎన్సీలు శుక్రవారం అసెంబ్లీకి వచ్చారు. ఎవరికివారు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. అయితే ఇందులో అడ్మిన్‌గా ఉన్న అనిల్‌కుమార్‌కే ఎక్కువ అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఆయనను వద్దనుకుంటే నాగేందర్‌కు దక్కే పరిస్థితి ఉన్నట్టు అధికారిక సమాచారం. అనిల్‌కుమార్ కాళేశ్వరం పనుల విషయంలో గతంలో 'డిసెంట్' రాసి కాస్త కఠినంగా వ్యవహరించారనే పేరుంది. అందుకే సర్కారు ఆయనవైపు మొగ్గుచూపే అవకాశాలు ఉన్నట్టు జలసౌధ వర్గాలు చెబుతున్నాయి. కాళేశ్వరం ఈఎన్సీ బాధ్యతను ఇప్పుడున్న సీఈల్లో సీనియర్‌ను నియమించే అవకాశముంది. ఈ రెండు పోస్టుల నియామకం శనివారానికి ప్రభుత్వం వాయిదా వేసింది.

అసలు ఆ పోస్టు ఎందుకు ?

నీటిపారుదల శాఖలో ఈఎన్సీలు ఆరుగురు ఉంటారు. ఇందులో ఇప్పుడు రెండు పోస్టులు ఖాళీ అయ్యాయి. సీఈలకు కొదవ లేదు. జిల్లాకు ఒకరు చొప్పున పనిచేస్తున్నారు. వీరికి ఆయా బాధ్యతలు అప్పగించారు. కొన్ని జిల్లాలకు ఇద్దరు, ముగ్గురు ఉండటం తెలిసిందే. ఆయా జిల్లాల్లో ప్రాజెక్టులు, పనులను బట్టి పోస్టులను సృష్టించిన సంగతి తెలిసిందే. సాధారణంగా మొదట ఈఎన్సీ జనరల్ పోస్టు లేదు. మురళీధర్‌రావు తన పలుకుబడితో ఈఎన్సీలంతా తన ద్వారా కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రభుత్వంలో పైరవీ చేసి ఈఎన్సీ(జనరల్) పోస్టును సృష్టించుకున్నట్టు సమాచారం. ఆయనతోపాటు ఉన్న ఈఎన్సీలకు అనుభవం లేదనే సాకుతో సర్కారులో చక్రం తిప్పి, ఈఎన్సీ జనరల్‌గా బాధ్యతల్లోకి వచ్చారు. దీంతో మిగతా ఈఎన్సీలపై ఈఎన్సీ జనరల్ పోస్టు ద్వారా పైచేయి సాధించారు. సర్కారు ఈ పరిస్థితిని అధ్యయనం చేసింది. తొలినాళ్లల్లో ఉన్న విధానాన్నే కొనసాగించాలనే ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. ప్రత్యేకంగా ఈఎన్సీ జనరల్ పోస్టు అవసరమా ? ఈఎన్సీలందరికీ ఒకే రకమైన అధికారాలు ఉన్నప్పుడు ఆపోస్టు అనవసరమేంటి అనే భావనలో ఉంది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం ఈ విషయమై సమాలోచనలు చేస్తున్నట్టు తెలిసింది. అధికారాలను అందరికి సమానంగా పంచేసి విధులను నిర్వర్తింపచేయాలని అనుకున్నట్టు సమాచారం. ఆరుగురు ఈఎన్సీలు నేరుగా సాగునీటి శాఖ ముఖ్యకార్యదర్శికి రిపోర్టు చేసేలా అధికారాల్లో మార్పులు చేయాలా ? లేక యధావిధిగా ఈఎన్సీ జనరల్ పోస్టును కొనసాగించాలా ? అనే విషయంలో మంత్రి, ముఖ్యకార్యదర్శి స్థాయిలో తర్జనభర్జన పడుతున్నట్టు సమాచారం.

ఆరు గ్యారంటీలు సరే.. మిగతా హామీలకు గ్యారంటీ ఇవ్వరా?

బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆరు గ్యారంటీలు తప్ప, ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన మిగతా హామీలకు గ్యారంటీ గురించి గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించకపోవటం విచారకరమని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా శుక్రవారం శాసన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదనీ, సీఎం రేవంత్‌రెడ్డి దాన్ని గాడిలో పెట్టాలని సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు సహకరించిన వాళ్లను గుర్తు చేసుకోవటం మంచిదే కానీ.. బీజేపీని విస్మరించటం ప్రభుత్వ సంకుచిత స్వభావానికి నిదర్శనమని విమర్శించారు.ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వటమే ప్రభుత్వ విజయం కాదన్నారు. ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10లక్షలకు పెంచినప్పటికీ అది అమలుకు నోచుకోవటం లేదని గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ బాధితులు ఇప్పటికీ ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. 60నుంచి 70వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో బెల్టుషాపులు విచ్చల విడిగా ఉన్నాయనీ, వాటిని ఎప్పటి నుంచి మూసేస్తారనే విషయమై గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించకపోవటం విచారకరమన్నారు.పంటల బీమా, రెండు లక్షల రుణమాఫీ గురించి కూడా ఆ ప్రసంగంలో లేదని తెలిపారు. గత ప్రభుత్వం హామీలిచ్చి మోసం చేసిందనీ, ఈ ప్రభుత్వం అలానే చేస్తుందా? అని శంకర్ ప్రశ్నించారు.



చిరంజీవికి గవర్నర్ సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పద్మ విభూషణ్, ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవిని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై ఘనంగా సన్మానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ లో చిరంజీవి, గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడుతూ భవిష్యత్తులోనూ ఇదే రకమైన విజయాలను అందుకోవాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి, తన సతీమణి సురేఖతో కలిసి గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్

- ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ధర్నా



నవతెలంగాణ- ఓయూ

ఓయూలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తేసి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఓయూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గ్రాంట్స్ విడుదల చేయకుండా యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందన్నారు.

పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను యూనివర్శిటీలలో కూడా విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. అందరం ఐక్యంగా పోరాడి ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయించుకోవాలన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ.. ఓయూ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. వెంటనే అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు అనసూయ, శ్రీను, నాగరాజు, లక్ష్మణ్ గౌడ్, సహాయ కార్యదర్శులు నరేష్, శ్యామల, శివ, అంజమ్మ, పుష్ప, కుమార్, లక్ష్మణ్, మహేందర్, ఈశ్వరయ్య, వీరేశం, సుధాకర్ పాల్గొన్నారు.

420 హామీలను 420 ఫీట్ల లోతులో పాతిపెట్టారు

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో పైపైన తడిమారే తప్ప నిర్దిష్టంగా చెప్పలేదనీ, ప్రభుత్వం గవర్నర్‌తో ముప్పై అబద్ధాలు..అరవై మోసాలు చెప్పించిందని శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. 420 హామీలను 420 ఫీట్ల లోతులో పాతిపెట్టినట్టు ఉందని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ఆయన మాట్లాడారు. హామీలపై రాష్ట్ర సర్కారు అరచేతిలో వైకుంఠం చూపి 60 రోజుల్లో చేతులెత్తేసినట్టు ఉందని విమర్శించారు. వెయ్యిమంది జర్నలిస్టులతో సమావేశం పెట్టి రూ.100 కోట్లు విడుదల చేయడం, అంగన్‌వాడీలతో సమావేశం పెట్టి జీతాలు పెంచడం, అఖిలపక్షం పెట్టి దళితబంధు పథకం తీసుకురావడం, రైతుబంధుకు రూపకల్పన చేయడం, సింగరేణి కార్మికులతో సమావేశమై వారి సమస్యలు పరిష్కరించడం వంటివి చేసింది ప్రగతిభవన్‌లోనే అన్న విషయాన్ని మరవొద్దన్నారు. రోజూ ప్రజాభవన్‌లో గంట కూర్చుంటానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కరోజుకే పరిమితమయ్యారనీ, 60 రోజుల్లో 6 నిమిషాలు కూడా వినతులు తీసుకోనప్పుడు అది ప్రజాభవన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. మంత్రులు కూడా వినతులు తీసుకోవడం లేదని విమర్శించారు. వందల కిలోమీటర్ల నుంచి వచ్చే ప్రజల నుంచి వినతులను ఔట్‌సోర్సింగ్ డాటా ఎంట్రీ ఆపరేటర్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వినతులెన్ని? వాటిలో ఎన్నిటికి పరిష్కారం చూపారు? మిగతావాటి పరిస్థితేంటి? తదితరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరుగ్యారంటీల్లోని 13 అంశాల్లో రెండింటిని మాత్రమే ప్రారంభించారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.20 కోట్లు ఖర్చు చేసి రూ.60 కోట్లు పెట్టి ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి బస్సుల సంఖ్యను, ట్రిప్పులను పెంచలేదని విమర్శించారు. బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రైతుబంధు పథకానికి నిధుల విడుదల డైలీ సీరియల్‌ను తలపిస్తున్నదని ఎద్దేవా చేశారు. ఖరీఫ్‌లోనే రైతుల పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మాటతప్పారనీ, యాసంగిలోనైనా మోసంగి చేయకుండా రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు రుణమాఫీ ఏమైందని నిలదీశారు. ఆరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్ల జీవితాలు ప్రమాదంలో పడ్డాయనీ, 21 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.

ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జీవో జారీ చేయాలని కోరారు. క్రోనీ క్యాపిటలిస్టులకు వేల కోట్ల ప్రాజెక్టులు ఇవ్వడం సరిగాదన్నారు. ఒక్క ఆదానీ కంపెనీతో 12వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల తెలంగాణ ఆర్థిక ప్రగతి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదానీతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంఓయూను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా పల్లా డిమాండ్ చేశారు.

15 నుంచి ఈసెట్ దరఖాస్తుల స్వీకరణ

- 14న నోటిఫికేషన్ జారీ
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ నోటిఫికేషన్ ఈనెల 14న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్, ఓయూ వీసీ డి రవీందర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి, ఈసెట్ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్ శుక్రవారం హైదరాబాద్‌లో ఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని శ్రీరాం వెంకటేశ్ తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 16వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.500తో అదేనెల 22 వరకు, రూ.వెయ్యితో 28 వరకు అవకాశముందని సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు ఏప్రిల్ 24 నుంచి 28 వరకు సవరణ చేసుకోవచ్చని కోరారు. మే ఒకటి నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈసెట్ రాతపరీక్ష మే ఆరో తేదీన ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు.



పారితోషికాలు వెంటనే విడుదల చేయాలి : ఆశాల డిమాండ్

- రాష్ట్రావ్యాప్తంగా ధర్నాలు
- కలెక్టర్లకు వినతి

నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు డిసెంబర్, జనవరి నెలల పారితోషికాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేశారు. గతంలో ప్రతి నెలా 2వ తేదీన పారితోషికాలు అకౌంట్లో పడేవి, ఇప్పుడు నేటికీ పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పారితోషికాలు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అప్పారావు మాట్లాడారు. ఆశా వర్కర్లంతా మహిళలు, బడుగు, బలహీన తరగతులకు చెందిన వారని, వారికి కనీస వేతనం లేదని అప్పు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారని అన్నారు. కనీసం ఫిక్స్‌డ్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదన్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని, అతి తక్కువ పారితోషికాలు కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. అనంతరం ఆయా కలెక్టర్లకు వినతి పత్రం అందజేశారు.

ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చెపట్టి, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటీల్‌కు వినతిపత్రం అందజేశారు.

బీఆర్ఎస్ సభ్యులు మైండ్‌సెట్ మార్చుకోవాలి

విపక్ష సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు

- ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు : మంత్రి శ్రీధర్‌బాబు
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణంపై విష ప్రచారం తగదు : సీతక్క







నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు మైండ్‌సెట్ మార్చుకోవాలని మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్, సీతక్క హితవు పలికారు. సభలో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని సూచించారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యులు వేముల వీరేశం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టి ప్రసంగించారు. అనంతరం బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సభలో గందరగోళానికి దారితీసింది. బీఆర్ఎస్ సభ్యులు వివేకానంద స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లగా..ఇది పద్ధతి కాదంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వారించారు. వెంటనే అలర్ట్ అయిన జగదీశ్‌రెడ్డి వెంటనే వివేకానందను చేయిపట్టి వెనక్కి తీసుకొచ్చారు.విపక్ష సభ్యుల తీరుపై మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్, సీతక్క తీవ్రస్థాయిలో స్పందించారు. .బీఆర్ఎస్ సభ్యులు ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లో ఉన్నారనీ, వారు మైండ్‌సెట్ మార్చుకోవాలని మంత్రి పొన్నం హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 60 రోజులు సమ్మె చేసినా, ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోలేదనీ, ఇప్పుడు వాళ్లే ఆర్టీసీ కార్మికుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆటోవాలాలపై వేలాది రూపాయల చలాన్లు వేయించింది మీరు కాదా? అని నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేసినా పట్టించుకోనివాళ్లు ఇప్పుడు ఆటోకార్మికులపై మాట్లాడటం అంటే వారిని అవమానించడమేనని అన్నారు. ఆటోవాలాలను రెచ్చగొట్టి ఆత్మహత్యలు చేసుకునేలా బీఆర్ఎస్ సభ్యులు ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఫ్యూడలిస్టులు ఆటోల్లో వచ్చి ఆటోకార్మికులను అవమానిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు పదేండ్లలో ఒక్కసారి కూడా పీఆర్సీ ఇవ్వలేదనీ, ఆర్టీసీ ఆస్తులను అమ్మేశారని విమర్శించారు. ఓ నేత తన బంధువైన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా రిటైర్డ్ అయిన వ్యక్తిని ఎమ్‌డీగా నాలుగేండ్లు నియమించారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం తమ ప్రభుత్వం ధ్యేయమన్నారు.

గవర్నర్ ప్రసంగంపై మాట్లాడమంటే సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి సంబంధంలేని అంశాలు మాట్లాడుతూ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. 'ఉచిత బస్సు ప్రయాణం 13 అంశాల్లో ప్రధానమైనది. ప్రజలకు ఉపయోగపడే నిర్ణయంపై బీఆర్ఎస్ సభ్యులు అనుకూలమా? వ్యతిరేకమా? అనేది చెప్పాలి. మ్యానిఫెస్టోలో పెట్టినప్పుడే ఆటోడ్రైవర్ల సంక్షేమం కూడా తమ బాధ్యత అని చెప్పాం. ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని పొందుపర్చాం. రానున్న రోజుల్లో దాన్ని అమలు చేసితీరుతాం. ప్రజలను తప్పుదోవ పట్టించేలోగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడటం తగదు" అని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఆర్టీసీ ఆస్తులను ధ్వంసం చేసిందని సీతక్క విమర్శించారు. 'ఆర్టీసీ భూములను కబ్జాలు చేసివాళ్లు, కార్మికుల ఆత్మహత్యలకు కారణమైన వాళ్లు ఇప్పుడు ఆర్టీసీ గురించి మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లు ఎక్కే ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల ధరలు పెంచింది. ఇవ్వాళ మేం ఆడవాళ్లకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాం. దీన్ని బీఆర్ఎస్ సభ్యులు తట్టుకోలేకపోతున్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పెట్టొద్దా? చెప్పండి? భూములను బీడులుగా పెట్టిన కోటీశ్వర్లకు రైతుబంధు కట్టబెడితే ఏనాడైనా పేదలు రోడ్డెక్కినారా? మీ ఇండ్ల ముందు ధర్నా చేశారా? ఆటో కార్మికులను ముందుపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారా? మీరెప్పుడు సెంటిమెంట్లతో ఆడుకుంటారు. ఒకరిని ముందు పెడతారు..మీరు వెనుక నుంచి వస్తారు. ఇది బీఆర్ఎస్ సభ్యుల నైజం. గతంలో అగ్గిపుల్లలు దొరక్క డ్రామాలు చేస్తే వేరే పిల్లలు ఆత్మహత్యలు చేసుకున్నారు. పేదల మీద పన్నులేసి కోట్ల రూపాయలను పెద్దపెద్ద భూస్వాములకు పంచిపెట్టారు. ఆనాడు ఏ పేదనైనా మాకెందుకు ఇవ్వలేదని రోడ్లు ఎక్కారా? ఆ విధంగా మేం ప్రోత్సహించామా? అరె ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు ఆరేడువేలు మిగులుతున్నాయని ఆడబిడ్డలు సంతోషడుతుంటే ఎందుకు తట్టుకోలేకపోతురు? ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తే మీకేంటి ప్రాబ్లమ్? ' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

గుట్టలో 500 మంది పొట్టగొట్టినోళ్లు..ఆటో డ్రైవర్ల గురించి మాట్లాడుతారా? : విప్ బీర్ల అయిలయ్య

'యాదగిరిగుట్టలో గుట్టపైకి ఆటోలు వెళ్లకుండా నిషేధించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే. అక్కడ 500 మంది ఆటోకార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి. పలువురు ఆత్మహత్యలు చేసుకున్నారు. యాదాద్రి డెవలప్‌మెంట్ పేరుతో 50 శాతం నిధులను దోచుకున్నారు. వైటీడీఏ పేరు చెప్పి కవిత, జగదీశ్‌రెడ్డి ఆస్తులను పోగేసుకున్నారు. ఇప్పుడు అదే బీఆర్ఎస్ వాళ్లు ఆటోకార్మికుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. యాదగిరి గుట్టలో ఆటోకార్మికులకు మేలు చేసేందుకు ఈ నెల 11 నుంచి గుట్టపైకి ఆటోలకు అనుమతిస్తున్నాం' అని అయిలయ్య తెలిపారు..

ఆలయ నిర్మాణానికి ఉపేందర్ రెడ్డి విరాళం



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సాయి నాథ్ దేవాలయానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి శుక్రవారం రూ. 25 వేల చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగానే ఆలయ నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, హర్షవర్ధన్ రెడ్డి, రవీందర్ సింగ్, నైనాల విజయ్, కృష్ణ రావు, రేపాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారత్ రంగారెడ్డి జిల్లా
కో ఆర్డినేటర్‌గా కె.రాజేంద్ర ప్రసాద్ రావు



నవతెలంగాణ - హస్తినాపురం

వికసిత భారత్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్‌గా హస్తినాపురం డివిజన్ కు చెందిన బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.రాజేంద్ర ప్రసాద్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాజేంద్రప్రసాద్ రావు మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వాటిపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి విశ్లేషించి, స్పష్టమైన ముందు చూపుతో అర్హులైన నిరు పేదలకు ఈ పథకాలను చేరవేయడంలో వికసిత భారత్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే దేవరెడ్డి సుధీర్‌రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవరెడ్డి సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు ఆటో కార్మికులకు మద్దతుగా తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ వరకు ఆటోలో ప్రయాణించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించడం వలన ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్స్‌కు నెలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు.



ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ నిరసనలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు అవసరమైన జంక్షన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కమిషనర్ ఛాంబర్‌లో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నియంత్రించడంలో భాగంగా పోలీస్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా గుర్తించిన జంక్షన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్ పిలవాలని అధికారులను ఆదేశించారు. పాదచారుల ప్రమాదాల నివారణకు అవసరమైన చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు స్థలం గుర్తించాలని



అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నగరంలో 22 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను చేపట్టగా ఇప్పటి వరకు 11 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిల వద్ద ఎస్కలేటర్‌లు పని చేయని పక్షంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో నగరంలో ప్రజలకు వరద ముంపు లేకుండా మాన్సూన్ ప్రిపేర్డ్ నెస్ ప్లాన్ ముందస్తు తయారు చేయాలని ఆదేశించారు. నగరంలో ఉన్న పాట్ హోల్స్, నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అక్కడ వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకొనుటకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పలు అసంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు కల్పించే పలు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జంక్షన్ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ కూడా సత్వరమే పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డు పై ఉన్న కల్వర్టు లు వెడల్పు కోసం అవసరమైన చోట ప్రతిపాదనలు తయారు చేయాలని రాజేంద్ర నగర్, లయోల కాలేజీ వద్ద కల్వర్టులను వైడెనింగ్ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్, జోనల్ ఎస్.ఈలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ కోర్టులో మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్లెనేగిల్స్ అవేర్ హాస్పటల్స్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో కోర్టుల వారీగా సిబ్బందితో పాటు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి శశిధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడం ప్రతీ ఒక్కరి హక్కు అనే తెలియజేశారు. క్యాంపులో బీపీ షుగర్‌తో పాటు హైట్, వెయిట్, బీఎంఐ ఇతరత్రా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తో పాటు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు డి కొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ సల్ల, జాయింట్ సెక్రెటరీ రామ చందర్ చక్రాల, లేడి రిప్రజెంటీటివ్ జ్యోతి దేవరకొండ, తదితర కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సైదాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి అన్నారు. ఎల్ సి హెచ్ కాలనీ కమ్యూనిటీ హాల్ పార్క్‌లో వాకింగ్ ట్రాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సైదాబాద్ డివిజన్‌లోని కాలనీలల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, తదితర సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. తర్వాత అధికారులతో కలిసి పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏ ఈ వెంకన్న, వర్కింగ్ ఇనిస్పెక్టర్ రాజ్ కుమార్, అధ్యక్షులు బ్రహ్మం, ముజ్జు, షీలా, గాయత్రి కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



- ఉప్పల శ్రీనివాసగుప్త

నవతెలంగాణ- నాగోల్

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా సూచించారు. అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా, ట్రై కలర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఉప్పల్, రామంతపూర్‌లోని నల్ల పోచమ్మ తల్లి గుడి వద్ద శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఈ శిబిరంలో కొందరికి షుగర్, బి.పి, థైరాయిడ్ వ్యాధులకు వైద్యులు పరీక్షలు చేశారన్నారు. తర్వాత ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ప్రతీ రోజు శారీరక శ్రమ, వ్యాయామం తప్పకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు పాండయ్య గుప్త, మేడ్చల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రమేష్ గుప్తా, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బోనగిరి శ్రీనివాసులు గుప్త, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్ గుప్తా, ట్రెజరర్ బోనగిరి శ్రవన్ గుప్త, ఉప ట్రెసరర్ పూరే నగేష్ గుప్త, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా సభ్యులు, నాయకులు, వైద్య సిబ్బంది,ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ రంగా నరసింహా గుప్తా అన్నారు. డివిజన్ పరిధిలోని బాబు కాంప్లెక్స్ ప్రాంతంలో కొత్త యుజిడి డ్రయన్ లైన్ వేస్తున్న దృష్ట్యా కాలనీలోని 40 ఇండ్ల వారు తమ కనెక్షన్ కలపడానికి సుమారు రూ. 20, 000 ఖర్చు అవుతున్న విషయాన్ని కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం కార్పొరేటర్ వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి, సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే..దానిని పరిష్కరించేందుకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. జలమండలి జీఎం బలరామరాజు, డిజి ఎం శ్రీనివాస్, ఏఈ రవీందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ ఇనిస్పెక్టర్ సురేందర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, కృష్ణ ప్రకాష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకుడు దాసరి బాబుకు సతి వియోగం



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీపీఐ(ఎం) నాయ కుడు దాసరి బాబు సతీ మణి యాదమ్మ కొన్ని రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ సందర్భంగా సీపీఐఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగాళ్ల భాస్కర్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాదమ్మ మరణం బాధాకరం అని, ఆమె మృతి పార్టీకి, ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో, భూ పోరాటాల్లో ఉత్సాహంగా పాల్గొనేదని చెప్పారు. అనంతరం యాదమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సీఐటీయూ నాయకులు డి కిషన్, సత్యనారాయణ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, మీర్ పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, నాయకులు కిషోర్, యాదగిరి చారి తదితరులు ఉన్నారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం



నవతెలంగాణ- సంతోష్‌నగర్

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పరమశివునికి భక్తిశ్రద్ధలతో శుక్రవారం రుద్రాభిషేకం చేసినట్టు చైర్మన్ శ్రీరాం కోటయ్య గుప్త తెలిపారు. గౌలిపుర డివిజన్ లాల్ దర్వాజా పుష్య మాష చొల్లంగి అమావాస్య సందర్భంగా 34 నెలలుగా పుణ్యకర్యం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు చీల రాములు గుప్త, విశ్వేశ్వరయ్య గుప్త, అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త, ప్రధాన కార్యదర్శి సరాబు సంతోష్, కోశాధికారి కొల్కూరి నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల భిక్షపతి, సభ్యులు ముక్క శేఖర్, శిరంగి సంతోష్, విశ్వనాదం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోండి

- కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతి

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలు, సెల్లార్లపై చర్యలు తీసుకోవాలని 31,35వ డివిజన్ల కార్పొరేటర్లు విజయలక్ష్మి రాజు, గిల్లా సౌందర్య విజయ్‌లు కోరుతూ కమిషనర్ వాణికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌లోని లెనిన్ నగర్ సర్వే నంబర్ 119లో ఎటువంటి అనుమతి లేకుండా రోడ్డు సేట్ బ్యాక్ జరగకుండా సెల్లార్, ఐదంతస్తుల భవన నిర్మాణం, మిథిలా నగర్ రెడ్డి బ్యాటరీస్ దగ్గర రెండు భవనాల నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. వీటిపై ఆర్టిఐ చట్టం పరిధిలో సమాచారం తీసుకొనగా కార్పొరేషన్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని తెలిసిందన్నారు. టౌన్ ప్లానింగ్, కమిషనర్‌కు ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా అక్రమ నిర్మాణాలపై చర్యలు



తీసుకోకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కార్యదర్శి యం.శ్రావణ్ కుమార్ కోరారు. సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని కోరుతూ క్రీడా గేట్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడా సంస్థలో అతి తక్కువ వేతనాలు కార్మికులకు ఇస్తూ, వారిని శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా ఆర్ఎల్‌సిలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. అదేవిధంగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, రఘునాథ్, వెంకటేష్, ముత్తు, బుచ్చి రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ సిబి 15లో పోస్టర్ ఆవిష్కరణ



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా హైదరాబాద్ నగరం సిబి15 ఆధ్వర్యంలో కార్యదర్శి చంద్రశేఖర్ శుక్రవారం నాయకులు, ఉద్యోగులు, సిబ్బందితో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్తలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, రవీందర్ రావు, రఘు రామన్, పద్మావతి, వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో క్రీడా కార్మికులు సైతం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సి రెడ్డి విజ్ఞప్తి చేశారు. హయత్ నగర్‌లో ఉన్న క్రీడా కార్మికులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆరోపించారు. పదేండ్లుగా పనిచేస్తున్న కూడా నేటికీ దినసరి కూలీలు గానే గుర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ఏండ్లకు పైగా పని చేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో గ్యార దర్శన్, రావుల రాజు, పి యాదగిరి, టీ.లావణ్య, అలివేలు, దానయ్య, చిలకమ్మా డి.సత్తయ్య, నాగయ్య, శ్రీరాములు, నాగమణి, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సిడ్నీలో మలబార్ గోల్డ్ షోరూం ప్రారంభం

నవతెలంగాణ - చైతన్యపురి

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో మలబార్ గోల్డ్ షోరూంను క్రికెటర్ బ్రెట్ లీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్ లాల్ హమ్మద్, ఇండియా ఆపరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అశర్ పార్, ఆస్ట్రేలియా రీజినల్ హెడ్ అజిత్, సిడ్నీ ప్రభుత్వ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామలాల్ హమ్మద్ మాట్లాడుతూ సిడ్నీ నగరంలో మొట్టమొదటి షో రూంను ఆవిష్కరించడం ద్వారా ఆస్ట్రేలియాలో ఆభరణాల షోరూంను ఏర్పాటు చేసిన తొలి ఆభరణాల షోరూంగా మలబార్ గోల్డ్ చరిత్ర సృష్టించిందని అన్నారు. సిడ్నీలోని లిటిల్ ఇండియా ఆవరణలో హారీస్ పార్కులో ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 18 కే, 22 కే బంగారు, డైమండ్స్, విలువైన రత్నాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

హస్తినాపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పి.నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారుగా 20 మంది అయోధ్య శ్రీ రాముడి దర్శన నిమిత్తం బయలు దేరుతున్నామని శుక్రవారం ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉప్పు రాజేష్




నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కాంగ్రెస్ పార్టీ బలిజగూడ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఉప్పు రాజేష్, కార్యదర్శిగా ఉప్పు పవన్‌ను నియమించారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉప్పు రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువయ్యేలా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఉప్పు వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు బల్లెపు సతీష్ కుమార్, నాయకులు పవన్, సాయి, భరత్ పాల్గొన్నారు.

పివి. నరసింహా రావును భారత రత్నతో సత్కరించడం గర్వకారణం

- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ -నాగోల్

తెలుగు తేజం, బహుభాషా వేత్త, ఆర్థిక సంస్కరణల ఆవిష్కర్త అయిన మాజీ భారత ప్రధాని పివి. నరసింహా రావుకు భారత రత్న ప్రకటించడం తెలుగు ప్రజలు గర్వించ దగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ అలాగే తొలి తెలుగు ప్రధాని పివి. నరసింహా రావుతో పాటు హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌లు దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ ముగ్గురికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం దేశానికి గర్వకారణం అని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

గూడూరు ఉమాబాలకు సన్మానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వచ్చే ఎన్నికల్లో నరసాపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గూడూరు ఉమాబాలను ప్రకటించినందు సందర్భంగా తెలంగాణ వైఎస్ఆర్‌పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర్ గుప్తా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల మనసు చూరగొన్నారన్నారు. జగన్ నాయకత్వంలో మళ్లీ అత్యధిక స్థానా లను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

గౌతమ నగర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ గౌతమ నగర్ 141 డివిజన్ పరిధిలో విద్యుత్ స్తంభం వంగి ప్రమాదక రంగా మారింది. వంగిన ఈ విద్యుత్ స్తంభాలు కింద పడితే ప్రాణనష్టం జరిగే అవకాశముందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు విద్యుత్ స్తంభాలను మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి



- ఈ నెల 16న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి
- బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్

నవతెలంగాణ-జవహర్‌నగర్

కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ అన్నారు. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఉన్న దళిత సంక్షేమ భవన్‌లో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. అనురాధ, బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులకు రోజుకు 8 గంటల పనిని అమలు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, నాలుగు కోడ్‌లు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో దర్శనం యాదగిరి, శివన్నారాయణ, పి. శివబాబు, వి. ప్రవీణ్, అంబాల ఎల్లయ్య ఎల్.నరసింహ, స్వరూప, బి. నరసింహ, ఎస్. రమేష్, పి. నరసింహ, ఆంజనేయులు, ముత్తయ్య, ఆర్. లక్ష్మయ్య, ఎస్. రాములు, వెంకటమ్మ, డి. ఎల్లమ్మ, జే. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కాప్రా

వాసవీ మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డులో అమావాస్య అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా హాజరై అన్నదానం ప్రారంభించారు. అనంతరం కుషాయిగూడకు చెందిన మాలే వరమ్మకు ఈనెల పెన్షన్ రూ. 1000 అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్తా, తాటి శ్రీనివాస్ గుప్తా, ఏచురి నాగేశ్వర్ గుప్తా, నంగునూరి అశోక్ గుప్తా, కార్యదర్శులు బాచిల్లి నవీన్ గుప్తా, చందా సంతోష్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, బల్లి శ్రీధర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఎనిశెట్టి రమేష్ గుప్తా, మిర్యాల అరుణ్ గుప్తా, రాయికంటి వేణు గుప్తా, ఉప్పల ఆంజనేయులు గుప్తా, సభ్యులు భగవాన్ గుప్తా, పెద్ది నవీన్ గుప్తా, తలపల్లి అశోక్ గుప్తా, నాల్ల సతీష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో



కుషాయిగూడలోని మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుషాయిగూడ పోచమ్మ గుడి వద్ద అన్నసంతార్పణం చేశారు. ముందుగా పోచమ్మ గుడిలోని పోచమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పెద్దలతో కలిసి 800 మందికి అన్నదానం ప్రారంభించారు. లోక కల్యాణార్థం ప్రతినెల అమావాస్య రోజున అన్నదానం చేస్తున్నట్టు మారుతీ మిత్ర మండలి అధ్యక్ష కార్యదర్శులు అశోక్‌చారి, హనుమంతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతీ మిత్ర మండలి ఉపాధ్యక్షులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, వేణుగోపాల్ చారి, కోశాధికారి బాబు గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కాసుల సూరిగౌడ్, కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి ఆలయం ఫౌండర్ చైర్మెన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు తాళ్ల వెంకటేష్ గౌడ్, అనుముల నరసింహారెడ్డి, సీతారాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు



నవతెలంగాణ-కాప్రా

అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ వారి ఆధ్వర్యంలో ఎంఎన్‌జే ఆస్పత్రి వారి సహకారంతో ఈసీనగర్ చర్లపల్లి వెల్ఫేర్ అసోసియేషన్ వారు మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ శుక్రవారం నిర్వహించారు. ఈ క్యాంప్‌లో 150 మంది మహిళలకు పాప్స్ మేయర్, ఓరో డెంటల్, అల్ట్రా సౌండ్ , మోమోగ్రామ్, అబ్డామిన్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి చికిత్స నిమిత్తం చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పర్శ హాట్ స్పైస్ ఎన్జీవో నుంచి వచ్చిన శారద లింగరాజు అభయ అధ్యక్షురాలు దేరం ఉషను అభినందించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో క్యాన్సర్ చాలా ప్రబలుతుందని దాన్ని ముందుగానే గుర్తించి అరికట్టాలన్నారు. అనంతరం అనుముల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆడవారందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. ఆడవారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుందని, కుటుంబాలన్నీ బాగుంటేనే సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అభయ సంస్థ వారిని, వరప్రసాద్ , సత్తిరెడ్డిలను అభినందించారు. అభయ సంస్థ జాయింట్ సెక్రటరీ సుచిత్ర రెడ్డి మాట్లా డుతూ.. ఈ కార్యక్రమానికి ఈసీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఏర్పాట్లు చేసిన వరప్రసాద్‌కు, సత్తిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శారద, అనుమల నరసింహారెడ్డి, బొంతు శ్రీదేవి, అభయ సభ్యులు శేష , పద్మ, ఝాన్సీ, అపర్ణ, ఇందిరా, భాను, అలివేణి, షకీల పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-కాప్రా

బీజేపీ నాయకులు,పల్లవి గ్రూప్ చైర్మెన్ మల్లా కోమరయ్య కుషాయిగూడ శ్రీ సరస్వతీ శిశుమందిర్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఉప్పల్ అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్, బ్రహ్మాచారి, సుధాకర్, రాష్ట్ర ఐటీసెల్ కన్వీనర్ పవన్‌కుమార్, బజరంగ్‌దళ్ విభాగం కన్వీనర్ సుమంత్, కుషాయిగూడ బజరంగ్‌దళ్ ప్రకాండ కన్వీనర్ అరుణ్, యువమోర్చా జిల్లా కార్యదర్శి నవీన్, భరత్, వీరేష్, అనీల్, ప్రధానోపాధ్యాయులు రాధిక, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

మార్చి 6 నుంచి రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- అవసరమైన చర్యలు తీసుకోవాలి
- దర్శనంలో సామాన్యులకు పెద్దపీట
- ఆన్‌లైన్‌లో టికెట్ ద్వారా దర్శన సౌకర్యం
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మార్చి 6 నుంచి 11వ తేదీ వరకు జరుగనున్న కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలన్నారు. ఆన్‌లైన్ టిక్కెట్ల ద్వారా సైతం దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మల్కాజిగిరి డీసీపీ పద్మజతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఉత్సవాలు మార్చి 6 నుంచి -11వ తేదీ వరకు జరుగుతాయని, 8న మహాశివరాత్రి ఉంటుందని తెలిపారు. దర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్‌లలో 3 క్యూ లైన్‌లను సామాన్య భక్తులకు కేటాయించి, వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు తాగునీరు, నిత్యావసరాలు, కావాల్సిన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. 24 గంటలు పారిశుధ్య కార్మికులతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి అవసరమైన చోట మరుగుదొడ్ల మరమ్మత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసి, రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. వయోవృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుంచి ఆలయం వరకు ఆటోలు, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్‌శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందం రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ, ఆర్డీవో రాజేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ తాటకం నాగలింగం, ఆలయ ఈవో నరేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీ తైబజార్ వేలం



- ఈ ఏడాది రూ.43 లక్షల పది వేలు
- మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ తైబజార్ వేలం రూ.43 లక్షల పది వేలకు ఎస్. కృష్ణారావు దక్కించుకున్నారని మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి తైబజార్ వేలం నిర్వహించారు. గత సంవత్సరం తైబజార్ వేలం రూ.33లక్షల మూడు వేలు పలుకగా, ఈ ఏడాది రూ.10 లక్షలు అధికంగా వచ్చిందని పేర్కొన్నారు. చికెన్, మటన్ వ్యర్థాల సేకరణను రూ.5 లక్షల 12 వేలకు షేక్‌చాంద్ దక్కించుకున్నారు. గత సంవత్సరం ఈ వేలం రూ.3లక్షలు పలికిందని తెలిపారు. ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న వారిని చైర్మెన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

'ఈవీఎం' ఫస్ట్ లెవెల్ చెకింగ్ పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జరుగుతున్న ఫస్ట్ లెవెల్ ఈవీఎంల చెకింగ్‌ను రాష్ట్ర అదనపు ఎలక్ట్రోరల్ ఆఫీసర్ లోకేష్ కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. అలాగే ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్నికల పరిశీలకులు నవీన్ దుద్ది, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టరేట్‌లో జరుగుతున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం, వీవీ ప్యాట్, బ్యాలెట్ బాక్స్‌ల పని తీరును ఈసీఐఎల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రాజకీయ పార్టీల ప్రతినిధులను ఎన్నికల పరిశీలకులు కలిశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, తహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, ఆయా పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితు కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నా



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని లయన్స్ స్మార్ట్ వద్ద గురువారం TS12UD 2964 డీసీఎం వ్యాన్ కింద పడి 9 ఏండ్ల బాలుడు తిరుపాల్ మరణించిన చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం మృతుడి తల్లి, కుటుంబ సభ్యులు, అఖిలపక్షం నాయకులతో కలిసి తమకు న్యాయం చేయాలని రిలయన్స్ స్మార్ట్ వద్ద నిరసన చేపట్టారు. స్పందించిన రిలయన్స్ మార్ట్ ట్రాన్స్‌ఫోర్ట్ వారు నష్టపరిహారం చెల్లించుటకు ముందుకు వచ్చారు. అఖిల పక్ష నాయకులతో మాట్లాడిన తర్వాత సమస్య ఓ కొలిక్కి రావడంతో నిరసన విరమించుకున్నారు. వారి ఉమ్మడి ఖాతాలో డబ్బు జమ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, నిమ్మ అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, కృష్ణారెడ్డి, రాజసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, శేఖర్, తూప్రాన్ లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్ మల్లేష్ గౌడ్ సంజీవరెడ్డి, కన్నా, మాధవి అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి



- ప్రజాభవన్‌లో సీఐటీయూ వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సీఎం క్యాంప్ ఆఫీసులోని ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఈఎస్ఐ కమిటీ గౌరవాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీలు, హాస్పిటల్స్‌లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే వారు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నక్షత్ర ఏజెన్సీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎస్ఎస్ఆర్ ఏజెన్సీ వారు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని డిస్పెన్సరీల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. ఏండ్లుగా పెండింగ్ వేతనాల సమస్య ఈఎస్ఐ డిపార్టుమెంట్‌లో కొనసాగుతుందన్నారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. వారి అనుచరులకే ఇష్టానుసారంగా కాంట్రాక్టు ఏజెన్సీలు ఇప్పించారన్నారు. కాంట్రాక్టర్లు కార్మికులను వేధింపులకు, ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. అకారణంగా కార్మికులను ఇష్టానుసారం పనిలోంచి తొలగిస్తూ వారి స్థానంలో డబ్బులు తీసుకుని కొత్త వారిని నియమిస్తున్నారన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీలు ఈఎస్ఐ అధికారులు కుమ్మక్కై, కార్మికులను దోపిడీ చేస్తున్నారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ జమల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఏండ్లుగా ఏ నెలలో కూడా కాంట్రాక్ట్ కార్మికులు మొదటి వారంలో జీతం తీసుకోలేదన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీలు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన ఈఎస్ఐ అధికారులు వారి వద్ద కమీషన్లు తీసుకుని వారికి సహకరిస్తూ కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సీఐటీయూ నగర అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పని చేసే కాంట్రాక్ట్, ఔటు సోర్సింగ్ సిబ్బందికి జీవో 60 ప్రకారం రూ.15,600 ఇవ్వాల్సి ఉండగా.. ఈఎస్ఐ డిపార్టుమెంట్‌లో మాత్రం ఈ జీవో అమలు చేయకుండా కేవలం రూ.10,200 మాత్రమే జీతం ఇస్తున్నారన్నారు. ఈఎస్ఐ కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు ఇప్పించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు. ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు ఇచ్చే విధంగా, కాంట్రాక్టు ఏజెన్సీలు లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుశీల ప్రభాకర్, హైమావతి బషీర, తదితరులు పాల్గొన్నారు.

వేరువేరు సంఘటనల్లో ఇద్దరి అదృశ్యం

- పోలీసు స్టేషన్‌లో కుటుంబ సభ్యుల ఫిర్యాదు
- కేసు నమోదు చేసుకున్న పోలీసులు





నవతెలంగాణ-జవహర్‌నగర్

వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

కౌకుర్‌లో..

త్రిపాటి అరుణ తన భర్త గోపి, కూతురు, కుమారుడితో కలిసి కౌకుర్‌లో నివాసం ఉంటున్నారు. నాలుగేండ్లుగా గోపి కొన్ని మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఏడాది క్రితం అతడు క్రింద పడి కాలికి గాయం కావడంతో అప్పటి నుంచి ఇంట్లోనే ఉంటున్నాడు. నిన్న సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతడి కోసం చుట్టుపక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం కుటుంబ సభ్యులు జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

దమ్మాయిగూడలో..

అగుళ్ల పద్మ తన ఇద్దరు కుమార్తెలు, కొడుకు కోడలుతో కలిసి దమ్మాయిగూడ లో నివాసం ఉంటున్నారు. ఆమె కొడుకు అగుళ్ల శివ కుమార్, (33)బుధవారం రాత్రి ఇంట్లో చెప్పకుండ, మొబైల్‌ను ఇంటిలోనే వదిలేసి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాక పోవడంతో శుక్రవారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె తన కొడుకు చైతన్యపురిలో ఉండే అతడి ఫ్రెండ్‌తో కలిసి ఎక్కడికో వెళ్లిపోయినట్లు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఆర్ ఆస్పత్రిలో గురుకుల విద్యార్థినికి శస్త్ర చికిత్స



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ 4వ వార్డులో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని నవ్యకు ఇటీవల కాలుకు గాయం కావడంతో కౌన్సిలర్ తుడుం గణేష్ సహకారంతో కండ్లకోయలోని సీఎంఆర్ ఆస్పత్రిలో శుక్రవారం శస్త్ర చికిత్స చేయించారు. విద్యార్థిని తండ్రి స్వామి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో తన కూతురు నవ్య 7వ తరగతి చదువుతుందని తెలిపారు. నవ్య ఇటీవల కిందపడడంతో మోకాలి కింది భాగంలో గాయమైందన్నారు. కాగా వెంటనే పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది స్థానికంగా ఉన్న సీఎంఆర్ ఆస్పత్రిలో చేర్పించారని చెప్పారు. సీఎంఆర్ హాస్పటల్ పీఆర్‌వో దుర్గప్రసాద్ రెడ్డితో కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడి ఆరోగ్య మిత్ర కార్డు ఇప్పించి ఉచితంగా శాస్త్ర చికిత్స చేయించారని వెల్లడించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఆస్పత్రి పీఆర్‌వో దుర్గ ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ తుడుం గణేష్, ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న సీఎంఆర్ హాస్పటల్ చైర్మెన్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ స్వర్ణలతకు 1వ టెలివిజన్ ఆరోగ్య సుశ్రుత-2024 అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వైద్య రంగంలో చేస్తున్న కృషికి గాను డాక్టర్ జి.స్వర్ణలతకు 1వ టెలివిజన్ ఆరోగ్య సుశ్రుత- 2024 అవార్డు వరించింది. శుక్రవారం ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగిన ఆరోగ్య సదస్సులో భారతదేశ వైద్య రంగానికి చేసిన సేవలకుగాను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయ చేతుల మీదుగా తెలంగాణ జీవన్‌ధాన్ ఇన్‌చార్జి స్వర్ణలత ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణలతను నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి భీరప్ప, డీన్ ప్రొఫెసర్ లీజా రాజశేఖర్, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న సొల్యూషన్స్-3 ఎక్స్ సంస్థ

నవతెలంగాణ-సిటీబ్యూరో

వేగవంతంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్‌లోని సమీవుల్లా మహమ్మద్, ముత్తుకుమరన్ గాంధీచే 2022లో స్థాపించబడిన సొల్యూషన్స్-3 ఎక్స్, యూఎస్ ఆరోగ్య సంరక్షణ రంగంలో విశ్వసనీయ శిక్షణా భాగస్వాముల్లో ఒకటిగా అభివృద్ధి చెందుతోంది. హెల్త్‌కేర్ ట్రెనింగ్‌లో ప్రత్యేకత గల ఈ సంస్థ యూఎస్ హెల్త్‌కేర్‌లోని రెండు గ్లోబల్ సర్టిఫికేషన్ బాడీలతో అనుబంధించబడిన ఏకైక శిక్షణా సంస్థగా అవతరించింది. కేవలం రెండేండ్లలో సొల్యూషన్-3 ఎక్స్ యూఎస్ హెల్త్‌కేర్ ట్రెనింగ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థల్లో ఒకటిగా తన స్థానాన్ని పదిలపరుచుకుంది. యూఎస్, భారతదేశంలోని వైద్యులు, ఆస్పత్రుల కోసం సేవలను అందించే 10కి పైగా పెద్ద సంస్థలతో ఏర్పడిన పొత్తులతో, సొల్యూషన్-3ఎక్స్ పరిశ్రమలో వ్యూహాత్మక ఆటగాడిగా నిరూపించబడుతోంది. సొల్యూషన్స్ 3ఎక్స్ భారతదేశంలోని అనేక కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహకారాన్ని ఏర్పరుచుకుంది. గడిచిన రెండేండ్లలో 15 ఎంఓయూలపై సంతకం చేసింది. విద్యార్థులకు కెరీర్‌లో పురోగతి, ఉద్యోగ నియామకాలకు భరోసా ఇస్తుంది. ఇంటరాక్టివ్ లెర్నింగ్, గేమిఫికేషన్ వంటి వినూత్న అభ్యాస పద్ధతులను ఉపయోగించి, సొల్యూషన్స్ 3ఎక్స్ ఇటీవల 80 మంది విద్యార్థులకు వారి సర్టిఫికేషన్ పరీక్షలను విజయవంతంగా క్లియర్ చేయడంలో సహాయపడింది. అంతే కాకుండా అర్హత గల విద్యార్థులకు ఉచిత అధునాతన కోర్సులను అందించడంతో పాటు ఉద్యోగ నియామక సహాయంతో విద్య పట్ల వారి నిబద్ధతను తెలుపుతుంది.

సీసీ రోడ్డు పనులు వేగవంతంగా చేయాలి



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజలు ఇబ్బందులు పడకుండా సీసీ రోడ్డు పనులు వేగవంతంగా చేయాలని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. శుక్రవారం డివిజన్ పరిధి మహాదేవపురం జే బ్లాక్‌లో సీసీ రోడ్డు పనులను, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల సహాయ సహకారాలతో దశలవారీగా పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నవాబ్ పాషా, బీసీ సెల్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, స్థానిక నాయకులు జగదీశ్వర్ రెడ్డి, నగేష్, సురేష్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ



- గొట్టిముక్కల వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

భవన నిర్మాణ కార్మికులకు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, గుర్తింపు కార్డులను పంపిణీ చేశాడు. కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీలోని శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘంకు చెందిన భవన నిర్మాణ కార్మికులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి సర్కిల్, కూకట్‌పల్లి డివిజన్ పార్క్, ప్రగతినగర్‌లో జరిగిన కార్యక్రమానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు వీరనగప్ప, అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు మోహనరావు, నర్సింహా, ప్రధానకార్యదర్శి కాశిం, శ్రీను, ఆగంరెడ్డి అంజనేయులు పాల్గొన్నారు.

ఆటోవాలాలకు అండగా బీఆర్ఎస్



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఆరు గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన ఆటోవాలాల జీవితాలను చిన్నాభిన్నం చేయడానికే కంకణం కట్టుకుందని, ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆటోవాలాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హైదర్ గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆటోలో ప్రయాణిస్తూ అసెంబ్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే మా ధ్యేయమంటూ ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం హర్షించదగ్గ విషయమే అన్నారు. ఉచిత బస్సు సదుపాయంతో అగమ్య గోచరంగా మారిన ఆటోవాలాలను ఆదుకునేందుకు ఎటువంటి ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోవాలాల సమస్యలను గుర్తించి రాష్ట్రంలో ఉన్న 6.50 లక్షల ఆటోవాలా కుటుంబాలకు నెలకు రూ.10,000 భృతి, చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆటోవాలాలకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన పోరాడుతామన్నారు.

సామాజిక దృక్పథంతో పని చేయాలి



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక దృక్పథంతో పని చేయాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం మూసాపేట్ సర్కిల్, కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని డివిజన్‌ల కార్పొరేటర్లు, జోనల్ ఆఫీస్ హెచ్‌ఓడీలు, డిప్యూటీ కమిషనర్లు, సర్కిల్ హెచ్‌ఓడీలు, లైన్ డిపార్ట్‌మెంట్లతో కూకట్ పల్లి జోన్ జోనల్ కమీషనర్ అభిలాష అభినవ్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా సివరేజ్ వ్యవస్థ, రోడ్డు, లింక్ రోడ్డు, చెరువుల సుందరీకరణ, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం గూర్చి వంటి పలు అంశాల పై జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించారు. అధికారులు, కాంట్రాక్టర్లు అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి, మంజూరి అయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ కాంట్రాక్టర్లకు తెలియజేశారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్

కూకట్‌పల్లి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్‌పల్లి జోన్, జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి సర్కిల్ 24లోని అన్ని డివిజన్‌ల కార్పొరేటర్లు, జోనల్ ఆఫీస్ హెచ్‌ఓడీలు, డిప్యూటీ కమిషనర్లు, సర్కిల్ హెచ్‌ఓడీలు, లైన్ డిపార్ట్‌మెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

పి.వి నరసింహారావుకు భారతరత్న

- హర్షం వ్యక్తం చేసిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత ప్రధాన మంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ పాములపర్తి వేంకట నరసింహారావుకు భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చి సత్కరించినందుకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తంచేశారు. 1921, జూన్ 28న జన్మించిన పి.వి.నరసింహారావు బహుభాషావేత్తే కాకుండా రచయిత, బహుభాషా కోవిదుడు, అపర చాణక్యుడిగా పేరుపొందడు. భారతదేశం ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ పివి నరసింహారావు భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న ఆర్థిక వ్యవస్థను



తిరిగి పట్టాలెక్కించిన ఘనుడని పేర్కొన్నారు. భారత రత్నకు అన్ని విధాల అర్హతలు ఉన్న ఆ మహనీయునికి భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గడ్డం రాంబాబు, చక్రధారి శ్రీరామ శర్మ, రాచపూడి ప్రభాకర్, హరి రాఘవేంద్ర, జనమంచి శశికుమార్, సింహాచలం శ్రీధరాచార్యులు, రుద్రావఝల సంజీవరావు, గురజాడ రంగారావు, మిర్యాల మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

భావితరాల శాస్త్రవేత్తలు నేటి విద్యార్థులే



- క్యూఎంఆర్ఎస్ఎంఏ చైర్మెన్ పి.శివయ్య
- నవజ్యోతి పాఠశాలలో ముగిసిన సైన్స్ ఫియస్టా 2024 ప్రదర్శనలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భావితరాల శాస్త్రవేత్తలు నేటి విద్యార్థులేనని క్యూ.ఎం.ఆర్.ఎస్.ఎం.ఏ. చైర్మెన్ పి.శివయ్య పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్, పట్వారి నగర్ నవజ్యోతి పాఠశాలలో రెండు రోజులపాటు జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫియస్టా 2024) శుక్రవారం నాడు జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆయనతో పాటు సంఘం ప్రతినిధులు, నవజ్యోతి విద్యాసంస్థల చైర్మెన్, కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు తిలకించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారిలోని సృజనాత్మకతను వెలికితీస్తే సమాజం గర్వించదగ్గ స్థాయికి ఎదుగుతారని ఆకాంక్షిం చారు. పాఠశాల చైర్మెన్, కరెస్పాండెంట్ ఎం.ఇందిరా రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నామన్నారు. సుమారు 185 వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులు తయారు చేశారు. ప్రధానంగా విద్యార్థులు, అధ్యాపకులు శ్రమించి భారతదేశ చిత్రపటం వేసి అందులో రాష్ట్రాలను, పట్టణ ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన కట్టడాలను, కళారూపాలతో పాటు ఆయా రాష్ట్రాల సాంప్రదాయేతర దుస్తులతో విద్యార్థుల వేసిన వేష ధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు ఆదిత్య కృష్ణ, రూపాంజలి, ఏ.ఆర్.సి.బాబు, కృష్ణారెడ్డి, మాధవ రెడ్డి, కుత్బుల్లాపూర్ క్యూ.ఎమ్.ఆర్.ఎస్.ఎం.ఏ. సంఘం అధ్యక్షులు రావుల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చింతల మహేష్ కుమార్ యాదవ్, కోశాధికారి జె.దయాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం పాఠశాల క్యాంపస్ లో వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను ప్రదానం చేశారు.

గృహజ్యోతి పథకం దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన 6 గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుంచి శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ పర్వం ప్రారంభమైంది. కాగా రంగారెడ్డి నగర్ డివిజన్లోని గాంధీనగర్ వార్డు కార్యాలయంలో సిబ్బందితో కలిసి విద్యుత్ శాఖ అధికారులు దరఖాస్తు ఫారాలను స్వీకరి స్తున్నట్లు ప్రాగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ శంకర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులతో కలిసి కార్యాలయాన్ని పర్యవేక్షించారు. సంబంధిత లైన్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్‌లు సి.రాజు, వి.రవి, జూనియర్ అసిస్టెంట్ పూజలు దరఖాస్తులు పరిశీలించి స్వీకరించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు రిసిప్ట్‌తో పాటు రేషన్ కార్డు ఆన్లైన్ నెంబరు ఫారం,ఆధార్ కార్డు నెంబరు, కరెంట్ బిల్లు నంబరు కల జిరాక్స్ ధ్రువపత్రాలను అందజేయాలని అధికారులు తెలిపారు. దీనికి ఏడీఈ.ఉదయ్ కుమర్, ఏ.ఈ.సచ్చిదానంద్‌లు ఇన్‌చార్జిలుగా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జల్దా లక్ష్మీనాద్, వెంకటసాయి, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్
- గోడ పత్రిక పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జేఎన్టీయూ ప్రగతినగర్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన పాల్గొని ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి పెను భారం మోపిందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చిందని దీంతో కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ఏదైనా యాక్సిడెంట్లు జరిగే మరణాలు జరిగితే డ్రైవర్ల నిర్లక్ష్యం లేకుండానే వారు ఎలాంటి తప్పు లేకుండానే వారికి పదేండ్ల జైలు శిక్ష ఏడు లక్షల జరిమానా వేయాలని చట్టాలు చేసిందన్నారు. 2019 మోటర్ వాహన చట్టాన్ని తీసుకొచ్చి అనేక చలాన్లు వేస్తుందని అన్నారు. ఇప్పటికే ఆటో డ్రైవర్ల బతుకులు అగమ్య గోచరంగా మారాయని ఒకవైపు కిరాయిలు లేక, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో ఈనెల 16న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో రవాణా రంగ కార్మికులతో పాటు ఇండస్ట్రీస్ కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆటో యూనియ న్ జిల్లా అధ్యక్షులు సుధాకర్, సీఐటీయూ మండల నాయకులు బి.రాములు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మహేష్ రెడ్డి, సుభాష్ రెడ్డి, లింగారెడ్డి, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్‌లోని పారిశ్రామిక ప్రాంతంలో దేశ వ్యాప్త గ్రామీణ బంద్ పట్టణ ప్రాంతాల్లో సెక్టోరియాల్ సమ్మెను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను శుక్రవారం సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆవిష్కరించారు. అనతరం ఆయన మాట్లాడుతూ.. నిరంకుశ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీకి, కార్మికులకు మధ్య జరుగుతున్న దేశ వ్యాప్త సెక్టోరియాల్ సమ్మెను దేశంలోని ప్రతి వ్యక్తి జయప్రదం చేయాలన్నారు. దేశంలో ఆకలి మంటలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, ఆకలితో అలమటిస్తున్న ప్రపంచ 126 దేశాల్లో మన దేశ స్థానం 111 వ స్థానంలో ఉన్నదని, దేశంలో అచ్చే దిన్, ఆత్మ నిర్భర్ భారత్ అంటే ఇదేనా మేకిన్ ఇండియా అంటే ఇదేనా అన్నారు. మన తెలంగాణలోని సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణ చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగు లేబర్ కార్డులను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారు కార్మికునికి 12 గంటల పని భారం చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నది ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా కార్మికులకు వర్తించే ఈపీఎస్ పెన్షన్ రూ.10,000 కు పెంపు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, పండించిన పంటకు ఎంఎస్పి (మినిమం సపోర్ట్ ప్రైస్) ఇవ్వాలని కోరుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్, శ్రీనివాసు, వినోద్, లక్ష్మి, వనిత, సబితా పాల్గొన్నారు.



దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోడ పత్రిక పోస్టర్ ఆవిష్కరించిన సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్..
నవతెలంగాణ-బాలానగర్



ఫిబ్రవరి 16 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి..
సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట: ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా రైతులు,కార్మికులు తలపెట్టిన బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆస్బెస్టస్ కాలనీ, గాంధీనగర్ ప్రాంతాల లోగల కార్యాలయాల వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల గత సంవత్సరం రూ.3,500 గా ఉన్న క్వింటాల్ బియ్యం ప్రస్తుతం రూ.5,500 చేరిందని దానికి ప్రధాన కారణం ప్రధాని మోడీ బీజేపీ తీసుకుంటున్న నూతన రైతు చట్టాల వల్లనేనని, అన్ని నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరగడానికి కారణం మోడీ అవలంబిస్తున్న వ్యాపారస్తుల పక్షపాత కారణమని అన్నారు. అన్ని వస్తువులను పండించే రైతులకు మాత్రం ఎలాంటి లాభపడట్లేదని అలాంటి చట్టాలను అడ్డుకొని కనీస మద్దతు ధర కల్పించుకోడానికి సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చెయ్యడానికి అన్ని కార్మిక సంఘాలు పనిచేస్తున్నాయని కార్మిక శక్తి ఎక్కువగా ఉన్న కుత్బుల్లాపూర్‌లో కూడా సమ్మెను దిగ్విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నాగప్ప, శాఖ అధ్యక్షుడు బాలాజీ, నాయకులు మోహన్ రావు,సలీం,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ.. సర్టిఫికెట్‌ల పంపిణీ



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో, మూసాపేట్ జనతా నగర్‌లోని కుట్టు మిషన్ సెంటర్‌లో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు, మూసా పేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆయన కార్యాల యంలో, శిక్షణ సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఖార్డు స్వచ్ఛంద సంస్థతో మాట్లాడి ఉచితంగా శిక్షణ ఇప్పించడమే కాకుండా, మొదటి విడతలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు తన సొంత ఖర్చులతో కుట్టు మిషన్‌లను అందించారని తెలిపారు. డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, రవి సింగ్, మనోజ్, అక్బర్, దస్తగిరి, అరుణ్, శివాని తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం... మహాదానం..



- శ్రీ సాయిగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానమని శ్రీ సాయిగణేష్ ఉత్సవ కమిటీ సీనియర్ సభ్యులు మోతే రాజేశ్వర్, జింకల వెంకటేష్ ముదిరాజ్‌లు అన్నారు. శుక్రవారం అమావాస్య సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్, పంచశీల కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవే లక్ష్యంగా గత కొన్నేండ్ల క్రితం శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సంస్థను స్థాపించి పేద విద్యార్థులకు, పేద ప్రజలకు, తోచినంతలో కమిటీ నేతృత్వంలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాండూరు భాశయ్య, వెంకట సూర్యనారాయణ, ఆరే రామ కృష్ణ ముదిరాజ్, ఎస్.సంజీవ్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న (ఆదివారం) జరిగే సూరారం కట్టమైసమ్మ జాతరకు విచ్చేయాలని అలయ కమిటీ సభ్యులు, సూరారం గ్రామ పెద్దలు శుక్రవారం సుభాష్ నగర్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డిను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసారు. కమిటీ సభ్యులతో జాతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఎంఆర్‌యూసీఈటీ-2024 అడ్మిషన్ అండ్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష

- మెరిట్ విద్యార్థులకు రూ.5 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లు
- మార్చి 23, 24 తేదీల్లో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్లారెడ్డి విశ్వవిద్యాలయం మార్చి 23, 24 తేదీల్లో అడ్మిషన్ కమ్ స్కాలర్‌షిప్ టెస్ట్ (ఎంఆర్‌యూసీఈటీ-2014)ని నిర్వహిస్తోంది. మెరిట్ విద్యార్థులకు రూ.5 కోట్ల విలువైన స్కాలర్‌షిప్‌లను అందజేయనుంది. మార్చి 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ ప్రవేశ పరీక్ష దేశంలోని అన్ని రాష్ట్ర బోర్డులు, సెంట్రల్ బోర్డ్ అండ్ ఇతర గుర్తింపు పొందిన సంస్థల విద్యార్థులు, అంతర్జాతీయ విద్యార్థులు అర్హులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సందర్భంగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వీఎస్‌కే రెడ్డి మాట్లాడుతూ "మా విశ్వవిద్యాలయంలో వత్తిపరమైన నైపుణ్యంతో పాటు సంస్కృతి, నైతికత గల సాధికారత ఉన్న యువతకు విలువ ఆధారిత ఉన్నత విద్యను అందించి సమర్థులైన విద్యార్థులను ప్రపంచానికి అందించడమే మా లక్ష్యం. ఈ విద్యా సంవత్సరంలో, మెరిట్ ఉండి ఆర్థికంగా వెనుకబడిన



వర్గాలకు మద్దతు ఇవ్వడానికి మేం అనేక స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెట్టాం. ఎంఆర్‌యూసీ ఈటీ విద్యార్థులకు అద్భుతమైన స్కాలర్‌షిప్‌లను పొంది, విశ్వవిద్యాలయంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను పొందేందుకు అనువైన అవకాశం. విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.mallareddyuniversity.ac.in" సందర్శించడం ద్వారా పరీక్ష వివరాల గురించి మరింత తెలుసుకోవచ్చు. ఈ పరీక్ష ప్రాథమికంగా విద్యార్థి నాలెడ్జ్ బేస్, స్కిల్ సెట్‌ను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. ఇది వారికి సంస్థలో స్కాలర్‌షిప్ లేదా కోర్సు సీటును ప్రదానం చేస్తుంది' అని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఎల్.నరేందర్‌రావు 9849020296ను సంప్రదించవచ్చు.

వర్చుసా జటాయులో సెయింట్ మార్టిన్ విజయం



- సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరానికి గాను గౌరవప్రదమైన వర్చుసా జటాయు సీజన్ 3 ఐడియాథాన్‌లో కళాశాల జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల యాజమా న్యం శుక్రవారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి ంది. ఈ విజయం సాధించడంలో కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి. సంతోష్ కుమార్ కీలక పాత్ర పోషించారన్నారు. కళాశాల చెందినటువంటి జట్టులో బాశెట్టి పవన్ కుమార్, అమిరినేని ఏంజెల్, మేరీ పౌలినా, చిప్పల చిన్మయి, మీరిపెల్లి సంజన, పల్లెమీడి విహారి, ఉండగా టీమ్ దేశవ్యాప్తంగా వేలాది టీమ్‌లను అధిగమించి అత్యధికంగా సంవత్సరానికి 6.5 లక్షల ఎల్‌పిఏ, 1000 రివార్డ్ తోపాటు విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందించారు. కళాశాలకు చెందినటువంటి మేరీ పౌలినా, చిప్పల చిన్మయి, మీరిపెల్లి సంజన, పల్లెమీడి విహారి, ఎల్‌ఎల్‌ఎం, ఎస్‌ఎల్‌పి, ఎంఎల్, ఏఎల్ వంటి అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకుంటూ హెల్త్‌కేర్ అల్ చాట్‌బాట్‌ను ఒక వినూత్న ప్రాజెక్ట్‌ను రూపొందిం చారు. ఈ సందర్భంగా కళాశాల యాజమా న్యం మాట్లాడుతూ.. ఈ విజయం సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఔత్సాహిక సాంకేతిక నిపుణులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తు, నూతన ఆవిష్కరణలను కొనసాగిస్తూనే, సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సాంకేతికత అకాడెమి యాలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రూప్ డైరెక్టర్, విద్యార్థులు పాల్గొన్నారు.

హెూటల్లో అరిటాకుల్లో భోజనం.. యజమానురాలికి సన్మానం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,129 సూరారం డివిజన్ పరిధిలోని వెంకట్ రామ్ నగర్ బచ్చన్ స్కూల్ ఎదురుగా రాధిక అనే మహిళ ప్లాస్టిక్ ప్లేట్లు వాడకుండా అరిటాకుల్లో భోజనం అందిస్తానని, తాను ఈ హెూటల్లో పర్యావరణాన్ని కాపాడే విధంగా నడిపిస్తున్నానని తెలిపింది. అది చూసి పర్యావరణ ప్రేమికుడు భారత్ వికాస్ పరిషత్ అబ్దుల్ కలాం బ్రాంచ్ కార్యదర్శి కోల రవీందర్ ముదిరాజ్ శుక్రవారం రాధికాకు శాలువతో సత్కరించారు. భోజన ప్రియులు ఇలాంటి హెూటల్లో అరిటాకుల్లో భోజనం చేసి, పర్యావరణానికి సహకరించాలని కోరారు. ఇలాంటి హెూటల్ యజమానులకు జీహెచ్ఎంసీ వారు వివిధ కాలనీ సంఘాలు దేవస్థాన కమిటీలు సహకరించాలని పర్యావరణాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎవరైనా పార్సెల్ కొరకు వచ్చినట్టయితే ఇంటి నుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఎవరైనా హెూటల్ యజమానులు ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనాలు వడ్డిస్తే అటువంటి వారిపై జీహెచ్ఎంసీ వారు కఠిన చర్యలే కాకుండా, చెత్త సేకరించేవారు ప్లాస్టిక్‌తో తయారైన ప్లేట్లను సేకరించకుండా జీహెచ్ఎంసీ వారు ఆదేశించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్ వేణు, సంతోష్ పాల్గొన్నారు.

తెలుగు తేజస్సును ప్రపంచానికి చాటిన మహనీయుడు పీవీ..



నవతెలంగాణ-ధూల్ పేట్

తెలుగు తేజస్సును ప్రపంచానికి చాటిన మహనీయుడు పీవీ అని బీఆర్ఎస్ నాయకుడు ఎస్.పి.క్రాంతి కుమార్ అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపి, ఆయన చిత్ర పటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీ ఆయన హయాం లోనే అనేక ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. ఆలస్యమైనా పీవీకి ఈ గౌరవం దక్కడం ప్రతి తెలుగువారికి గర్వకారణమని తెలిపారు.

బీఎస్ఏ అవార్డుకు రూబీ స్టీవెన్సన్ ఎంపిక



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబర్‌పేటకి చెందిన రూబీ స్టీవెన్ సన్ సర్వీస్ సొసైటీ అవార్డుకు ఎంపికయ్యారు. సొసైటీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ శుక్రవారం ఆయనకు ఆహ్వానపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రూబీ స్టీవెన్సన్ మాట్లాడుతూ.. తనను అవార్డుకు ఎంపిక చేసి నందుకు బహుజన సాహిత్య అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 11న తిరుపతిలో నిర్వహించే బహుజన రచయితల 7వ దక్షిణ భారత మహాసభలో ఆయనకు అవార్డు అందజేయనున్నారు.

ప్రశ్నించే గొంతులను అణిచి వేయాలనే కుట్ర

పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్



నవతెలంగాణ-అంబర్‌పేట

తెలంగాణ రాష్ట్రంలో అమిత్ షా పోలీసుల పాలన నడుస్తుందని పౌర హక్కుల సంఘం నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏతో దాడులు చేయిస్తుందని ఇటీవల ఎన్ఐఏ దాడులు ఎదుర్కొన్న వీక్షణం మాస పత్రిక ఎడిటర్ వేణుగోపాల్ ఆరోపించారు. హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 36కు పైగా ఊపా కేసులు పెట్టించిందన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను అణిచి వేయాలనే కుట్ర గత ప్రభుత్వం చేసిందని, గత ఏడాది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తాను రాసిన వ్యాసం పట్ల కేసు పెట్టారని.. ఆ కేసును ఇప్పుడు ఎన్ఐఏ విచారిస్తుందన్నారు. విప్లవ రచయితల సంఘం (విరసం) తనను బహిష్కరించి 14 ఏండ్లు అవుతుందని, కానీ ఇప్పుడు ఎన్ఐఏ విచారణలో విరసం సభ్యుడిగా చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తానన్నారని కానీ ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. నిజంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని ఢీకొట్టాలంటే రాష్ట్రంలో ఊపా చట్టాన్ని , గతంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణ రావు, ప్రతినిధి నార్ల రవి తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న భూములను పరిరక్షించాలి

- ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

అన్యాక్రాంతమవుతున్న భూములను పరిరక్షించాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ కోరారు. వక్ఫ్ బోర్డు చైర్మెన్‌గా నియమితులైన సయ్యద్ అజ్మతుల్లా హుసేనికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దారుల్ షిఫా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ భూములు కబ్జాలకు గురికాకుండా చూడడంతోపాటు ఇప్పటికే అన్యాక్రాంతం ఆయన భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డుకు నూతన చైర్మెన్ నియామకాన్ని ప్రక్షాళనకు, మార్పునకు సంకేతంగా భావిస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డుకు జ్యుడిషియల్ అధికారాలు కల్పించాలని కోరుతూ ఎంపీజే ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి మెమోరాండం అందించామని ఆయన గుర్తుచేశారు.

'నో ఎంట్రీ పేరుతో పోలీసులు అత్యుత్సాహం మానుకోవాలి'

- సీఐటీయు ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్‌కి వినతి పత్రం



నవతెలంగాణ-ధూల్ పేట్

నో ఎంట్రీ పేరుతో పోలీసులు అత్యుత్సాహం మానుకోవాలని సీఐటీయు రవాణా రంగం నాయకులు కోటయ్య అన్నారు. సీఐటీయు రవాణా రంగం సౌత్ జిల్లా ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ పోలీసులు కొత్తగా ప్రవేశపెట్టినటువంటి నో ఎంట్రీ టైమింగ్ మార్పులతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ పేరుతో పోలీసులు ఎంతోమంది వాహనదారులపై చలాన్లు విపరీతంగా విధించడం జరుగుతుందన్నారు. ఇది కార్మికులకు చాలా ఇబ్బంది కలిగించే అంశమని, దీనిని వెంటనే మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు రంగం కార్మికులు అజయ్, జుబేర్, బాబా, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి


- ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్



నవతెలంగాణ-ధూల్ పేట్

రవాణా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. 16న జరుగుతున్నటువంటి మద్దూర్ కిసాన్ సమ్మెలో ట్రాన్స్ ఫోర్ట్ రంగం కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఐఎస్ సదన్ ఆలం కుందుమిరి యూనియన్ ఆఫీసులో ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ట్రాన్స్ ఫోర్ట్ యూనియన్ నాయకులు ఎల్ కోటయ్య, అలీ అబ్బాస్, హాజరై మాట్లాడారు. ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంలో తీసుకొచ్చినటువంటి చట్టాలు, డ్రైవర్లకి చాలా ప్రాణ సంకటంగా ఉన్నాయన్నారు. 16న జరుగుతున్నటువంటి, ఆల్ ఇండియా మజ్దూర్ కిసాన్ సమ్మెలో రవాణా రంగం కార్మికులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తారు, బిక్షం రెడ్డి, ప్రకాష్ , బాబా, జాబే, హబీబ్, నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఎదురు దాడి చేసి హత్య చేసిన మహిళ



నవతెలంగాణ- అంబర్‌పేట:

తనపై అసభ్యంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిపై ఓ మహిళ ఎదురు దాడి చేసి హత్య చేసిన సంఘటన అంబర్‌పేట పిఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో నివాసముండే ఓ మహిళ కూలీ పని చేసుకుని జీవిస్తోంది. సాయంత్రం సమయంలో రొట్టెలు అమ్ముకుం టోంది. అయితే అదే ప్రాంతంలో నివాసముండే వహీద్ పాషా (37) కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అప్పుడప్పుడు ఆ మహిళ దగ్గర రొట్టెలు తీసుకునేవాడు. ఈ క్రమంలో వహీద్ పాషా ఈనెల 8న గురు వారం రాత్రి తాగిన మైకంలో ఆమె ఇంటికి వెళ్ళాడు. ఈ క్రమంలో ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె అతనిపై తిరుగుబడి రోకలి బండతో కడుపులో గుద్దింది అతని గొంతు గట్టిగా పట్టుకుంది. దాంతో అతను పడిపోయాడు. ఆ మహిళ భయపడి అంబర్‌పేట పీఎస్‌లో విషయం తెలిపింది. పోలీసులు వెళ్లి చూడగా వహీద్ పాషా మృతి చెంది ఉన్నాడు. పోలీసులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

మా లా కళాశాల భవనం మాకు కావాలి

లా విద్యార్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాగ్‌లింగంపల్లిలో ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ లా కళాశాలలలో కొంతకాలంగా అవస్థలు పడుతున్నామని, తమ లా కళాశాల భవనం తమకు కావాలని లా విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు లా కళాశాల ప్రిన్సిపాల్ డా.సజనకు లా కళాశాల విద్యార్థులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ నెలలో విద్యార్థులతో కనీసం ఒక్క మాటైనా చర్చించకుండా ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం నియంతృత్వ ధోరణిలో అసలైన లా కళాశాల భవనం నుంచి వేరే భవనానికి మార్చారని తెలిపారు. కానీ అక్కడ బాత్రూం సౌకర్యం కానీ మంచి నీరు సౌకర్యం కానీ లేవని, అనేకరకాలుగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తమ భవనమే కావాలని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లను సంప్రదించగా డిగ్రీ కళాశాల కోసం సంస్థ వాళ్ళు ఎన్ఏఏసీ కోసం ప్రయత్నిస్తున్నారని.. అందువల్ల వారు లా భవనాన్ని కొన్ని నెలలు వాడుకుంటారని చెప్పారన్నారు. ఎన్ఏఏసీ ఇన్‌స్పెక్షన్ అయ్యేవరకు వేచి చూడాలని విద్యార్థులను వారు కోరినట్టు తెలిపారు. తీరా నాలుగు నెలలు సమయం తరువాత అడుగగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారన్నారు. తమ భవనంలో తమకు తరగతులు జరగకపోతే ఉస్మానియా యూనివర్సిటీని సంప్రదిస్తామని వెల్లడించారు.

క్రీడా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

క్రీడా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సీఐటీయు సౌత్ కార్యదర్శి యం. శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయు సౌత్ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా గేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడా సంస్థలో అతి తక్కువ వేతనాలు కార్మికులకు ఇస్తు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నరన్నారు. ఆర్ఎల్‌సీలో వాగ్దానాలు కార్మికులకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడా యాజమాన్యం వెంటనే అమలు చేసే విధానంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, రఘునాథ్, వెంకటేష్, ముత్తు, బుచి రెడ్డి, శ్రీకాంత తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తూ దేశ వ్యాప్త భారీ సమ్మె'

- తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మోడీ ప్రభుత్వ వినాశకరమైన కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తూ 16న దేశ వ్యాప్త భారీ సమ్మె నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. భారత్ బంద్‌లో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రవాణా రంగా కార్మికులు ట్రాన్స్ పోర్టు బంద్ పాటించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్టు జేఏసీ నిర్వహించిన మీడియా సమావేశంలో 'ట్రాన్స్ పోర్టు బంద్' వాల్ పోస్టర్ ను జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఏఐటీయూసీ), వి.మాంయ్య (బిఆర్‌టీయు), రాజేందర్ రెడ్డి (లారీ యజమానుల సంఘం), షేక్ సలావుద్దీన్ (క్యాబ్ జేఏసీ), ట్రాన్స్ పోర్టు జేఏసీ నేతలు నగేష్, తిరుమలేశ గౌడ్, ప్రేమ్ చందర్ రెడ్డి, సిహెచ్.జంగయ్య ఎస్.కె.లతీఫ్, నిరంజన్ తదితరులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బి.వెంకటేశం మాట్లాడుతూ భారత ప్రభుత్వం భారతీయ శిక్షాస్మృతి స్థానంలో భారతీయ న్యాయ సంహిత-2023ని తీసుకొచ్చిందని, ఐపీసీ సెక్షన్ 304(ఎ) ప్రకారం ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌కు గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష పడుతుందని, కొత్త భారతీయ న్యాయ సంహిత విభాగం రెండుగా విభజించబడిందని, మొదటి సెక్షన్‌లో ప్రాణాంతక ప్రమాదాలకు ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా, రెండవ సెక్షన్‌లో 'హిట్ అండ్ రన్' కేసుల విషయంలో 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని తెలిపారు. బీఎన్ఎస్ కంటే ఐపీసీలో శిక్షలు న్యాయమైనవని స్పష్టమైందని, ఈ నిబంధనలు అమలైతే డ్రైవర్లు రోడ్లపై కాకుండా జైళ్లలో ఉండాల్సి వస్తుందని, ఈ క్రూరమైన చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. 16న డ్రైవర్లు, రవాణారంగా కార్మికులు ఒక రోజు సమ్మె చేయాలని బి.వెంకటేశం విజ్ఞప్తి చేశారు.



సమ్మె జయప్రదం చేయండి

- కామ్రేడ్ నారాయణ మేఘజీలోఖండే 127వ వర్ధంతి సభలో వక్తల పిలుపు

నవతెలంగాణ-ముషీరాబాద్

భారత కార్మిక ఉద్యమ నిర్మాత నారాయణ మేఘజీ లోఖండే, పోరాట స్ఫూర్తితో సమ్మె జయప్రదం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవనంలో భారత కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ నారాయణ మేఘజీ లోఖండే 127వ వర్ధంతి సందర్భంగా16న దేశ వ్యాప్తంగా జరిగే జాతీయ సమ్మెను భారత్ బంద్ చేయాలని, బహుజన, వామపక్ష కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏఐసీటీయు, బీఎల్‌టీయు, టీఎఫ్‌టీయు, బీఎఫ్‌టీయు, టీబీసీటీసీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో బీఎల్‌టీయూ రాష్ట్ర నాయకులు కే మధు, టీఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష లు యస్, యం, ఖాలిల్, ఎఐసీటీయు రాష్ట్ర నాయ కులు కర్రె, దనయ్య, ఆసంఘటిత రంగ కార్మిక సంఘా ల సమాఖ్య రాష్ట్ర నాయకులు యాదగిరి, బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్దిరాములు, ఎఐసీటీయు, రాష్ట్ర అధ్యక్షులు జె.అనిల్ కూమర్, టీఎఫ్‌టీయూ, రాష్ట్ర అధ్యక్షులు కచం సత్యనారాయణ, టీ బీయన్‌సి కేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రసాద్ హాజరయ్యారు. బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్, సిద్దిరాములు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న అధిపత్య కార్పొరేట్ కాషాయ కరణ ఆర్థిక విధానాలతో ప్రభుత్వం రంగాన్ని ధ్వంసం చేసి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి అత్యంత ప్రీతి పాత్రులైనా ఆదానీ, అంబానీల ప్రైవేట్ కంపెనీల అభివృద్ధి చెందేవిధంగా చర్యలు చేపట్టిందన్నారు. కుల జనగణన చేపట్టాలన్నారు. వేత నం పరిశ్రమపై పెట్టినా ఆంక్షలు, జీఎస్‌టీని రద్దు చేయాలని, ఈ సమావేశంలో బీఎల్‌టీయూ నాయకు లు రాజేందర్, శంకర్, ఎఐసీటీయు నాయకులు సయ్యద్, శివాజీ, పి.యాదగిరి, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

16న కార్మిక సమ్మె విజయవంతం చేస్తాం

- తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల పిలుపు
- కార్మిక సంఘాల సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న కార్మిక సమ్మె విజయవంతం చేస్తామని తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఆల్ ఇండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ రోడ్డు ట్రాన్సు ఫోర్టు వర్కర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న తలపెట్టిన జాతీయ సమ్మె వాల్ పోస్టర్‌ను రాంనగర్‌లో ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ జనంల్ సెక్రెటరీ జి ఆర్ రెడ్డి, అధ్యక్షులు చంద్ర ప్రకాష్, ఎంప్లాయిస్ యూని యన్ కార్యదర్శి రాఘవులు, బర్కత్‌పూర డిపో సెక్రెటరీ రాజేందర్, హైదరాబాద్ రీజినల్ నాయకులు ఎస్ కృష్ణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసులలో శిక్షలు పెంచే భారత న్యాయ సంహిత చట్టం లోని సెక్షన్ 106ను రుద్ద చేయాలి, 4 లేబర్ కోడ్స్ విద్యుత్ సవరణ బిల్లు- 2022ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం నేషనల్ మానిటైజేషన్ పైప్లాప్ రద్దు చేయాలని తెలిపారు. పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ డ్యూటీని, రాష్ట్ర వ్యాట్‌ను తగ్గించాలన్నారు. ఆర్టీసీలపై పన్నుల భారం తగ్గించి కార్మికుల సమస్యలపై యూనియన్లతో యాజమాన్యం చర్చలు జరపాలన్నారు. ఆర్టీసి కార్మికులపై వేధింపులు ఆపాలి. ఎం.టి.డబ్ల్యు. యాక్ట్ ప్రకారం డ్యూటీలు ఉండాలని కోరారు. విద్యుత్ బస్సులకు ఇచ్చే సబ్సిడీ ఆర్టీసీకి ఇచ్చి బస్సులు కొనేలా స్కీంలో మార్పులు చేయాలన్నారు. టూరిస్టు పర్మిట్ పాలసీని రద్దు చేయాలని, ఆర్టీసీలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ మరింత పెరిగింది

- గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఎక్స్‌పో సదస్సులో వక్తలు
- అవార్డులు అందించిన ఎక్స్‌పో గైలాక్సీయా



నవతెలంగాణ-అంబర్‌పేట:

హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగం గణనీయమైన ప్రగతి సాధించిన నేపథ్యంలో కార్పొరేట్ గిఫ్టింగ్ కల్చర్ మరింత పెరిగిందని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం హైటెక్స్‌లో జరుగుతున్న గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఎక్స్‌పో 2024 సందర్భంగా సెమినార్ జరిగింది. ఐటీ, ఇండస్ట్రియల్, ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్స్, బిజినెస్, ఎడ్యుకేషన్ రంగాలకు చెందిన ప్రతినిధులు పూజ పటోడియా, ప్రియాంకరెడ్డి, డాక్టర్ మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ, ఫార్మా ఇండస్ట్రియల్ రంగాల్లో ఉద్యోగులకు గిఫ్టులు ఇవ్వడం ద్వారా వారిని మరింత ఉత్సాహంగా పని చేసేలా చేస్తాయని తెలిపారు. కార్పొరేట్‌లు గిఫ్ట్ అండ్ స్టేషనరీ కోసం గిఫ్ట్ కూపన్స్, గిఫ్ట్ పాస్‌లు, గిఫ్ట్ కార్డులు కోసం ప్రత్యేకంగా పరిశోధన చేస్తారని తెలిపారు. ఈనేప థ్యంలో దేశవ్యాప్తంగా ఏటా గిఫ్ట్ అండ్ స్టేషనరీ వ్యాపారం రూ.4500 కోట్ల వరకు జరుగుతోందని స్పష్టం చేశారు. గిఫ్టింగ్ ఇండస్ట్రీని మరింత విస్తరించే దిశగా దేశ, విదేశాలు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రత్యేక ఉత్పత్తులు ఈ జీఎస్ఐ ఎక్స్‌పో లో ప్రదర్శిస్తున్నామని ఎక్స్‌పో ఇంచార్జీ రాఖీ ముఖర్జీ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూజ పటోడియా, ప్రియాంక రెడ్డి, డాక్టర్ మూర్తి, డాక్టర్ సీఎస్ తస్నీమ్ షరీఫ్, రీచాసింగ్, సూర్య, డాక్టర్ ఉషా ఎనమంద్ర, సాధన ఇంటర్నేషన్ నలంద, పుల్లారెడ్డి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్, మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రతినిధులకు ఈ సందర్భంగా అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పో ఇన్‌చార్జీ రాఖీ ముఖర్జీ మాట్లాడుతూ శనివారం వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని వివరించారు.

యావత్ కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటం



నవతెలంగాణ-చాంద్రాయణ గుట్ట

యావత్ కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దామని సీఐటీయు చాంద్రాయణ గుట్ట జోన్ కార్యదర్శి ఎస్ కిషన్ అన్నారు. సీఐటీయు చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని నిరసన ధర్నా కార్యక్రమం జంగిరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ అధికారంలో వచ్చినప్పటి నుంచి మతోన్మాద కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలకు ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. యావత్ కార్మిక సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గౌస్ ఖదీర్, జమల్ ఇసుఫ్, బషీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతుల జీవితాలు, జీవనోపాధిపై అనాగరిక దాడులకు పాల్పడుతోంది

- 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి
- సమ్మెకు వామపక్ష యువజన సంఘాల సంపూర్ణ మద్దతు
- డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ హామీలు ఏమయ్యాయని వామపక్ష యువజన సంఘాల నేతలు ప్రశ్నించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర.పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌లు మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా యువజనులు సైద్ధాంతిక రాజకీయ ఆర్థిక పోరాటాలు నిర్వహించాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యంతో నిరుద్యోగ రేటు పెరిగి, తిరోగమనం వైపు దేశం అడుగులు వేసిందని దీనికి ప్రధాన కారణం మోడీ నిరంకుశ విధానాలేనని ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిరంకుశంగా రద్దు చేసి, కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేశారన్నారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, నేతలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'అత్యంత అవినీతి ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్'

- ఎమ్మెల్సీ కవిత ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తామనడం సిగ్గుచేటు
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అత్యంత అవినీతి ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే అసెంబ్లీలో మహాత్మాజ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు, ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించడం సిగ్గు చేటని విమర్శించారు.ధర్నా చౌక్ వద్ద ధర్నాలను నిషేధించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి 12న ధర్నా చేస్తామని కవిత ప్రకటించడం అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత ధర్నా చేయడానికి అనుమతి ఇవ్వరాదని రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని, పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు అనుమతి ఇస్తే ఉద్యమకారులంతా ఐక్యంగా అడ్డుకుంటామని, ఆపై జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకున్న కల్వకుంట్ల కుటుంబానికి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఎదుట పెట్టాలన్న ఆలోచన ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీ-జేఏసీ ఛైర్మెన్, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తామని ప్రకటిస్తే అర్ధరాత్రి ఆయన ఇంటిని ముట్టిడించి తలుపులు పగలగొట్టి అరెస్టు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని, కేసీఆర్ కుటుంబాన్ని భూస్థాపితం చేసినప్పుడే తెలంగాణ ఉద్యమకారులకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత ధర్నా చేయాలనుకుంటే ముందుగా గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి ముక్కును నెలకు రాసి ధర్నా చేయాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ రామగిరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ క్లబ్ కార్మికులకు ఉపాధి కల్పించాలి

- తెలంగాణ ఫ్యామిలి క్లబ్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జెల్ల పరమేష్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకు న్న నిర్ణయంతో ఫ్యామిలీ క్లబ్బు మూతపడి సుమారు 10వేల మంది రోడ్డున పడ్డారని తెలంగాణ ఫ్యామిలి క్లబ్స్ వర్కర్స్ యూనియ న్ రాష్ట్ర అధ్యక్షుడు జెల్ల పరమేష్ గౌడ్ అన్నారు. ఫ్యామిలీ క్లబ్లలో 20ఏళ్ళుగా పనిచేస్తున్న కార్మికులకు జీవనోపాధి కల్పించడంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహ రించిందని ఆరోపించారు. తాము పనిచేసిన ఫ్యామిలీ క్లబ్లను మూసివేసినా సొసైటీ క్లబ్బు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఫ్యామిటీ క్లబ్ కార్మికుల సమస్యల పై ఆలోచించి ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు సం బంధిత మంత్రులను, ఉన్నతాధికారులను కలిసి తమ సమస్యలను వివరించనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అలాగే ఫ్యామిటీ క్లబ్ కార్మికులను ఆదుకోవాలని కోరారు.

హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో
టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎస్. ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నియమితులైన హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కె.అశోక్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (టెక్నికల్), గవర్నమెంట్ గార్డెన్స్ బి.విజయ ప్రసాద్‌ను సాదరంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సేవలు ప్రశంసనీయమని, అశోక్ రెడ్డి అధ్యక్షతన హార్టికల్చర్ డిపార్ట్మెంట్ రానున్న రోజుల్లో మెరుగైన సేవలు అందిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు హార్టికల్చర్ యూనిట్ సభ్యులు యూసుఫ్ బిన్ అలీ దయాని, మొహమ్మద్ మోయిన్, అహమ్మద్ ఖాన్, సందీప్ పాల్గొన్నారు.

సూరారం కట్ట మైసమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
నేటి (10) నుంచి 14 వరకు జరిగే సూరారం శ్రీ కట్టమైసమ్మ తల్లి , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. దాంతో గట్టి ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. అలాగే అన్ని శాఖల సమన్వయంతో బోనాల జాతరను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ సర్వం సిద్ధం చేసింది. నేడు అమ్మవారి ఊరేగింపు , ఆదివారం బోనాల జాతర, సోమవారం రంగం, భవిష్యవాణి , బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. వీఐపీల తాకిడితో సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

అట్టహాసంగా మొదలైన బుక్ ఫెయిర్

- తొలిరోజే సందర్శకుల తాకిడి
- పుస్తక ప్రియులు, కవులు, రచయితలు, విద్యార్థుల సందడి
- ఆకట్టుకున్న తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో
హైదరాబాద్ మహా నగరంలో పుస్తకాల పండుగ మొదలైంది. శుక్రవారం 36వ జాతీయ పుస్తక మహోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ బోనాలు, కోలాటాల నృత్యాల మధ్య ఈ పుస్తక ప్రదర్శన షురువైంది. ప్రజా యుద్ధ నౌక గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ప్రాంగణంలో 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్ బుక్ ఫెయిర్ జరుగనుంది. పద్మశ్రీ కూరెళ్ల విఠలాచార్య, సంపాదకులు కె. శ్రీనివాస్ జ్యోతి వెలిగించి లాంఛనంగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీహరి వేదిక నుంచి కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ పుస్తకాలు చదవడానికి అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఒక చిన్న పుస్తకాన్ని చదివే గాంధీజీ మహాత్ముడుగా మారారని, గ్రామీణ పిల్లల చదువుల కోసమే తన ఇంటిని 2 లక్షల పుస్తకాలతో గ్రంథాలయంగా మార్చానని తెలిపారు. సంపాదకులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయాలకు తగినన్ని నిధులు కేటాయించి ఏటా పుస్తకాలు కొనేలా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ పుస్తక ప్రియుల అడుగుల సవ్వడితో గద్దర్ ప్రాంగణం ప్రారంభించబడిందని, తెలంగాణ సాహిత్యానికి నిలువెత్తు అద్దం గద్దర్ అని, ఆయన పేరుతో జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

జనంతో కళకళ..

ఇదిలావుంటే తొలిరోజే హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్ ప్రాంగణం నగర జనంతో కళకళలాడింది. ప్రముఖుల రాక మొదలు కావడంతో పండుగ వాతవారణం నెలకొంది. ఇక పుస్తక ప్రియులు, కవులు, రచయితలు, కళాకారులు, మహిళలు, యువకులు, విద్యార్థులతో బుక్ స్టాల్స్ వద్ద సందడి నెలకొంది. డిసెంబర్‌లోనే ప్రారంభం కావాల్సిన బుక్ ఫెయిర్ వివిధ కారణాలతో ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ.. పుస్తక ప్రియుల్లో మాత్రం ఆ జోష్ తగ్గలేదు. మొదటి రోజే పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బుక్ ఫెయిర్‌లో మొత్తం 365 స్టాళ్లను ఏర్పాటు చేశారు.



ప్రతీ ఏడాది బుక్ ఫెయిర్‌కు వస్తా



నగరంలో ప్రతి ఏడాది జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు వస్తా. ఈ సారి స్టాల్స్ నిర్వహణ, సౌకర్యాలు చాలా చక్కగా చేశారు. బుక్‌ఫెయిర్ ప్రదేశంలో విజ్ఞానంతో పాటు చాలా ఆహ్లాదకరంగా కూడా ఉంది. అన్ని రకాల పుస్తకాలకు ఒకే ఒక్క వేదిక హైదరాబాద్ జాతీయ బుక్ ఫెయిర్. సెల్‌ఫోన్, డిజిటల్ యుగంలోనూ పుస్తక ప్రాధాన్యత తగ్గుతలేదు. జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలు పుస్తకాల చదవడం ద్వారా నేర్చుకోవచ్చు. సమకాలిక అంబేద్కర్ వాదులు.. సంక్షోభం-సవాళ్లు, నల్లజాతి నిప్పుకణిక.. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, ఇతర పుస్తకాలు కొనుగోలు చేశా. - మందుల నర్సయ్య, తహసీల్దార్

ప్రతీ వ్యక్తి బుక్ ఫెయిర్‌ను సందర్శించాలి

ఎంతో గొప్పగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు సమాజంలోని ప్రతి వ్యక్తి రావాలి.. చూడాలి.. పుస్తకాలు కొనసాల్సిన అవసముందని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ కళాభారతి(ఎన్టీఆర్ స్టేడియం)లో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన పుస్తక ప్రదర్శనను మంత్రి సందర్శించి ప్రసంగించారు. అంతకుముందు బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన 12 అడుగుల స్థూపాన్ని మంత్రి ఆవిష్కరించారు. అక్కడి నుంచి తెలంగాణ ప్రభుత్వం-భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ప్రారంభించారు. ప్రదర్శనలో ఉంచిన పుస్తకాలను అడిగి తెలుసుకున్నారు. పలు పుస్తకాలు కొనుగోలు చేశారు. అలాగే అక్షర యాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్, తెలుగు వికీపీ డియా, గద్దర్ ఫౌండేషన్ స్టాల్‌ను సందర్శిం చారు. అక్కడి నుంచి స్టాల్ నంబర్ 276, 277, 278లోని నవతెలంగాణ స్టాల్‌ను ప్రారంభించారు. నవతెలంగాణ ఆధ్వర్యంలో ప్రింట్ చేసిన అలిశెట్టి ప్రభాకర్ పుస్తకాన్ని సంస్థ జనరల్ మేనేజర్, బుక్ ఫెయిర్ ఆర్. వాసు మంత్రికి అందజేశారు. అనంతరం మనిషి పుట్టుక గొప్పదని, దాన్ని గ్రహించకుండా ఉరుకుల పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలతో సతమతమవుతు న్నారని, మనిషి సకల రుగ్మతలకు విరుగుడు పుస్తకమేనని మంత్రి తెలిపారు. పుస్తకం పఠనం ద్వారా మనిషి జీవితం సంపూర్ణమవుతుందని, పుస్తక జ్ఞానం ద్వారా మనిషి వికాసం, ఆలోచన పెరుగుతుందని, జీవితాన్ని నేర్పిస్తుందని మంత్రి తెలిపారు.




నవతెలంగాణ బుక్‌స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

జాతీయ స్థాయిలో ఐటీ క్విజ్ పోటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
కాచిగూడలోని బింకత్లాలాల్ భద్రుకా కాలేజీ ఇన్నర్‌వేషన్ కాలేజీ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఐటీ క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుంచి సుమారు 500 మంది విద్యారులు వచ్చారు. ఈ క్విజ్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ప్రథమ స్థానంలో గెలచిన విజేతకు సర్టిఫికెట్లతోపాటు లక్ష్మీనివాస్ భద్రుకా రీలింగ్ ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి కృష్ణకుమార్ అగర్వాల్ మాట్లాడుతూ తాను ఈ కాలేజీలోనే చదువుకున్నానని గుర్తు చేశారు. భవిష్యత్‌లో ఇక్కడి విద్యార్థులకు ఉపాధి కల్పించి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రస్తుత కాలానికి తగినట్లుగా సబ్జెక్టును ఎంచుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ టి.హనుమాన్ చౌదరి (పద్మశ్రీ అవార్డు గ్రహీత) మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. విద్యలో ముందుండాలని, అనుకున్నది సాధించడానికి అహర్నిశలు కష్టపడాలని తెలిపారు. కాలేజీ సెక్రెటరీ కిషన్ భద్రుకా, కాలేజీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎస్.అభిరామకష్ణు, డైరెక్టర్ మూర్తి, కన్వీనర్ ఎస్.కృష్ణవేణి, అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమం ముగిసింది.

ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు హర్షనీయం : థామస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో
తెలంగాణ ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని, నేడు వంద కొత్త బస్సులు ప్రారంభించుకోవడం సంతోషకరమని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. థామస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని టీఎంయూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం.. తద్వారా సంస్థపై పడుతున్న ఆర్థిక భారం రూ. 535 కోట్లు సంస్థకు విడుదల చేసి.. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కార్మిక సంక్షేమంలో భాగంగా బ్రెడ్ విన్నర్ స్కీమ్ ద్వారా కార్మికుల పిల్లల ఉద్యోగాలకు అనుమతించి నియామకాలు చేపట్టి ఆర్టీసీ ఉద్యోగుల పట్ల వారు తమ అభిమానాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు. సమస్త కార్మికులు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియ ద్వారా ప్రభుత్వ జీతభత్యాలు ఇచ్చి కార్మికుల జీవితాలకు, ఉద్యోగాలకు భద్రత కల్పించే ప్రకటన కోసం కొండంత ఆశతో ప్రభుత్వం వైపు కార్మికులు చూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ నియంత విధానాలకు నిదర్శనంగా నిలిచిన యూనియన్ల రద్దును తక్షణం ఎత్తివేసి ప్రజాస్వామ్య పద్ధతికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పాలనలో కార్మికులకు యాజమాన్యానికి అనుసంధానకర్తగా పనిచేయడానికి యూనియన్లను అనుమతించి కార్మికుల మనోభావాన్ని గమనించాలని థామస్ రెడ్డి కోరారు. నేడు బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో విలీనం, వేతన సవరణలాంటి ఆర్థిక అంశాలపై మహత్తరమైన ప్రకటనతో పాటు యూనియన్లను ఆహ్వానించి భాగస్వామ్యులను చేయాలని కోరారు. కార్మికులూ ఆర్టీసీ టీఎంయూ పేరు మీద ఏ ఇతర నాయకులు ఇచ్చిన ప్రకటనలు పరిగణలోకి తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ టీఎంయూ అధ్యక్షులు ఏ.ఆర్.రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, జీపీఆర్ రెడ్డి, యాదయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

- ఖైరతాబాద్ ఆర్టీవో రాంచందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో
వీడియోలు, కార్టూన్‌ల ద్వారా విద్యార్థులకు రోడ్ భద్రతపై అవగాహన కల్పించామని ఖైరతాబాద్ ఆర్టీవో ఎల్.రాంచందర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని ఓబుల్ రెడ్డి పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు ఆదర్శ మోటార్ డ్రైవింగ్ స్కూల్ సహాయంతో వీడియోలు, కార్టూన్‌ల ద్వారా రోడ్ భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత కొండాపూర్‌లోని హోలిస్టిక్ ఆస్పత్రి సౌజన్యంతో 84 పాఠశాలలకు చెందిన డ్రైవర్లు, అటెండర్‌లకు ఉచితంగా కంటి పరీక్షలు, బీపీ, షుగర్, కార్డియాక్ చెకప్‌లు వంటి పరీక్షలు నిర్వహించామని ఆర్టీవో రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు మల్లిఖార్జున్, శ్రీనుబాబు, ఏఎంవీఐ రూబినా, వైస్ ప్రిన్సిపాల్ నాగవీణ, డాక్టర్ సద్గురు, ఆస్పత్రి సిబ్బందితో పాటు ఆదర్శ డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



శివాజి పార్కు నిర్మాణం త్వరగా చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం



నవతెలంగాణ-బేగంపేట్
పాలిబండలో శివాజి పార్కు నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ కమీషనర్ రోనాల్డ్ రోస్‌కు శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ చైర్మెన్ సీడీ చహన్ శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం సికింద్రాబాద్ పార్కులైన్ సెంటర్‌లోని ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీడీ చవాస మాట్లాడుతూ ఎన్నో రోజులుగా శివాజీ పార్కు నిర్మాణం చేపట్టడంతోపాటు అందులో శివాజీ విగ్రహం పెట్టాలని ఫౌండేషన్ నిర్ణయం తీసుకుందని, దీనికి జీహెచ్ఎంసీ అనుమతి కావాలని కోరడం జరిగిందన్నారు. ఇక పార్కు అభివృద్ధికి జీహెచ్ఎంసీ పూర్తి సహకారాన్ని అందిస్తుందని నమ్మకంతో ఉన్నామన్నారు. కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సీఎం చవాస్, కిరణ్ కుమార్, వెంకటబాబు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపిక పటిష్టంగా జరగాలి

కార్పొరేటర్ విజయరెడ్డి



నవతెలంగాణ- బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని రామకృష్ణ నగర్, కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వ ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం (ఉచిత కరెంటు 200 యూనిట్ల) లోపు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పటిష్టంగా జరగాలని ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి అన్నారు. శుక్రవారం లబ్దిదారుల ఎంపిక దరఖాస్తు పత్రాలను టీఎస్పీ డీసీఎల్ అధికారులు పక్షాన ఏ.ఈ. సాయి రెడ్డి స్వీకరించారు. అనంతరం ఆమె అక్కడ ఉండి దరఖాస్తుల స్వీకరణను ప్రత్యక్షంగా పరిశీలించి పలువివరాలను అడిగి తెలుసుకుని లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తప్పిదాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాం కుమార్ ,మురళి, ఫయాజ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

గవర్నమెంట్ సిటీ కాలేజ్‌లో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సెక్రెటరీ నాగ రాజు, హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లెనిన్ అశోక్ పాల్గన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కాలేజ్ అధ్యక్ష కార్యదర్శులుగా ఆదిత్య, అనిల్, వైస్ ప్రెసిడెంట్ అనుష, చేగువేరా సూర్య ప్రశాంతి, జాయింట్ సెక్రెటరీగా ఉదయ్, రాజేశ్వరి, శిరీషలను ఎన్నుకున్నారు.

పీహెచ్డీ ఫీజులు తగ్గించాలి

- లేకపోతే అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ను ముట్టడిస్తాం.
- ఓయూ రీసెర్చ్ స్కాలర్స్



నవతెలంగాణ-ఓయూ

పేద విద్యార్థులను పరిశోధన విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీలో 2022 - 23 విద్యా సంవత్సరంలో పీహెచ్డీ కోర్స్ ఫీజును రూ. 2000 నుంచి కొన్ని విభాగాలకు రూ. 100,000 వరకు, మరికొన్ని విభాగాలకు రూ. 1,25,000 వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ అండ దండలతో యూనివర్సిటీ అధికారులు పెంచారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నూతన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాల అవరణలో పరిశోధక విద్యార్థుల ఆధ్వర్యంలో ఫీజులు తగ్గించాలని నినాదాలు చేస్తూ ప్లకా ర్డులతో ప్రభుత్వనికి, యూనివర్సిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ ఓయూలో ఫీజుల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా పరిశోధక విద్యార్థులు ఐదు నెలలుగా పోరాటం చేసినా ఫీజులు తగ్గించకుండా యూనివర్సిటీ అధికారులు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించిందని తెలిపారు. గత ప్రభుత్వంలో శాసన సభ పక్ష నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క దఅష్టికి తీసుకెళ్లిన సమయంలో వారు ఫీజులు తగ్గించాలని ప్రభుత్వాన్ని అసెంబ్లీ సమావేశంలో నిలదీశారన్నారు. ఇప్పుడు వారు డిప్యూటీ సీఎంగా వున్నారు కావున ఫీజులు తగ్గింపుపై యూనివర్సిటీ అధికారులను ఆదేశించి తగు చర్యలు తీసు కోవాలని కోరారు. అదే విధంగా ప్రయివేటు రీసర్చ్ సెంటర్ల వల్ల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని.. వాటిని రద్దు చేయాలని, భోజనం, వసతి సౌకర్యం అందరికీ కల్పించాలని, యూజీసీ నుంచి ఏ ఇతర ఫెలోషిప్ రాని పరిశోధక విద్యార్థులకు రూ.25వేల ఫెలోషిప్‌ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పెంచిన ఫీజుని ప్రభుత్వమే రియంబర్స్‌మెంట్ రూపంలో చెల్లిస్తుందని తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని కానీ ఫీజు రియంబర్స్‌మెంట్ పీహెచ్డీ విద్యార్థులకు రాదు అనేది తాము నిరూపిస్తామని తెలిపారు. వారం రోజుల్లో యూనివర్సిటీ అధికారులు ఫీజుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పరిశోధక విద్యార్థుల ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ అఫీసును ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో రీసర్చ్ స్కాలర్స్ రహీం,కిరణ్, అంజనేయులు, స్వరాజ్, రాము, వినయ్, దశరథ్, అంజన్ బాబు, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గన్నారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు, పీజీ విద్యార్థులు పాల్గొని మద్దతు తెలిపారు.

జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులతో డిప్యూటీ మేయర్ సమీక్ష



నవతెలంగాణ-ఓయూ

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి టీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సిటీని ప్రణాళిక బద్ధంగా నిర్మించడంలో టౌన్ ప్లానింగ్‌లో పనిచేసిన అధికారులందరూ కఅషి చేయాలన్నారు. అలాగే అక్రమ కట్టడాలు పై తగ్గిన చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రజిత, సైట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, చైన్‌మెన్ ఆంజనేయులు, పాల్గన్నారు.

బోరబండలో యువతి అదృశ్యం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండలో ఓ యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో 23 సంవత్సరాల టీ మనీషా బోరబండ రాజీ నగర్‌లో నివసిస్తూ ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నది. అయితే ఈనెల 8న తన కుమార్తె డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదు. తల్లి అనిత ఆరోజు సాయ ంత్రం ఫోన్ చేస్తే అలయానికి వెళ్తున్నానని చెప్పింది. అ తర్వాత ఫోన్ స్విచ్ అఫ్ వచ్చింది. స్నేహితులు, బంధువుల వద్ద విచారించినా ఆచూకీ దొరకలేదు. దాంతో బోరబండ పోలీస్ స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేసింది. అదృశ్యమైన సమయంలో యువతి బ్లూ జీన్స్ ,గ్రే కలర్ టీ షర్ట్ ధరించి ఉన్నట్టు తల్లి దండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా అచూకీ తెలిసిన యెడల బోరబండ ఇన్‌స్పెక్టర్ సెల్ నెంబర్ 8712661431, 8712661594లకు తెలియ పరచవలసిందిగా పోలీసులు కోరుతున్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ షో





నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజరాహిల్స్ రాజ్‌కృష్ణాలో సూత్ర రెండు రోజుల ప్రదర్శనను వీగ్ బాస్‌ఏడులో శుక్రవారం యశస్విని శ్రీ ప్రముఖ మాడల్స్‌తో కలిసి ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న చేనేతలు తయారుచేసిన అనేకరకాల వస్తువులను ప్రదర్శించనున్నట్లు ఆమె తెలిపారు. చేనేత వస్త్రాలతో పాటు వివిధ రకాల ఆభరణాలు,ఇతర వస్తువులు 60 స్టాళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఉదయం పది గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కిరోసిన్ పోసుకొని నిప్పటించుకొని మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కిరోసిన్ పోసుకుని, నిప్పంటించుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం యూసుఫ్ కూడా డివిజన్ వెంకటగిరిలో నివాసం ఉండే యాదమ్మ (53)జీహెచ్ఎంసీలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తూ తన కొడుకు కుమార్తెతో నివసిస్తుంది. శుక్రవారం ఉదయం 7.30గంటల సమయంలో యాదమ్మ తన ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని అత్మహత్య చేసుకుంది. చుట్టూపక్క వారు వచ్చేలోపే అప్పటికే మృతి చెంది ఉంటుందని పలువురు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని యాదమ్మ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

అయోధ్యకు ప్రత్యేక రైలును ప్రారంభించిన మల్కా కొమరయ్య



నవతెలంగాణ-కంటోన్మెంట్

అయోధ్య బాలరాముడు దర్శన నిమిత్తం భారతీయ రైల్వే ఏర్పాటుచేసిన సాలార్ పుర్ ప్రత్యే క ఎక్స్ ప్రెస్ రైలు శుక్రవారం సాయ ంత్రం బీజేపీ మాజీ ఎమ్మెల్యే ప్రభా కర్, నాయకులు మల్క కొముర య్య జెండా ఊపి ప్రత్యేక రైలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ నుంచి అయోధ్యకు బయలుదేరిన ప్రత్యేక రైలు సుమారు 1500 మంది రామ భక్తులు బయలుదేరారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు మల్క కొము రయ్య రామ భక్తులను రైల్లో ఎక్కించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర నాయకులు మల్క కొమరయ్య అయోధ్య దర్శనం వెళ్లే యాత్రికులకు స్నాక్స్, బ్లాంకెట్, అయోధ్య పోస్టర్ అందజే శారు. కార్యక్రమంలో సీనియర్ ఎమ్మెల్సీ రామచంద్ర రావు సీని యర్ నాయకులు మల్లారెడ్డి హరీశ్వర్‌రెడ్డి కాంతారావు పాటు పలువురు పాల్గొన్నారు.

కష్టపడి చదవండి లక్ష్యాలను చేరండి

- సివిల్స్ అకాడమీ విద్యార్థులతో ఓయూ ప్రొ.పి. లక్ష్మీనారాయణ ముఖాముఖి



నవతెలంగాణ-ఓయూ

ఓయూలో సివిల్ సర్వీస్ అకాడమీలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల కోసం అకాడమీ డైరెక్టర్ ప్రొ. కొండ నాగేశ్వర్ ఉచిత ఇంగ్లీష్ గ్రామర్ అండ్ కమ్యూనికేటు స్కిల్స్ శిక్షణ అనూహ్యమైన స్పందన లభిస్తుందని ప్రొ.లక్ష్మీనా రాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మార్నింగ్ వాకింగ్‌లో భాగంగా ఓయూ ఉదయం ఏడు గంటలకు సివిల్ సర్వీస్ అకాడమీని సందర్శించారు. అక్కడ ఇంగ్లీష్ గ్రామర్ క్లాసులు వింటున్న విద్యార్థులతో సం భాషించారు. తాను ప్రతిరోజు క్యాంపస్‌లో వాకింగ్ చేస్తున్న క్రమంలో విద్యార్థులు తండోపతండలుగా రావడం, ఇంగ్లీష్ గ్రామర్ కోచింగ్ కోసం వెళుతున్న వారి చూడటం క్లాసులు ఎలా ఉంటాయో పరిశీలిద్దాం అని వచ్చానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ అకాడమీకు చదువుతోపాటు పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు ఈ విధంగా ప్రణాళికాబద్ధంగా కష్టపడటం ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోవచ్చుని పేర్కొన్నారు. నిరంతర పట్టుదల,క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇంతటి అంకితభావంతో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అకాడమీ కోసం పనిచేస్తున్న సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండను మనస్ఫూర్తిగా అభినందించారు. ఓయూవీసీముందుచూపుతో ఈ అకాడమీ ఏర్పాటు చేశామని, ఇందులో ఎటువంటి సౌకర్యాలు అవసరమైన యూనివర్సిటీ కల్పిస్తుందని, ముందు ముందు రీడింగ్ రూమ్ సౌకర్యం కల్పించడానికి కావలసిన వనరులను సమకూరుస్తామని పేర్కొన్నారు.విద్యార్థులకు ఉత్సాహపూరితమైన సందేశం ఇచ్చిన ఓయూ రిజిస్ట్రార్‌కు విద్యార్థుల అందరి కృతజ్ఞతలు తెలియజేశారు.

మార్కెట్‌లో అన్నదానం



- రిటైల్ మార్కెట్ చైర్మెన్ సత్యనారాయణ

నవ తెలంగాణ-కంటోన్మెంట్

అమావాస్యను పురష్కరించుకుని బోయినపల్లి రిటైల్ కూరగాయల మార్కెట్‌లోని కనకదుర్గమ్మ అలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రిటైల్ కూరగా యల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారయణ ఆధ్వర్యంలో నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు మార్కెట్ వర్తకులు మార్కెట్‌కి వచ్చే వినియోగదారులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా కనకదుర్గమ్మ అలయంలో మక్కాల సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమం చేశారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా మక్కాల సత్యనారయణ మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుండాలని, ప్రజలు సుఖశాంతులతో వెలుగొందాలని అమ్మవారికి పూజలు చేసి హెూమం నిర్వహిస్తున్నామన్నారు. కనకదుర్గ ఆలయంలో ప్రతి అమావాస్యకు అన్నదానం చేసేందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తున్న అలయ కమిటి సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు కోతిమీర్ అశోక్. వైస్ చైర్మెన్ రమేష్, ప్రదాన కార్యదర్శి నిమ్మకాయల నర్సింగ్, కార్యదర్శి మక్కాల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

భారత దేశ అద్భుతం 'అంబేద్కర్'



- 'బీసీనోట్' పుస్తకావిష్కరణ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంలో అంబేద్కర్ ఓ అద్భుతమని, ఆయన దేశానికి అందించిన రాజ్యాంగం ఎన్నో దేశాలకు అదర్శంగా నిలిచిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ఛాంబర్‌లో మధ్యాహ్నం బీసీ కమిషన్ తొలి చైర్మెన్ బీఎస్ రాములు భారత రాజ్యాంగం, ఓబీసీలకు అంబేద్కర్ కాంట్రిబ్యూషన్ ప్రస్తావన పేరుతో రాసిన 'బీసీ నోట్' పుస్తకావిష్కరణను సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. సీఎం మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గానికి, కులానికి ప్రాతినిధ్యం, అవకాశం జనాభా దామాషా మేరకు ప్రతిపాదించి అమలు జరిపితే అన్ని ప్రాం తాలకు, కులాలకు, వర్గాలకు సంబంధించిన వారికి అవకాశాలు అందుతాయని, తద్వారా ఆయా సామాజిక వర్గాల్లో, కులాల్లో ఒక స్ఫూర్తి, ఉత్తేజం తోపాటు వారి ప్రాతినిధ్యం పెరుగుతుందని, తద్వారా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో, అచరణలోకి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కులగణనపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తి స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ దేశవ్యాప్తంగా ఓబిసి రిజర్వేషన్ల అమలుకై భారతీయ ఓబిసి సమాఖ్య చేస్తున్న ఉద్యమానికి మద్దతు కావాలని భారతీయ ఓబీసీ సమాఖ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు, కె.కోటేశ్వర్ రావు, పుస్తక రచయిత, ఓబిసి సమాఖ్య గౌరవ అధ్యక్షులు బిఎస్ రాములు కోరారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఓబిసి సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి అనంచిన్ని వెంకటేశ్వరావు, రాష్ట్ర సభ్యులు చింతకాయల వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ పుస్తకాలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ, కోమటిరెడ్డి వెంకరెడ్డిలకు ప్రత్యేకంగా భారతీయ ఓబిసి సమాఖ్య సభ్యులు అందచేశారు. అలాగే మిగిలిన అందరి శాసనసభ్యులకు, ప్రభుత్వ అధికారులకు ఉచితంగా అందించారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

- అదం.సంతోష్ కుమార్



నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజక వర్గ పరిధిలో ఉన్న డ్రయినేజీ వ్యవస్థ, సీసీరోడ్లు , మంచినీటి పైపు లైన్లు, పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని సికింద్రాబాద్ ఇన్‌చార్జి అదం సంతోష్ కుమార్ శుక్రవారం జోనల్ కమిషనర్ రవికిరణ్‌కి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ బ్రహ్మజీ, అమర్నాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు నిందితుల అరెస్టు ..రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో7వతారీకు బుధవారం అర్ధరాత్రి యూసుఫ్ గూడా డివి జన్లోని లక్ష్మీ నరసింహ నగర్‌లో, ఇంటిలోఉన్న పుట్టరాము(36) తండ్రి నరసింహులును పదిమంది అతిదారుణంగా కత్తులతో పొడిచి చంపడం జరిగింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ కట్ట హరి ప్రసాద్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రావుతో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. మృతిచెందిన రాము స్వగ్రామంసింగోటం విలేజ్ కొల్లాపూర్ మండల్ నాగర్‌కర్నూల్‌జిల్లా వాసి అని, హైదరాబాద్ నిజాంపేట్‌లోపనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. మృతుడి స్నేహితులైన ఎ-1 మణికంఠ (30)కారు డ్రైవర్ రామ్‌రెడ్డి నగర్ జీడిమెట్ల, ఎ-2 ధారావత్ వినోద్ కుమార్(29) ప్రయివేటు ఉద్యోగి చింతల్ కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల ,ఎ-3 మహమ్మద్ కైసర్(24) కారు డ్రైవర్ జీడిమెట్ల, ఎ-4 కావలి శివ కుమార్ (30) జీడి మెట్ల, ఎ-5 కప్పల నిఖిల్ (19) కార్ డ్రైవర్ జీడిమెట్ల, ఎ-6తున్నకుమార్(26) కార్ డ్రైవర్ జీడిమెట్ల, తదిత రులు ఐదుగురు గతంలో స్నేహితులు గాఉండి పేకాట ఆడుతూ, ఇంకా అనేక రకాలుగా డబ్బులు సంపా దించు కునేవారు. కొన్ని కారణాల వలన మణికంఠకు మృతు డు రాముకు వ్యాపారంలో వచ్చిన విభేదాల కారణంగా ఇద్దరు శత్రువులుగా మారిపో యారు. అదే విధంగా యూసుఫ్ గూడలో ఉంటున్న మహిళ వలనకూడా ఇద్దరి మధ్యవిభేదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. అ విషయాలపై రాముపై కక్ష పెంచుకున్న మణికంఠ ఎలాగైనా రాముని హత మార్చాలనే పథకం ప్రకారం బుధవారం రాత్రి లక్ష్మీ నగర్‌లో ఉంటున్న మహిళ నసీమా, ఆమె కూతురు హిమంబిలతో మృతునికి ఫోన్ చేయించి పిలిపించడం జరిగింది. మహిళ మాటలు నమ్మి వచ్చిన రామును ఇంటిలోకి రాగానే ముందుగానే ఏర్పాటు చేసుకున్న మారనాయుధాలతో ఇంటిలోనికి ప్రవేశించి, విచక్షణారహితంగా కత్తులతో పొడిచి చంపినట్లు తెలిపారు. వెస్ట్ జోన్ డిసిపి అదేశాల మేరకు జూబ్లీహిల్స్ డివిజన్ ఏసిపి కట్ట హరి ప్రసాద్ అధ్వర్యంలో నిందితులను ఆరుగురుని జీడిమెట్లలో అరెస్ట్ చేయడం జరిగింది. వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన మారనాయుధాలను, కారును వారి వద్ద ఉన్న సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. హత్యకు సహకరించిన ఇద్దరుమహిళలు తల్లి, కూతురును 12, 13వ ముద్దాయిలుగా కేసులో చేర్చి ఎనిమిది మందిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇం కా ఐదుగురు హత్య కేసులో ఉన్నట్లు సమాచారంతో వా రిని కూడా పోలీసులు గాలిస్తున్నారు.

పీఈసీకి స్వయం ప్రతిపత్తి హెూదా



నవతెలంగాణ-బంజారాహిల్స్

సుమారు 30 ఏళ్లుగా విద్యారంగంలో సేవలందిస్తున్న పల్లవి గ్రూప్‌కు చెందిన పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ (పీఈసీ)కి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజీ సి) నుంచి స్వయం ప్రతిపత్తి లభించింది. ప్రెస్‌క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ పల్లవిగ్రూప్‌అఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్ కుమార్ వివరాలు వెల్లడించారు. అనంతరం కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవి రాజు చైర్మెన్ మల్కా కొమరయ్య, సీఈవో మల్కా యశస్విలు బ్రోచర్‌ని ఆవిష్కరించి మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవ లు అందిస్తున్న తమ సంస్థకు చెందిన ఇంజనీరింగ్ కాలేజ్‌కు స్వయం ప్రతిపతి హెూదా రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా తమ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేసుకునే డైరెక్టర్ కే.సుమీద రమేష్,ఏమో.శ్రీధర్ మేనేజ్మెంట్ రిప్ర జెంటివ్‌ఎం.రాజేందర్‌రెడ్డి చైర్మెన్ కొమరయ్యకు శుభాకాంక్షలు తెలిపి పాల్గొన్నారు.



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఆటో కార్మికులకు మద్దతుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శనివారం అసెంబ్లీకి ఆటోలో వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం వల్ల చాలా మంది ఆటో కార్మికులు ఉపాధి లేక అత్మహత్యాలు చేసుకుంటున్నారని.. కార్మికుందరికి మద్దతు తెలుపుతు చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రతి నెలా రూ 10000/- సహాయం అందించేలా బడ్జెట్‌లో ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు.



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

భార్యాభర్తల బంధం అంటే ఒకరినొకరు అర్థం చేసుకువాలి. అలా కాకుండా ఒకరిని ఒకరు విమర్శించు కుంటూ, భర్త భార్యని, భార్య భర్తని తక్కువ చేసి చూస్తే భరించడం చాలా కష్టం. అలాంటి సంసారం సాఫీగా సాగదు. ఆ కుటుంబం లో ఎవరికీ మనశ్శాంతి ఉండదు. ఇద్దరూ ఒకరి పట్ల ఒకరూ ప్రేమగా ఉంటేనే జీవితం హాయిగా ఉంటుంది. ఇప్పడిదంతా ఎందుకు చెబుతున్నానను కుంటున్నారా? అక్కడికే వస్తున్నా! సరిగ్గా ఇలాంటి సమస్యతోనే వంశీ ఐద్వా దగ్గరకు వచ్చాడు. ఇంతకీ అతని సమస్య ఏంటో మీరే చదవండీ...

మాటలు కరువైతే...

'మేడం నా భార్య పేరు సుజాత, నేను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాను. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులూ లేవు. పిల్లలిద్దరూ ఉదయమే స్కూల్‌కి వెళ్ళి సాయంత్రం వస్తారు. వచ్చీరాగానే ఇంట్లో అరగంట ఉండి ట్యూషన్‌కి వెళ్ళి తిరిగి రాత్రి ఎనిమిది గంటలకు వస్తారు. ఆ తర్వాత తినేసి ఏదైనా రాసుకునేదుంటే పూర్తి చేసుకుంటారు. లేకపోతే పడుకుంటారు. మళ్ళీ రేపు ఉదయం త్వరగా లేవాలి కదా! ఇది రోజూ పిల్లలు చేసే పని.

ఇక నేను ఉదయం ఆఫీస్‌కి వెళితే సాయంత్రం వస్తాను. వచ్చిన తర్వాత సుజాత నాతో సరిగా మాట్లాడదు. రోజూ ఏదో ఒక విషయంపై నాతో అనవసరంగా గొడవ పడుతుంది. ఎంత చెప్పినా పట్టించుకోదు. మా అమ్మా, అక్క వాళ్ళు వచ్చినప్పుడు వాళ్ళతో మాత్రం బాగా మాట్లాడుతుంది. వాళ్ళకు ఏం కావాలన్నా తెచ్చిపెడుతుంది. ఎక్కడికి తీసుకెళ్ళమన్నా తీసుకెళుతుంది. ఓ ఆరు నెలలు వాళ్ళు ఇంటికి రాకపోతే ఫోన్ చేసి మరీ పిలుస్తుంది. 'ఎందుకు రావడం లేదు' అంటూ అడుగుతుంది. పండగలకు రమ్మని పిలుస్తుంది. ఇలా వాళ్ళతో మాత్రం బాగానే ఉంటుంది. నాతో మాత్రం గొడవ పడుతుంది. తను ఎందుకు ఇలా చేస్తుందో అర్థం కావడం లేదు. ఆమె ఎప్పుడు ఎక్కడికి వెళతానన్నా నేను అడ్డుచెప్పను. నా జీతం మొత్తం కూడా ఆమెకే ఇచ్చేస్తాను. దానితో ఆమెకు కావల్సినవి కొనుక్కుంటుంది. ఇదెందుకు అనవసరంగా కొన్నావు అని కూడా అడగను. ఆమె పొదుపు చేసినా, ఖర్చు చేసినా అడగను. అయినా గొడవ చేస్తుంది. నాకు నరకంలా అనిపిస్తుంది. మా కుటుంబ సభ్యులందరూ ఆమెకే సపోర్ట్. ఆమె నాపై గొడవ పడుతుందన్నా ఎవ్వరూ నమ్మరు. పైగా నన్నే తిడతారు. 'సుజాత చాలా మంచిది, అలాంటి అమ్మాయి నీకు భార్య కావడం నీ అదృష్టం' అంటుంది మా అక్క. నాతో ఆమెకున్న సమస్య ఏంటో, నాతో ఎందుకు అలా ఉంటుందో తెలుసుకుని నన్ను ఈ నరకం నుండి బయటపడేయండీ' అని చెప్పుకొచ్చాడు.

అతను చెప్పింది మొత్తం విని సుజాతను పిలిపించి మాట్లాడితే 'నేను ఆయనతో కావాలని ఎప్పుడూ గొడవ పడలేదు. ఆయన కుటుంబ సభ్యులు వచ్చినా వాళ్ళను నా సొంత వాళ్ళలా చూసుకుంటాను. వాళ్ళు వచ్చినప్పుడు మాత్రం వంశీ ఇంట్లోనే ఉంటాడు. బయటకు తీసుకెళతాడు. కానీ నన్ను, పిల్లల్ని ఎప్పుడైనా బయటకు తీసుకెళ్ళమంటే తీసుకెళ్ళడు. టైం లేదు అంటాడు. అదే వాళ్ళ కుటుంబ సభ్యులు అడిగితే మాత్రం సెలవు పెట్టి మరీ తీసుకెళతాడు. వాళ్ళ ముందు మాత్రం నాతో బాగుంటాడు. నాకు కావల్సింది ఆయనే దగ్గర ఉండి మరీ కొని పెడతాడు. అలా చేయకపోతే నేను ఆయనపై అరుస్తాను. గొడవ పడతాను. నేను ఆ మాత్రం అరవకపోతే నన్ను అస్సలు పట్టించుకోడు. కనీసం తిన్నావా, ఏం చేస్తున్నావు అని కూడా అడగడు. వంశీ చాలా మంచి వాడే. కానీ నేనూ నా పిల్లలు ఆయనా కలిసి రోజులో కనీసం ఐదు నిమిషాలన్నా గడపాలంటే అస్సలు కుదరదు. కనీసం రాత్రిపూటైనా అందరం కలిసి భోజనం చేద్దామంటే వినడు. 'మీరు తినండి నేను తర్వాత తింటాను' అంటారు. అప్పుడు నేను కొంచెం గొడవ చేస్తాను. దాంతో మాతో తింటానికి వస్తారు. అందుకే నేను ఆయనతో గొడవ పడతాను. ఏదైనా గొడవ చేస్తేనే ఆయన మాట వింటారు. అదే వాళ్ళ అమ్మ, అక్క వాళ్ళు వస్తే మేం పిలవక ముందే వచ్చి కూర్చుంటారు. వాళ్ళు ఉంటే నాతో ప్రేమగా ఉంటారు. లేదంటే నాతో అస్సలు మాట్లాడరు. అందుకే నేను వాళ్ళను రమ్మని పిలుస్తుంటాను.

నేను పడుకున్న తర్వాత ఎప్పటికో బెడ్‌రూంలోకి వస్తారు. ఇది ఎంత వరకు సరైనది మీరే చెప్పండి. అందుకే ఆయనపై ఎప్పుడూ నేను గొడవ పడుతుంటాను. నాకోసం కనీసం కొంత సమయమైనా కేటాయించాలి కదా. అలా ఉంటే నేనెందుకు గొడవ చేస్తాను. మాకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందీ లేదు. నా సమస్య మొత్తం ఆయన నాకు టైం ఇవ్వడం లేదు' అని చెప్పి బాధపడింది.

ఇదే విషయం గురించి వంశీని అడిగితే 'నేను రోజూ ఆమెతోనే ఉంటున్నాను. సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత కనీసం బయటకు కూడా వెళ్ళను. రాత్రి 8గంటల తర్వాత ఆన్‌లైన్‌లో పార్ట్‌టైం జాబ్ చేస్తాను. కాబట్టి రాత్రి పడుకోవడం కాస్త ఆలస్యమవుతుంది. అప్పటికే సుజాత పడుకుంటుంది. తను ఇంట్లో ఉండి మధ్యాహ్నం ఆన్‌లైన్ జాబ్ చేస్తుంది. నేను ఎప్పుడైనా ఇంట్లో ఉంటే అప్పుడు ఆమె నాతో మాట్లాడదు. ఆమె వర్క్ ఆమె చేసుకుంటుంది. అప్పుడు నేను ఆమెను ఇబ్బంది పెట్టలేదు. నీవు నాకు టైం ఇవ్వడం లేదు అని అడగను' అని చెప్పాడు.

వారిద్దరి మాటలు విన్న తర్వాత ఇద్దరి మధ్య పెద్దగా గొడవలు ఏమీ లేవు. కేవలం కమ్యూనికేషన్ గ్యాప్ మాత్రమే కనిపించింది. అందువల్లే ఇద్దరూ గొడవ పడుతున్నారు. మనశ్శాంతి లేకుండా జీవిస్తున్నారనిపించి వారితో 'ముందు మీరిద్దరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం అలవాటు చేసుకోండి. పిల్లలు ట్యూషన్ నుంచి రాగానే అందరూ కలిసి భోజనం చెయ్యడం ఓ పనిగా పెట్టుకోండి. మీరూ, పిల్లలూ కలిసి ప్రతి ఆదివారం సరదాగా బయటకు వెళ్ళండి. పిల్లలు మీకేమైనా చెప్పాలంటే అప్పుడు వాళ్ళు మీతో మాట్లాడతారు. మీరు రాత్రి పూట పార్ట్‌టైం జాబ్ చేస్తున్నా అంటున్నారు. మీరు చేస్తున్న రెగ్యులర్ జాబ్ మంచిదే. జీతం బాగా వస్తుంది. ఆర్థికంగా కూడా సమస్యలు లేవు. ఇక అలాంటప్పుడు అనవసరంగా పార్ట్‌టైం జాబ్ చేస్తూ మీ ఆనందాన్ని ఎందుకు పాడు చేసుకోవడం. వెంటనే దాన్ని ఆపేయండి. ఇద్దరి మధ్య మాటలు కరువైతే మీ సమస్య ఎప్పటికీ ఇలాగే ఉంటుంది. అందుకే మీరిద్దరూ కలిసి కాస్త సమయం గడపండి. అప్పుడు ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. ఇవన్నీ మీరు పాటిస్తే మీ జీవితం, మీ పిల్లల భవిష్యత్ సంతోషంగా ఉంటుంది. లేదంటే మీరంతా యంత్రాల్లా తయారవుతారు. ముఖ్యంగా పిల్లల భవిష్యత్ ఘోరంగా తయారవుతుంది' అని చెప్పాము.

అలాగే 'సుజాత గొడవ చేస్తేనే మీరు ఆమెతో మాట్లాడతారు. లేదంటే లేదు. అందుకే ఆమె మీతో గొడవ పడుతుంది. మీ అమ్మా, అక్క ఉన్నప్పుడే ఆమెతో మంచిగా ఉంటారు. అందుకే ఆమె వాళ్ళను ఎక్కువగా మీ ఇంటికి పిలుస్తుంది. ఆమె మీ నుండి ప్రేమ కోరుకుంటుంది. అది అందిస్తే చాలు, మీ మధ్య ఎలాంటి గొడవలూ ఉండవు' అని అర్థమయ్యేలా చెప్పాము. దాంతో ఇద్దరూ అర్థం చేసుకొని మేము చెప్పిన ప్రకారమే నడుచుకుంటామని చెప్పి వెళ్ళిపోయారు.



'సుజాత గొడవ చేస్తేనే మీరు ఆమెతో మాట్లాడతారు. లేదంటే లేదు. అందుకే ఆమె మీతో గొడవ పడుతుంది. మీ అమ్మా, అక్క ఉన్నప్పుడే ఆమెతో మంచిగా ఉంటారు. అందుకే ఆమె వాళ్ళను ఎక్కువగా మీ ఇంటికి పిలుస్తుంది. ఆమె మీ నుండి ప్రేమ కోరుకుంటుంది. అది అందిస్తే చాలు, మీ మధ్య ఎలాంటి గొడవలూ ఉండవు'

- వై. వరలక్ష్మి, 9948794051

తొక్కలతో అందంగా...

అందంగా ఉండాలన్న ఆశ ఎవరికి ఉండదు చెప్పండి! దానికోసం వేలకు వేలు బ్యూటీ పార్లర్లకు పెట్టేస్తుంటారు కూడానూ. అయితే ఇలా ఖర్చు పెట్టడం అందరి వల్లా కాదు కదా. బ్యూటీ పార్లర్లకు వెళ్లకుండానే ఇంట్లోనే అందంగా మెరిసిపోయేందుకు హోమ్ రెమిడీస్ చాలానే ఉన్నాయి. అందులో నారింజ తొక్కలతో చేసుకునే స్క్రబ్ చర్మం నిగారించేలా చేస్తుంది. అయితే ఈ నారింజ స్క్రబ్‌ను ఎలాంటి సమయాల్లో వాడొచ్చు, దీని వల్ల ఉపయోగాలేంటి, ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందాం...

రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యం వల్ల ముఖానికి, చేతులకు, కాళ్లకు టాన్ పట్టి నల్లగా మారుతాయి. అందులోనూ ఇప్పుడు రానున్నది వేసవి కాలం. కొంచెం సేపు ఎండలో బయటకి వెళ్ళి వచ్చినా బయటి వేడికి, చెమటకు ముఖం కాంతి హీనంగా మారుతుంది. ఇటువంటి సమయంలో నారింజ తొక్కలతో తయారు చేసిన స్క్రబ్‌ను ఉపయోగించి ముఖం కాంతి వంతంగా అయ్యేలా చేసుకోవచ్చు. అంతేకాదు, ఈ స్క్రబ్‌తో పాదాలు, చేతులకు కూడా మసాజ్ చేసుకుంటే టాన్ పోయి, మెరుపు సొంతమవుతుంది. అంతేకాదు ఈ స్క్రబ్ వల్ల డీ హైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. చర్మం తేమగా మారుతుంది. చర్మం మృదువుగా, సున్నితంగా ఉంటుంది. దీని వల్ల మీరు మరింత అందంగా కనిపిస్తారు.

ప్రయోజనాలు

- నారింజ తొక్కలో సహజ ఆమ్లాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని చాలా సున్నితంగా మురికి లేకుండా తొలగిస్తాయి.
- మృత కణాలను, మలినాలను తొలగిస్తాయి. చర్మం కింద భాగం దెబ్బ తినకుండా కాపాడతాయి.
- నారింజ తొక్కలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని పాదాలను వాపు వల్ల కలిగే అసౌకర్యం నుండి కాపాడతాయి.
- ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.
- నారింజలోని విటమిన్ సి చర్మాన్ని దెబ్బతీసే వైరస్, బ్యాక్టీరియాల నుంచి కాపాడుతుంది.
- యాంటీ ఏజింగ్ లక్షణాలు నారెంజ తొక్కలో ఎక్కువ. కాబట్టి ఆరంజ్ పీల్ స్క్రబ్ చేసుకోవడం వల్ల చర్మానికి చాలా మేలు జరుగుతుంది.
- డార్క్ స్పాట్స్, మచ్చలు పోతాయి.

స్క్రబ్ తయారీ

నారింజ తినే ముందు శుభ్రంగా కడిగి ఉపయోగిస్తాం కాబట్టి, ఈ తొక్కలను గాలికి ఆరబెట్టాలి. ఇవి బాగా ఆరడానికి కొన్ని రోజులు పడుతుంది. బాగా ఎండిపోయాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ పొడిని గాలి చొరబడని కంటైనర్‌లో భద్రపరుచుకోవాలి. స్క్రబ్ చేయడానికి ముందు ఒక గిన్నెలో నారింజ తొక్క పొడిని, కాస్త చక్కెర, ఉప్పు వేసి బాగా కలపాలి. అందులో కాస్త ఆలీవ్ నూనె లేదా కొబ్బరి నూనె వేసి ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా కలుపుకోవాలి. దీన్ని ముఖానికి, చేతులకు, పాదాలకు పట్టించి ఐదు నుంచి పది నిమిషాల పాటు వృత్తాకార పద్ధతిలో మసాజ్ చేస్తూ ఉండాలి. తర్వాత కొంచెం సేపు అలాగే వదిలేయాలి. ఆరిపోయాక గోరువెచ్చటి నీటితో ముఖాన్ని మళ్ళీ సున్నితంగా రుద్దుతూ శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికొకసారి లేదా రెండు వారాలకొకసారి చేస్తూ ఉంటే ముఖం క్లీనవుతుంది.



పీవీకి భారతరత్న ఇవ్వటం పట్ల రేవంత్, కేసీఆర్ సహా పలువురి హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించటం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించన గొప్ప వ్యక్తి పీవీ అని కొనియాడారు. ఆయనకు భారత రత్న ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఆలస్యమైనా పీవీకి ఆ గౌరవం దక్కడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. 'నా తరపున, సభ తరపున, రాష్ట్ర ప్రజల తరపున పీవీ కుటుంబ సభ్యులకు సీఎం శుభాకాంక్షలు' అని రేవంత్ అసెంబ్లీలో తెలిపారు.దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్న అవార్డు పీవీకి దక్కటం పట్ల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని చరణ్‌సింగ్, ఎల్‌కె అద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాధన్‌లకు భారత రత్న రావటం సంతోషకరమని తెలిపారు.

పీవీతో పాటు ప్రపంచంలోనే అధిక జనాభాకలిగిన దేశ వాసుల ఆకలి తీర్చేందుకు తన జీవితాంతం కృషి చేసిన ఎంఎస్ స్వామినాథన్‌కు భారత రత్న దక్కటం హర్షనీయమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు.పీవీ నర్సింహారావుకు భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌరసన్మానం భారత రత్నను ప్రకటించటం పట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.పీవీకి భారత రత్న ప్రకటించటం హర్షించదగిందని మాజీ మంత్రి టి హరీశ్‌రావు తెలిపారు.

వ్యంగ్యం మానుకుంటే మంచిది

- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సలహా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మాటల్లో వ్యంగ్యం తగ్గించుకుంటే మంచిదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తర్వాత ఆయన ఈ కామెంట్స్ చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో "80వేల పుస్తకాలు చదివిన మేథావి... ఆయనే ఇంజినీర్, ఆయనే డిజైనర్, ఆయనే డ్రాఫ్ట్‌మెన్, ఆయనే తాపీ మేస్త్రీ... వందరూపాయలు పెట్టి పెట్రోల్ కొని, పదిపైసల అగ్గిపెట్టె కొనడం మర్చిపోయిన ఆయన... రాజకుమారుడు... మామా అల్లుళ్ళు...అంటూ పలుమార్లు ప్రస్తావించారు. దీనితో ఒకింత అసహనానికి గురైన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పై విధంగా వ్యాఖ్యానించారు. సీఎం ప్రసంగానికి పలుమార్లు అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. సభ్యులంతా మాట్లాడాక, మీకు అనుమతి ఇస్తానంటూ స్పీకర్ ప్రసాదరావు ఆయన్ని పలుమార్లు నియంత్రించారు. ఒకదశలో 'అగ్గిపెట్టె' అంశంపై హరీశ్‌రావు మాట్లాడుతూ "అప్పటి భావోద్వేగాలు మీకు అర్థం కావు. మా ఉద్యమాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తే మీ ఇష్టం. అగ్గిపెట్టె విషయం ఇంకోసారి ప్రస్తావించొద్దు" అని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ సభ్యులు ముసిముసిగా నవ్వుకోవడం కనిపించింది.

వక్ఫ్ బోర్డు అక్రమాలపై సీబీసీఐడి విచారణ జరిపించాలి

- ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వక్ఫ్‌బోర్డు భూముల ఆక్రమణలపైనా, అక్రమాలపైనా సీబీసీఐడీ విచారణ జరిపించాలని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. పహాడీషరీఫ్ ప్రాంతంతో పాటు పాతబస్తీలోని రోడ్లకు మరమ్మతులు చేయించాలనీ, కొత్త రోడ్లు వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రార్థనా మందిరాలకు దగ్గరలో వైన్స్‌లు, బార్‌లు లేకుండా చర్యలు తీసుకోవాలనీ, దానిపై ఒక విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలనీ, కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

భారత రత్నాలు

(మొదటిపేజి తరువాయి)

(1971-73)గా బాధ్యతలు నిర్వర్తించారు.

ఇక హరిత విప్లవ పితామహుడైన ఎంఎస్ స్వామినాథన్ దేశానికి ఎనలేని సేవలందించారు. ఎంఎస్ స్వామినాథన్‌ను 1967లో పద్మశ్రీ, 1971లో రామన్ మెగసెసే అవార్డు, 1972లో పద్మ భూషణ్, 1987లో వరల్డ్ ఫుడ్ ప్రైజ్, 1989లో పద్మ విభూషణ్ అవార్డులు వరించాయి.ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ దేశ ఐదో ప్రధానిగా పనిచేసిన దివంగత చౌదరి చరణ్ సింగ్‌ను రైతుల సంక్షేమం కోసం కృషిచేసిన అచంచలమైన అంకితభావానికి మరణానంతరం భారతరత్నతో సత్కరించుకుంటున్నామన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయనీ, దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టమని ప్రధాని మోడీ కొనియాడారు.

"మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించటం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాల్లో విస్తృత సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంట్, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏండ్లుగా ఆయన విశేష కృషి చేశారు. నరసింహారావు ప్రధానిగా పనిచేసిన కాలం ఆర్థిక రంగంలో కొత్త శకానికి నాంది పలికింది" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు."దేశానికి చేసిన విశేష కృషికి గానూ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వడం సంతోషకరం. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు ఆయన వ్యవసాయంలో పెనుమార్పులు తీసుకువచ్చారు. దేశ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా విశేష కృషి చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయం రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చింది" అని ప్రధాని కొనియాడారు.

స్వాగతిస్తున్నాం : సోనియా గాంధీ

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత రత్న అవార్డులపై స్పందించారు. పార్లమెంట్‌లో మీడియాతో 'వారికి భారత రత్న ఇవ్వడాన్ని ఖచ్చితంగా స్వాగతిస్తున్నాను' అని అన్నారు.

నాన్న బతికున్నప్పుడు ఇచ్చుంటే సంతోషించేవారు: సౌమ్య స్వామినాథన్

స్వామినాథన్ కుమార్తె, మాజీ చీఫ్ సైంటిస్ట్, డబ్ల్యూహెచ్ఓ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ స్పందించారు. నాన్న బతికున్నప్పుడు ఈ అవార్డు దక్కి ఉంటే సంతోషించి ఉండేవారని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ రంగానికి, రైతులకు ఆయన చేసిన సేవలకు గాను ఈ గుర్తింపు దక్కడంపై సంతోషంగానూ, గర్వంగానూ ఉందన్నారు. కానీ ఆయన ఎప్పుడూ అవార్డుల కోసం పని చేయలేదని, గుర్తింపుకోసం ఎదురు చూడలేదని తెలిపారు. చాలా అవార్డులు ఆయనకు దక్కాయని పేర్కొన్నారు. తను చేసిన పనికి వచ్చిన ఫలితాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టేవారని, ఆయన జీవితమంతా రైతుల ప్రయోజనాల కోసం పాటు పడ్డారని తండ్రి సేవలను ఆమె గుర్తు చేసుకున్నారు. దేశంలో ఏ మూలకెళ్లినా ఆయన కలిసిన రైతులను గుర్తు పెట్టుకునేవారని అన్నారు.

'ఓటుకు నోటు'కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి సుప్రీం నోటీసులు

నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

- విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలనే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పిటిషన్‌పై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు నోటు' కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్‌ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాది, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీచేసింది. ఈ పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2015లో తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌కు రేవంత్‌రెడ్డి కోట్లు లంచంగా చూపి... అందులో అడ్వాన్స్‌గా రూ.50 లక్షలు ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వర్సెస్ రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం వర్సెస్ సండ్ర వెంకట వీరయ్యలతో రెండు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఈ రెండు కేసుల విచారణ తెలంగాణలోని ప్రత్యేక న్యాయమూర్తి ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉంది. అయితే హైదరాబాద్ నుంచి ఈ కేసుల విచారణను తెలంగాణ వెలుపల మధ్యప్రదేశ్ లేదా ఛత్తీస్‌గఢ్‌కు బదిలీ చేయాలని బీఆర్‌ఎస్ నేతలు, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యాయవాది పి మోహిత్ రావు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ దవే, డి శేషాద్రి నాయుడు, న్యాయవాది మోహిత్‌లు వాదనలు వినిపించారు. ఈ కేసులో ప్రతివాదిగా ఉన్న రేవంత్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి, హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ కేసులో వెంటనే ట్రయల్ కూడా మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తమకు సమాచారం ఉందని నివేదించారు. ఇప్పుడు విచారణ మొదలైతే... దానిపై ప్రభుత్వ పెద్దలు ప్రభావం చూపే అవకాశముందని వాదనలు వినిపించారు. ఈ వాదనలపై జోక్యం చేసుకున్న జస్టిస్ గవాయి... ఒకవేళ ట్రయల్ పై అలాంటి ప్రభావం ఉందనుకుంటే తాము ఎలా చూస్తూ ఉంటామని వ్యాఖ్యానించారు. అయితే ఈ కేసులో ట్రయల్‌ను నిలుపుదల చేస్తూ గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పిటిషనర్ తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డిపై 88 క్రిమినల్ కేసులు నమోదైనట్టు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులను బెదిరించేలా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని ధర్మాసనానికి నివేదించారు. కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలమనీ, అలాగే ఈ కేసులో ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జోక్యం ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ బదిలీపై తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి, ఇతర ప్రతివాదులకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లో స్పందించాలని పేర్కొంది.

భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్లు

న్యూఢిల్లీ : భారత్‌లో భావప్రకటనా స్వేచ్ఛకు చోటు ఉండటం లేదు. బీజేపీ పాలనలో ఇది చాలా తీవ్రమైంది. ఐక్యరాజ్యసమితితో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు, సంస్థలూ ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బీజేపీ సీనియర్ నాయకులు ఎల్.కె అద్వానీకి కేంద్రంలోని మోడీ సర్కారు భారతరత్న అవార్డును ప్రటకించిన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయాన్ని పలువురు తప్పుబట్టారు. 'హిందూత్వ' సిద్ధాంతాన్ని భుజాన వేసుకొని, ఒక వర్గం వారిని శత్రువులుగా చిత్రీకరించి.. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేతకు కారకుడైన వ్యక్తికి భారతరత్నను ప్రకటించటమేంటని పలువురు ప్రశ్నించారు. మహారాష్ట్రలోని ఒక జర్నలిస్టు కూడా ఇదే భావాన్ని వ్యక్తం చేశారు. అద్వానీకి భారతరత్నను ప్రటకించటంపై నిఖిల్ వాగ్లే విమర్శించారు. ఈ మేరకు తన అభిప్రాయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వ్యక్తపరిచారు. తన భావాన్ని ప్రకటించటమే ఇప్పుడు ఆ జర్నలిస్టుకు శాపమైంది. దీని ఫలితంగా ఇప్పుడు ఆయనపై కేసు నమోదైంది. బీజేపీ నాయకుడు చేసిన ఫిర్యాదు మేరకే మహారాష్ట్ర పోలీసులు సదరు జర్నలిస్టుపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయటం గమనార్హం. బీజేపీకి చెందిన సునీల్ దేవధర్.. విశ్రాంబాగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కొద్ది రోజులకే వాగ్లేపై ఐపీసీలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదైంది. అయితే, వాగ్లేపై పోలీసు కేసు నమోదు చేయటాన్ని సామాజిక కార్యకర్తలు తప్పుబడుతున్నారు. భావప్రకటనా స్వేచ్ఛను రాష్ట్ర సర్కారు హరిస్తున్నదని ఆరోపిస్తున్నారు.

రూ.570 కోట్లకు పైగా విలువైన బాండ్‌ల విక్రయం

న్యూఢిల్లీ : ఈ ఏడాది జనవరి 2 నుంచి 11 వరకు కొనసాగిన ఎలక్టోరల్ బాండ్ల విక్రయం తాజా దశలో రూ. 570 కోట్లకు పైగా విలువైన ఎలక్టోరల్ బాండ్లు విక్రయించబడ్డాయి. సామాజిక కార్యకర్త కమోడోర్ లోకేష్ బాత్రా దాఖలు చేసిన సమాచార హక్కు (ఆర్టీఐ) ప్రశ్నకు ఇది సమాధానంగా వెలువడింది. తాజా దశ అమ్మకం అనేది.. గతేడాది నవంబర్‌లో స్కీమ్ చెల్లుబాటును సవాలు చేస్తూ సుప్రీంకోర్టు నాలుగు పిటిషన్లను విచారించడం ప్రారంభించినప్పటి నుంచి విక్రయించబడిన రెండో బ్యాచ్ ఎలక్టోరల్ బాండ్‌లు, 2018లో పథకం ప్రారంభించబడినప్పటి నుంచి విక్రయించబడిన 30వ బ్యాచ్ ఎలక్టోరల్ బాండ్‌లు.బాత్రా ప్రశ్నకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఇచ్చిన సమాధానం ప్రకారం.. బెంగళూరు, చెన్నై, గాంధీనగర్, కోల్‌కతా, హైదరాబాద్, న్యూఢిల్లీ, విశాఖపట్నం, ముంబయి, జైపూర్ ఎస్బీఐ శాఖలలో రూ. 5,71,80,03,000 విలువైన ఎలక్టోరల్ బాండ్‌లు విక్రయించబడ్డాయి. రూ. 1,000, రూ. 10,000, రూ. 1 లక్ష మరియు రూ. 1 కోటి విలువ కలిగిన 897 బాండ్‌లలో దాదాపు సగం(415) కోల్‌కతాలో విక్రయించబడ్డాయి. అత్యధికంగా అమ్ముడైన రూ. 1 కోటి విలువ కలిగిన బాండ్‌లు 540 (60 శాతం వరకు) కాగా.. ఇందులో కోల్‌కతా(161), హైదరాబాద్ (131), చెన్నై (73)లు ముందు వరుసలో ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ విక్రయం తదుపరి దశ ఫిబ్రవరి లేదా మార్చిలో జరుగుతుందని సమాచారం.

దేశంలో 96 కోట్లకు పైగా ఓటర్లు : సీఈసీ

న్యూఢిల్లీ : త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు దేశవ్యాపితంగా మొత్తం 96.88 కోట్ల మంది అర్హులుగా తేలారని కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం వెల్లడించింది. 2024 సాధారణ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను తాజా పరిచింది. కచ్చితమైన ప్రణాళిక, సమన్వయం, రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్టు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. తుది జాబితా ప్రకారం ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో ఓటర్లు భారత్‌లో ఉన్నారు.

స్వేచ్ఛ ఉంటేనే ఆత్మగౌరవం

లక్షలాది కార్మికుల జీవితాలపై దెబ్బకొట్టిన జీవో

- ఆటోలు, ఫ్రీ బస్సులకు పంచాయతీ పెట్టొద్దు : సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్ని ఉన్నప్పటికీ..స్వేచ్ఛ ఉంటేనే ఆత్మగౌరవమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. లక్షలాది మంది కార్మికుల జీవితాలపై దెబ్బకొట్టే విధంగా ప్రభుత్వం ఒక జీవోను విడుదల చేసిందనీ, దాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆ జీవో ప్రకారం.. రూ.17వేల వేతనమున్న కార్మికులకు రూ.11వేలు తగ్గుతుందని గుర్తు చేశారు. రకరకాల పేర్లతో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, క్యాజువల్, స్కీం వర్కర్లకు ఆ జీవో తీరని అన్యాయం చేసిందని చెప్పారు. పని రూపం ఒకే విధంగా ఉన్నా.. వేతనాల్లో తేడాలున్నాయని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే ఆటోలకు, ఫ్రీ బస్సు ప్రయాణానికి లంకె పెట్టి పంచాయతీ సృష్టిస్తున్నారని చెప్పారు. ఆటో కార్మికులపై కొత్తకొత్త ప్రేమలు ఒలకబోస్తున్నారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలను నగరాలకే పరిమితం చేయకుండా వెనుకబడ్డ ప్రాంతాలకు విస్తరించాలని కోరారు.విద్య, వైద్యం తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదని గుర్తు చేశారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.చిన్ననీటి తరహా ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవినీతి అనకొండల భరతం పట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రత్యేకంగా కోరారు.ఎన్ఐఏ దాడులను ఆపాలనీ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కూనంనేని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నవచిత్రం


గోపీచంద్, మాళవిక శర్మ

ఏదో..ఏదో మాయ

గోపీచంద్ నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా'. ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'ఏదో ఏదో మాయ..'ని మేకర్స్ విడుదల చేశారు.

టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను, గోపీచంద్ పాత్రను టఫ్ కాప్‌గా పరిచయం చేయడంపై దృష్టి పెడితే, ఫస్ట్ సింగిల్ ద్వారా భీమా ప్రేమ కథను ప్రజెంట్ చేశారు. రవి బస్రూర్ స్వరపరిచిన ఈ అద్భుతమైన రొమాంటిక్ నంబర్‌కి చేసిన కంపొజింగ్ చాలా ప్లజెంట్‌గా ఉంది. విన్న వెంటనే ఈ పాటతో ప్రేమలో పడతారనే దీమాని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం హీరో తాను గాఢంగా ప్రేమిస్తున్న అమ్మాయి పట్ల చూపే ఆరాధనను వర్ణిస్తుంది. అతను ఆమెతో సమయం గడపడానికి తన ఇగోలను పక్కన పెట్టే పోలీసు. టీచర్‌గా పరిచయమైన మాళవిక శర్మ కూడా పిల్లలతో కలిసి మెలిసి వారికి సహాయం చేస్తూ కనిపించింది. గోపీచంద్, మాళవిక జంట తెరపై బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్ కట్టిపడేసింది. ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ మరో కథానాయిక. మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది.

ఈ చిత్రానికి డీవోపీ: స్వామి జె గౌడ, సంగీత దర్శకుడు: రవి బస్రూర్, ప్రొడక్షన్ డిజైనర్: రమణ వంక, ఎడిటర్: తమ్మిరాజు, డైలాగ్స్: అజ్జు మహంకాళి, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, వెంక, డాక్టర్ రవివర్మ.

యాత్ర2కి విశేష ప్రేక్షకాదరణ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా 'యాత్ర'. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వై.ఎస్.ఆర్ పాత్రలో మమ్ముట్టి నటించగా, ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా 'యాత్ర 2' చిత్రాన్ని రూపొందించారు.

ఈనెల 8న విడుదలైన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఘన విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ శుక్రవారం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శకుడు మహి వీ రాఘవ్ మీడియాతో మాట్లాడుతూ, 'నేను తీసిన 'యాత్ర 2' కొందరికి నచ్చింది.. ఇంకొందరికి నచ్చలేదు.. తీసిందే పొలిటికల్ మూవీ, రాజకీయ నాయకుడి మీద కాబట్టి.. భిన్నాభిప్రాయాలు రావడం సహజం. కానీ ఓ స్టోరీ టెల్లర్‌గా నేను అనుకున్న కథ, స్క్రిప్ట్‌ను తీశాను. కొంత మంది పాజిటివ్‌గా రివ్యూ ఇచ్చారు. ఇంకొంత మంది నెగెటివ్ రివ్యూలు ఇచ్చారు. ఫిల్మ్ మేకర్లుగా సినిమాను తీయడం మా బాధ్యత. విమర్శించారు కదా? నేనేమీ దాన్ని డిఫెండ్ చేసుకోను. మా టెక్నికల్ టీంకి, మమ్ముట్టి, జీవాకి థ్యాంక్స్. మంచి లక్ష్యంతో తీసిన సినిమాకి ఇంకా మంచి ఫలితం వస్తుందని ఆశిస్తున్నా. సీఎం వైఎస్ జగన్ త్వరలోనే సినిమా చూస్తారు' అని తెలిపారు.


మహి.వి.రాఘవ్

యూత్‌కి నచ్చే భిన్న ప్రేమకథా చిత్రం



సుబ్బు, శ్రీవల్లి, కిట్టయ్య ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఐ హేట్ లవ్'. నేనూ ప్రేమలో పడ్డాను అనేది ఉపశీర్షి. ఈనెల 16న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు వీరశంకర్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగుంది సహజత్వంగా బాగా చిత్రీకరించారు. అన్ని వర్గాలవారికి ఈ చిత్రం నచ్చుతుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం మంచి సక్సెస్ అవుతుంది' అని తెలిపారు. 'కథాపరంగా ఎక్కడా రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాం. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో మా సినిమాని అంత ప్రశాంతంగా ఆస్వాదించ వచ్చు' అని నిర్మాత డాక్టర్ బాల రావి అన్నారు. కో- ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ, 'మంచి చిత్రాలను ఎప్పుడూ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఈ చిత్రం తీశాం' అని చెప్పారు. 'గోదావరి జిల్లా యాసతో పూర్తిగా కోనసీమ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. ఇది యూత్‌ని బాగా ఆకట్టుకునే సందేశాత్మక కథ. పెద్దపల్లి రోహిత్ సంగీతాన్ని అందించారు. పాటలకి మంచి స్పందన వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏస్ కె యల్ ఎమ్ మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది' అని దర్శకుడు వెంకటేష్.వి అన్నారు.

చాంపియయన్స్ ట్రోఫీకి మరో సవాల్!

● వేదికతో పాటు షెడ్యూల్‌పై అనిశ్చితి ● పలు గ్లోబల్ టీ20 లీగ్‌లకు ఆటంకం



దుబాయ్ : 2025 చాంపియన్స్ ట్రోఫీ వరుస సమస్యల్లో ఇరుక్కుంది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో చాంపియన్ ట్రోఫీ ఆడలేమని భారత క్రికెట్ బోర్డు ఇప్పటికే తేల్చి చెప్పింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులపై ఇటీవల పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసింది. అయినా, భారత క్రికెట్ బోర్డు విముఖంగా ఉండటంతో చాంపియన్స్ ట్రోఫీ వేదికపై నీలినీడలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగానే, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మరో సమస్యను ఎదుర్కొంటుంది. చాంపియన్స్ ట్రోఫీ జరిగే సమయంలో పలు దేశాల క్రికెట్ బోర్డులు టీ20 లీగ్‌లు నిర్వహిస్తున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ సమయంలో టీ20 లీగ్‌లు జరగాల్సి ఉంది. దీంతో పలు దేశాలు షెడ్యూల్‌పైనా అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం కనిపిస్తోంది.

2025 చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో జరగాల్సి ఉంది. తుది షెడ్యూల్ ఖరారు చేయలేదు. ఎస్ఏ20, ఐఎల్‌టీ20, బిపిఎల్‌లు ఇదే సమయంలో జరుగుతున్నాయి. ఈ ఏడాది ఎస్ఏ20 జనవరి 10న మొదలై, ఫిబ్రవరి 10న ముగుస్తుంది. ఐఎల్‌టీ20 జనవరి 19న ఆరంభం కాగా.. ఫిబ్రవరి 17న ముగియనుంది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ సైతం దాదాపుగా ఇదే సమయంలో జరుగుతుంది. దీంతో చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌పై అభ్యంతరాలు వ్యక్తం కానున్నాయి. ఈ అంశాన్ని ఐసీసీ సమావేశంలో ప్రస్తావించేందుకు ఆయా దేశాల క్రికెట్ బోర్డులు సిద్ధమవుతున్నట్టు సమాచారం. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్వహించే పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్-ఎల్) సైతం ఫిబ్రవరి-మార్చిలోనే జరుగుతుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సహజంగా మార్చి ద్వితీయార్థంలో ఆరంభమవుతుంది. దీంతో చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ముందుకు జరపడానికి కుదరదు. షెడ్యూల్‌ను కాస్త వెనక్కి జరిపితే ఎస్ఏ20, ఐఎల్‌టీ20, బిపిఎల్ పూర్తిగా ఇరకాటంలో పడతాయి. త్వరలోనే ఐసీసీ, పీసీబీ ఈ అంశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ వేదిక అంశంలోనే ఎటూ తేల్చని పీసీబీ, ఇప్పుడు కొత్తగా షెడ్యూల్ తలనొప్పితో ఏం చేస్తుందో చూడాలి.

హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ ఆరంభం

ముఖ్య అతిథిగా హాజరైన ఏసీబీ డైరెక్టర్ సివి ఆనంద్



హైదరాబాద్ : 16వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా మొదలైంది. బుద్ధవతారం రాజు, లింగమనేని లక్ష్మి స్మారకార్థం హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ (హెచ్‌ఓటీఏ) నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం (ఏసీబీ) డైరెక్టర్ సివి ఆనంద్ పోటీలను ఆరంభించారు. 'దేశం నలుమూలల నుంచి వెటరన్ క్రీడాకారులు రావటం సంతోషంగా ఉంది. క్రీడోత్సాహానికి వయసుతో సంబంధం లేదని టెన్నిస్ క్రీడాకారులు మరోసారి నిరూపిస్తున్నారు. ఇంతమంచి టోర్నమెంట్ నిర్వహిస్తున్న హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్‌కు అభినందనలు' అని సివి ఆనంద్ అన్నారు. మహిళల సింగిల్స్‌లో ఓపెన్ పోటీ ఉండగా, పురుషుల సింగిల్స్, డబుల్స్‌లో 30, 40, 50, 60, 70 ఏండ్ల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. టోర్నీలో పోటీపడుతున్న 408 మంది క్రీడాకారులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్ రావు, స్పోర్ట్స్ కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం ఆఫీస్ బేరర్లు సదాశివ రెడ్డి, అనిరుధ్, రామకష్ణ, సందీప్, సుబ్రమణ్యం, రాంబాబు సహా యుఎస్ ఎంబసీ ప్రతినిధి ఫ్రాంక్ తదితరులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టైటిల్ నిలుపుకుంటారా?

● జెయింట్స్‌తో సన్‌రైజర్స్ ఢీ నేడు



కేప్‌టౌన్ : సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ ఐపీఎల్‌లో నిరాశపరుస్తున్నా.. ఎస్ఏ20 లీగ్‌లో మాత్రం దుమ్మురేపుతోంది. వరుసగా రెండో సీజన్‌లో ఈస్టర్న్ కేప్ సన్‌రైజర్స్ జట్టు ఫైనల్లోకి చేరుకుంది. తొలి సీజన్ విజేతగా నిలిచిన సన్‌రైజర్స్ తాజా సీజన్‌లో టైటిల్ నిలుపుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. నేడు జరిగే ఫైనల్లో డర్బన్ సూపర్‌జెయింట్స్‌తో తలపడనుంది. తొలి క్వాలిఫయర్‌లో సూపర్‌జెయింట్స్‌ను చిత్తు చేసిన సన్‌రైజర్స్ అంతిమ పోరులో అదే ప్రదర్శన పునరావృతం చేయాలని చూస్తుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు ఎస్ఏ20 ఫైనల్ ఆరంభం కానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

స్టాక్ మార్కెట్లోకి మరిన్ని పీఎఫ్ నిధులు..!

- ఈపీఎఫ్‌పై వడ్డీ తగ్గింపు
- సీబీటీ ప్రతిపాదన



న్యూఢిల్లీ : ఉద్యోగ, కార్మికుల ప్రావిడెండ్ ఫండ్ నిల్వలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24కి గాను ఈపీఎఫ్‌పై 8 శాతం వడ్డీ ఇవ్వాలని ఇపిఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) ప్రతిపాదనలు చేసిందని సమాచారం. ఈ విషయమై శనివారం జరిగే సీబీటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలుస్తోంది. అదే విధంగా స్టాక్ మార్కెట్లలో ఈపీఎఫ్ పెట్టుబడుల పరిమితిని 10 శాతం నుంచి 15 శాతానికి పెంచే ప్రయత్నం కూడా చేస్తోంది. ఒకే వేళ అదే జరిగితే స్టాక్ మార్కెట్లలో ఎప్పుడైనా సంక్షోభం నెలకొంటే.. ఆరు కోట్ల మంది ఉద్యోగ, కార్మికుల సొమ్ము భద్రతపై నీలు నీడలు నెలకొననున్నాయి. నేడు జరగనున్న భేటీలో పీఎఫ్ ఖాతా నిల్వలపై వడ్డీరేటును 8 శాతం చెల్లించాలని ప్రతిపాదిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారని ఆ వర్గాలు తెలిపాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో 8.15 శాతం వడ్డీ చెల్లించారు. 1977-78లో అత్యల్పంగా 8 శాతం వడ్డీ అందించారు. ఆ తర్వాత ఈ స్థాయిలో తగ్గించడం ఇదే తొలిసారి. 8 శాతం వడ్డీ రేటుపై సీబీటీ ప్రతిపాదనలను కేంద్రం ఆమోదిస్తే ఆర్థికశాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది.


మారుతి సుజుకి 10 లక్షల ఎర్టిగా అమ్మకాలు



న్యూఢిల్లీ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకి భారత్‌లో ఇప్పటి వరకు తన మల్టీ పర్పస్ వెహికల్ (ఎంపీవీ) ఎర్టిగా మోడల్‌లో 10 లక్షల యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది. ఈ మైలురాయి చేరడం సంతోషంగా ఉందని మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశాంక్ శ్రీవాత్సవ తెలిపారు. పట్టణ, గ్రామీణ మార్కెట్లలోనూ మారుతి ఎర్టిగా దూసుకెళ్తుందన్నారు. ఎంపీవీ సెగ్మెంట్‌లో ఎర్టిగా 37.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఎర్టిగాను 80కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. 2012లో తొలుత ఎర్టిగాను ఆవిష్కరించగా.. 2018లో కొత్త వర్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ప్రారంభ ధర రూ.8.69 లక్షలుగా ఉంది.

జనరిక్ మందులపై మెడ్‌ప్లస్ కీలక దృష్టి

- ఔషదాలపై 80 శాతం వరకు డిస్కౌంట్ :70% అవసరాలను తీర్చగలవు
- మరిన్ని రాష్ట్రాలకు విస్తరణ
- మరో 600 స్టోర్లు తెరుస్తాం
- సంస్థ ఎండీ, సీఈఓ గంగడి మధుకర్ రెడ్డి వెల్లడి



హరిద్వార్ : ప్రముఖ ఔషధ ఉత్పత్తుల రిటైలర్ చెయిన్ మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ జనరిక్ ఉత్పత్తుల రంగంలోని విస్తృత అవకాశాలపై కీలక దృష్టి కేంద్రీకరించింది. ఇందుకోసం తన ఉత్పత్తుల పోర్టుపోలియోను పెంచుతోన్నట్లు ప్రకటించింది. అదే విధంగా కొత్త స్టోర్ల ఏర్పాటులోనూ వేగాన్ని పెంచుతోన్నట్లు వెల్లడించింది. హరిద్వార్‌లో అకూమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ జాయింట్ ఎండీ సందీప్ జైన్‌తో కలిసి మెడ్‌ప్లస్ హెల్త్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ గంగడి మధుకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం తమ 706 ఔషదాల్లో 550 కూడా జనరిక్ ఉత్పత్తులేనని మధుకర్ రెడ్డి వెల్లడించారు. ఇందులో 450 మెజారిటీ ఉత్పత్తులను అకూమ్స్‌తో కాంట్రాక్ట్ డ్రగ్ మాన్యుఫాక్చరింగ్స్ (సీడీఎంఎస్) ఒప్పందం ద్వారా తయారు చేస్తున్నామన్నారు. తమ సొంత నెట్‌వర్క్‌లో ఇంతక్రితం బ్రాండెడ్, జనరిక్ ఉత్పత్తులపై కనీసం 10 తగ్గింపు ధరలను ఇవ్వగా.. ఇటీవల దీన్ని 20 శాతానికి పెంచామని.. మెడ్‌ప్లస్ బ్రాండ్ ఉత్పత్తులపై 80 శాతం వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నామన్నారు. తమ ఉత్పత్తులు 70 శాతం అవసరాలను తీర్చగలవన్నారు. ఇతర దిగ్గజ ఫార్మా విక్రయ సంస్థలు కూడా జనరిక్ ఉత్పత్తుల గురించి మాట్లాడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం ఏడు రాష్ట్రాల్లోని 4200 పైగా తమ స్టోర్లలో ఈ తగ్గింపు ధరలకు ఔషదాలను విక్రయిస్తున్నామన్నారు. దీని ద్వారా గడిచిన ఆరు నెలల్లో 26.2 లక్షల వినియోగదారులకు దాదాపు రూ.140 కోట్లు ఆదా అయ్యిందన్నారు. సరసమైన ధరలో విస్తృత శ్రేణీలో నాణ్యమైన జనరిక్ ఔషధాలను అందిస్తున్నామన్నారు. కొత్తగా తాము కేరళ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లకు విస్తరిస్తున్నట్లు గంగడి మధుకర్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది కాలంలో కొత్తగా 600 స్టోర్లను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెడ్‌ప్లస్ అమ్మకాల్లో 7-8 శాతం రెవెన్యూ ఆన్‌లైన్ అమ్మకాల ద్వారా చేకూరుతుందన్నారు. హైదరాబాద్‌లోని 12 డయగ్నస్టిక్ కేంద్రాలు బాగా పని చేస్తున్నాయన్నారు. ఇప్పటికీ పైలట్ ప్రాజెక్టులోనే ఇవి నడుస్తోన్నాయన్నారు. మెడ్‌ప్లస్ ప్రతి నెలా కోటి మంది వినియోగదారులకు సేవలందిస్తుందన్నారు

ఎల్ఐసీ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

ముంబయి : ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొత్త ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. 'ఎల్ఐసి ఎంఎఫ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈటీఎఫ్'ని విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇది ఫిబ్రవరి 8న తెరబడిందని.. 12న మూసివేయనున్నట్లు తెలిపింది. ఈ ఫండ్ నిరంతర విక్రయం, పునర్ కొనుగోలు కోసం 19 ఫిబ్రవరి 2024న తిరిగి తెరవబడుతుందని ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రవి కుమర్ ఝా తెలిపారు. ఎన్ఎఫ్ఓలో కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించామన్నారు.

పేటీయం బ్యాంక్‌కు గుడ్‌బై

- ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్ల రాజీనామా

న్యూఢిల్లీ : పేటీయం పేమెంట్ బ్యాంక్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆర్బీఐ ఆంక్షలతో పీకల్లోతూ కష్టాల్లోకి జారిన ఆ సంస్థకు చెందిన ఇద్దరు స్వతంత్ర డైరెక్టర్లు రాజీనామా చేశారు. పీపీబీఎల్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా బ్యాంక్ ఆఫ్ అమెరికా, ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) మాజీ ఎగ్జిక్యూటివ్ షింజిని కుమార్ గత డిసెంబర్‌లోనే రాజీనామా చేశారని పేటీఎం సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎస్బీఐ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మంజు అగర్వాల్ కూడా పేటీయం బోర్డు నుంచి వైదొలిగారని సమాచారం. మరోవైపు వచ్చే వారం నేషనల్ హైవే అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ), కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రతినిధులతో ఆర్బిఐ భేటీ కానుంది. ఈ సమావేశంలో పేటీయంపై విధించిన ఆంక్షల నేపథ్యంలో ఆ సంస్థ వినియోగదారుల భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. దేశంలోని అన్ని ఫాస్టాగ్ చెల్లింపులు పేటీయం ద్వారా జరుగుతున్న నేపథ్యంలో ఆర్బీఐ భేటీ కీలకం కానుంది.

సీఎం జగన్, కొలీజియంపై కఠిన పదజాలం వ్యాఖ్యలు కొట్టివేత

- హైకోర్టు న్యాయమూర్తి రాకేశ్ కుమార్ తీర్పులోని అంశాలను పక్కన పెట్టిన సుప్రీం



న్యూఢిల్లీ . ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కఠిన పదజాలంతో వ్యాఖ్యలు చేస్తూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాకేశ్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం జారీ చేసిన వివాదాస్పద ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ రాకేశ్ కుమార్ 2020 డిసెంబర్ 31 ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం విచారించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వుల్లోని అన్ని వివాదాస్పద పరిశీలనలను పక్కనబెట్టింది.

ప్రభుత్వ భూములను వేలం వేయడాన్ని సవాలు చేసే కేసు నుండి న్యాయమూర్తిని తప్పుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన తిరస్కరణ దరఖాస్తుకు ప్రతిస్పందనగా జస్టిస్ రాకేశ్ కుమార్ తీర్పు ఇచ్చారు. ఈ క్రమంలో, జస్టిస్ కుమార్ ఇద్దరు ప్రధాన న్యాయమూర్తుల బదిలీకి సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయాన్ని విమర్శించారు. తన తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేశారు. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని పరిపాలన వ్యవస్థ హైకోర్టును అణగదొక్కే ప్రయత్నాలకు కారణమైందని పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థల పనితీరులో ప్రభుత్వం జోక్యం చేసుకుంటోందని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై క్రిమినల్ కేసుల పరిష్కారంలో జాప్యంపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. న్యాయమూర్తి నిజాయితీ, చిత్తశుద్ధి, నిష్పాక్షికతపై ఎలాంటి సహేతుకమైన ఆధారం లేకుండా ప్రశ్నలు తలెత్తినప్పుడు, న్యాయమూర్తి తన రక్షణలో వివాదాస్పద వాస్తవాలను ప్రస్తావించే హక్కును కలిగి ఉంటాడని తీర్పులో నొక్కి చెప్పారు. ఎవరైనా న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసినట్లయితే, పరిష్కారం పెద్ద బెంచ్ లేదా హైకోర్టు ముందు ఉంటుందని పేర్కొన్నారు. సరైన ప్రాతిపదిక లేకుండా న్యాయమూర్తిని కించపరిచే ఏదైనా ఫిరాయింపులు లేదా సాహసం ధిక్కారమేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణ "చాలా కష్టంగా" మారిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కొలీజియం మరింత పారదర్శకంగా ఉండాలని, హైకోర్టు న్యాయమూర్తులు కూడా రాజ్యాంగబద్ధమైన పదవులను కలిగి ఉన్నారనే వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఈ వ్యాఖ్యలను ఇప్పుడు సుప్రీం కోర్టు పక్కన పెట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, నిరంజన్ రెడ్డి, న్యాయవాది మహఫూజ్ అహ్సన్ నజ్కీ వాదనలు వినిపించారు.

గ్యాస్ సిలిండర్‌లో గంజాయి తరలింపు

- 65 కేజీల గంజాయి స్వాధీనం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ కొత్త పద్ధతుల ద్వారా వాటిని నేరగాళ్లు రవాణా చేస్తున్నారు. తొలిసారిగా సీఎన్‌జీ సిలిండర్లలో గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులకు చిక్కడం కలకలం రేపుతుంది. ఈ తరహాలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడటం దేశంలోనే మొదటిసారి అని పోలీసులు చెబుతున్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ డీసీపీ కార్యాలయంలో శుక్రవారం మేడ్చల్ డీసీపీ నితిక పంత్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు కార్లలో గ్యాస్ సిలిండర్లలో నలుగురు నిందితులు గంజాయి నింపి తరలిస్తున్నట్టు తెలిపారు. మేడ్చల్ జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తున్న పోలీసులు రెండు కార్లను ఆపి చూడగా.. గంజాయి లభ్యమైందన్నారు. అభిషేక్ తోమర్, అరవింద్ చౌదరి, ఆశిష్ కుష్వాన, ఆకాష్ సోలంకికి అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి 65 కేజీల గంజాయి, రెండు కార్లు, 6 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు.

వైభవంగా నాగోబా మహాపూజ

- మురాడి నుంచి నాగదేవత తరలింపు
- హాజరైన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు

నవతెలంగాణ- ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దేవతకు మహాభిషేకంతో శుక్రవారం అర్ధరాత్రి పూజలు నిర్వహించారు. ముందుగా వట వృక్షం నుంచి పటేల్‌రావ్, పూజారి కోసేరావ్, హన్మంతు, ధర్ము ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో గంగా జలంతో నాగోబా ఆలయంలోకి ప్రవేశించి పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పాము పుట్ట తయారీ

ఈ సందర్భంగా మెస్రం వంశీయులు కోనేరు నుంచి కొత్త కుండల్లో తెచ్చిన నీటితో నాగోబా ఆవరణలో పాత పుట్టను తవ్వి కొత్త పుట్టను తయారు చేశారు. ఈ సందర్భంగా మెస్రం అల్లుళ్లకు పెద్ద పీట వేస్తారు. అనంతరం ఏడు వరుసలుగా భౌల దేవతను తయారు చేసి పూజించారు. అనంతరం నాగోబా ఆలయం వెనుక ఉన్న భాన్, సతి దేవతకు కొత్త కుండల్లో తెచ్చిన నీటితో అభిషేకం చేశారు. మెస్రం వంశ మహిళలు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గొనడం ఆనవాయితీ.

అర్ధరాత్రి నాగోబాకు జలాభిషేకం

మెస్రం వంశీయులు శుక్రవారం రాత్రి 10గంటల నుంచి నాగోబా పూజను ప్రారంభించారు. కాలికొమ్, పెప్రే, తుడుమ్, కాగడాల మధ్య నాగోబా ఆలయంలోకి ప్రవేశించారు. ఈ పూజలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలంతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మెస్రం వంశస్థులు పాల్గొన్నారు.

ఏపీ ప్రత్యేకహోదాను ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

- రాజకీయ పార్టీలపై ఒత్తిడికి డిమాండ్ : సదస్సులో వక్తలు అభిప్రాయం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీకి ప్రత్యేక హోదా సాధనకు ఉద్యమం తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలి, విభజన సమస్యల పరిష్కారం" అనే అంశంపై శుక్రవారం నాడిక్కడ ఇండియన్ ఇంటర్నేషనల్ సెంటర్ (ఐసీసీ)లో సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇలాంటి సదస్సు ద్వారా మేధావుల అభిప్రాయాలను తెలుసుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రత్యేక హోదా అంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా కోసం పోరాడే వాళ్లకే ఓట్లు వేయాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలు ఢిల్లీలో తిష్టవేసి పొత్తుల కోసం ఆరాటపడుతున్నాయని, అంతేతప్ప ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో మునిగిపోయిందని, పరిపాలన దెబ్బ తిన్నదని విమర్శించారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. దీన్ని ఒక ఉద్యమంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ కేశవ్ కుమార్ "లక్ష్యాలను సాధించడానికి రాజకీయ వ్యవస్థను ఎలా ప్రభావితం చేయాలి", ప్రొఫెసర్ చిట్టిబాబు " ప్రత్యేక హోదా-నిరుద్యోగం, ప్రొఫెసర్ సుకుమార్ "పౌర సమాజాన్ని ఎలా సమీకరించాలి ?", డాక్టర్ పెంటపాటి పుల్లారావు "పోలవరం-నిర్వాసితులు ", ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ "తెలుగు రాష్ట్రాల ప్రస్తావనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం", ప్రొఫెసర్ ఎన్.ఆర్. సదా శివ రెడ్డి "ప్రత్యేక హోదా ప్రయాణం-పోరాటం" వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సదస్సులో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసన్న కుమార్, ఎ. అశోక్, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయచంద్ర, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదే కత..

- అవే డిమాండ్లు..అవే వినతులు పోలవరం నిధులు
- విభజన హామీలు అమలు, ప్రత్యేక హోదా
- తెలంగాణ నుంచి విద్యుత్ బకాయిలు
- విశాఖ మెట్రోకు వీలైనంత త్వరగా ఆమోదం
- మెడికల్ కాలేజీలకు ఆర్థిక సహకారం
- ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల తో ఏపీ సీఎం వైఎస్ జగన్ భేటీ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో పాత డిమాండ్లనే ప్రస్తావించారు. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిశారు. పెండింగ్ డిమాండ్లతో కూడిన వినతినే మళ్లీ ఏకరవు పెట్టారు. ఐదేండ్లలో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి పలుసార్లు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలిశారు. అన్ని సార్లు ఇచ్చిన వినతి పత్రాల్లో డిమాండ్లను మరోసారి సమర్పించారు. ఒక్క డిమాండ్ కూడా కొత్తది లేదు. అన్ని ఎప్పుడూ ఉన్న డిమాండ్లే. శుక్రవారం పార్లమెంట్‌లో ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల తో వేర్వేరుగా సీఎం జగన్మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా "పోలవరం ప్రాజెక్టులో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థిక శాఖ అంగీకరించింది. దీంతోపాటు ప్రాజెక్టు తొలి విడతను సత్వరమే పూర్తి చేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించింది. ఈరెండు అంశాలు కేంద్ర క్యాబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయి. దీనిపై తక్షణమే దృష్టి పెట్టాలి. అయితే పోలవరం మొదటి విడత పూర్తి చేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయి. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తి శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలి" అని కోరారు. 2014 జూన్ నుంచి మూడేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు."రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించాం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం. ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయి. కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలి" అని కోరారు. "విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లైన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలి" అని కోరారు. "విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం - కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలి. దీనిపై తగిన పరిశీలనలు పూర్తి చేసిన

ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలి. కడప- పులివెందుల- ముదిగుబ్బ - సత్యసాయి ప్రశాంతి నిలయం- హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలి. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుంది. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలి" అని విజ్ఞప్తి చేశారు.

రాజకీయ అంశాలు చర్చకు రాలేదా?

ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి భేటీలో రాష్ట్ర రాజకీయాలు చర్చకు రాలేదా? అనేది సర్వత్రా చర్చ జరుగుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జరిగిన ఈ భేటీ ఖచ్చితంగా రాష్ట్ర రాజకీయలు చర్చకు వస్తాయని రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పొత్తులు, సీట్లుపై చర్చ కోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కలిసి రోజు తరువాత, జరిగిన వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాలు చర్చించారని విశ్వసనీయ సమాచారం. కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి కానీ, వైసీపీ నేతలు కాని ఈ విషయంపై ఎక్కడా స్పందించలేదు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం

పెన్షన్ వర్తింపజేయాలి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్
- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి



నవతెలంగాణ- అంబర్‌పేట

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పెన్షన్‌దారులందరికీ పింఛన్ వర్తింపజేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(టీఏపీఆర్‌పీఏ) రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బర్కత్‌పురాలోని ఈపీఎఫ్ కార్యాలయం ముందు టీఏపీఆర్‌పీఏ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు బర్కత్‌పురా ఈపీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఎగ్జెంప్టెడ్, అన్ ఎగ్జెంప్టెడ్ అనే భేదం లేకుండా పెన్షన్‌దారులందరికీ పెన్షన్లు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు. కోర్టులపై నమ్మకం కూడా లేకుండా చేస్తున్నారని.. సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఇజ్రాయిల్ జైళ్ళలో మగ్గుతున్న 3480మందికి పైగా పాలస్తీనియన్లు



గాజా : ఎలాంటి అభియోగాలు లేదా విచారణ లేకుండా 3,480మందికి పైగా పాలస్తీనియన్లు ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్నారని ఖైదీల హక్కుల గ్రూపైన పాలస్తీనియన్ ప్రిజనర్స్ క్లబ్ (పిపిసి) శుక్రవారం పేర్కొంది. ఇలా జైళ్లలో మగ్గిపోతున్న వారిలో 40మంది పిల్లలు, 11మంది మహిళలతో పాటూ జర్నలిస్టులు, శాసనకర్తలు, హక్కుల కార్యకర్తలు కూడా వున్నారని తెలిపింది. ఇజ్రాయిల్ ఆక్రమిత జైళ్లలోని రాజకీయ ఖైదీలకు మద్దతుగా 1993లో పిపిసి ఏర్పడింది. వీరందరినీ 'పాలనాపరమైన నిర్బంధం' పేరు కింద జైల్లో వుంచుతున్నారని పిపిసి పేర్కొంది. వెల్లడించని సాక్ష్యాధారాల ప్రాతిపదికన మూడు నుండి ఆరు మాసాల పాటు పాలస్తీనియన్లను నిర్బంధిస్తూ వుంటారు. ఆసమయంలో నిందితుని లాయర్ కూడా వారిని కలవడానికి వీలుండదు. ఈ తరహా నిర్బంధం సరైన జ్యుడీషియల్ క్రమాన్ని ఉల్లంఘిస్తోందని పాలస్తీనియన్లు, అంతర్జాతీయ మానవ హక్కుల గ్రూపులు విమర్శిస్తున్నాయి. ఎలాంటి అభియోగాలు నమోదు చేయకపోయినా, విచారించకుండా, దోష నిరూపణ లేకుండా సుదీర్ఘకాలం పాటూ ఇలా నిర్బంధించడానికి వారిపై ఎలాంటి సాక్ష్యాధారాలు అందచేయాల్సిన అవసరం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా వుంటోంది.

ఇదిలావుండగా, అమెరికా ప్రతిపాదించిన తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు తిరస్కరించారు. కాల్పుల విరమణ ప్రణాళికకు హమస్ ప్రతిస్పందన భ్రమలు కలిగించేలా వుందని నెతన్యాహు విమర్శించారు. సంపూర్ణ విజయం సాధించేవరకు తమ పోరు ఆగదని స్పష్టం చేశారు.

ఇండో-పసిఫిక్, పశ్చిమాసియా పరిస్థితులపై


ఆస్ట్రేలియాలో విదేశాంగ మంత్రి జైశంకర్ చర్చలు



పెర్త్ : ఆస్ట్రేలియాతో ద్వైపాక్షిక సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై భారత విదేశాంగ మంత్రి జై శంకర్ శుక్రవారం చర్చలు జరిపారు. హిందూ మహాసముద్ర ప్రాంత దేశాల పరిస్థితులపై పెర్త్‌లో జరుగుతున్న రెండు రోజుల సదస్సుకు జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో ఆయన పలు అంశాలపై చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం, పశ్చిమాసియాలో పరిస్థితులు, ఇతర ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారిరువురు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. హిందూ మహా సముద్ర ప్రాంత దేశాలకు సంబంధించిన పలు అంశాలపై కూడా పరస్పరం అభిప్రాయాలు తెలుసుకున్నామని జై శంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "సుస్థిర హిందూ మహా సముద్ర ప్రాంతం దిశగా" అన్నది ఈ ఏడాది సదస్సు ప్రధాన అంశంగా వుంది. మొత్తంగా 22 దేశాలకు చెందిన మంత్రులు, ప్రతినిధి బృందాలు ఈ సదస్సులోపాల్గొంటున్నాయి. 16 దేశాలకు చెందిన సీనియర్ అధికారుల బృందాలు, ఆరు బహుళపక్ష సంస్థలు పాల్గొంటున్నాయి. మొత్తంగా 400మందికి పైగా సామాజిక, కార్పొరేట్‌నేతలు, విధాన అమలుకర్తలు, మేథావులు, వృత్తినిపుణులు, 40 దేశలా నుండి మీడియా సిబ్బంది హాజరవుతున్నారు. 2016లో తొలుత సింగపూర్‌లో ఈ సదస్సును ప్రారంభించారు. ఈ ప్రాంతంలో అందరి భద్రత, అభివృద్ధికి ప్రాంతీయ సహకారానికి గల అవకాశాలు(సాగర్)పై చర్చించేందుకు ఒక ఉమ్మడి వేదికగా ఈ సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయి.

ఆ విద్యార్థులకూ కౌన్సిలింగ్ చేయండి

- యూపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏమీ చేయలేదు : యోగి సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ముస్లిం బాలుడిని తోటి విద్యార్థులతో కొట్టించిన ఘటనపై ఆదేశాలు3



లక్నో : హోంవర్క్ చేయలేదని తరగతి ఉపాధ్యాయురాలు ఒక పాఠశాలలో ముస్లిం బాలుడిని తోటి విద్యార్థులతో చెంపదెబ్బ కొట్టించిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. యూపీలోని ముజఫర్‌నగర్‌లో గల ఒక పాఠశాలలో గతేడాది ఆగస్టులో ఈ ఘటన జరిగిన విషయం విదితమే. అమానుష ఘటనలో భాగమైన విద్యార్థులకు రాష్ట్ర సర్కారు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయకపోవటాన్ని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. "మేము టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్స్) నివేదికను పరిశీలించాం. ఘటనలో భాగమైన అందరి విద్యార్థులకు కౌన్సిలింగ్‌కు సదరు నివేదిక పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదు" అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను న్యాయస్థానం మార్చి 1కు వాయిదా వేసింది. అమానుష ఘటనలో భాగమైన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రెండో వారాల్లోగా సమ్మతి అఫిడవిట్‌ను దాఖలు చేయాలని తెలిపింది. విద్యార్థులకు కౌన్సిలింగ్ కోసం రెండు సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయని యూపీ అదనపు అడ్వొకేట్ జనరల్ గరిమ పరిషద్ కోర్టుకు తెలిపారు. మరింత సమగ్ర అఫిడవిట్ దాఖలుకు సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరారు.